సమావేశము – VIII
వాల్యూము – VII
నెం. 4

వెల : రూ. 34-00
17 నవంబర్, 2017
శుక్రవారం,
(శక సం. 1939,
కార్తీకం – 26)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

			పేజి. నెం.
1.	నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు	...	1
2.	నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు	...	15
	(అనుబంధం – 1)		
3.	ప్రకటన :	...	22
	ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ గురించి	...	22
4.	సభా కార్యక్రమము :	...	24
	వాయిదా తీర్మానాల అనుమతి గురించి		
5.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు	...	24
6.	ప్రభుత్వ లెక్కల సమితి నివేదిక సమర్పణ	...	24
7.	లఘు చర్చ :	...	24
	రాష్ట్రంలో పరిపాలనా సంస్కరణలు, నూతన పాలన వ్యవస్థ గురించి		
8.	ప్రకటన – 1 :	...	43
	జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు		
	స్వల్ప వ్యవధి ప్రశ్నలకు సమాధానాలు సభలో ఉంచడం గురించి		
9.	ప్రకటన –2 :	...	43
	నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు		
	స్వల్ప వ్యవధి ప్రశ్నలకు నిబంధన 74, 344		
	క్రింద నోటీసులు స్వీకరించబడి జవాబులు రాని వాటి గురించి		
10.	ఎనిమిదవ సమావేశపు గణాంక వివరముల పట్టిక	...	44

తెలంగాణ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ ఎస్. మధుసూదనాచారి
ఉప సభాపతి	:	శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ శ్రీమతి కొండ సురేఖ డా. (శ్రీమతి) జె. గీత
కార్యదర్శి	:	డా.వి. నరసింహాచార్యులు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి శ్రీ బి. కమలాకర్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

(ఎనిమిదవ సమావేశము – పదహారవ రోజు)

శుక్రవారం, నవంబర్ 17, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MR.SPEAKER:- Question No.2745 Minister for B.C Welfare.

అత్యంత వెనుకబడిన తరగతుల కోసం ప్రత్యేక సంస్థ

ప్రశ్న నెం.151(2745)

సర్వశ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం), టి. ప్రకాష్ గౌడ్ (రాజేంద్రనగర్), వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్), చింతా ప్రభాకర్ (సంగారెడ్డి), డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్), సర్వశ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్) జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట), చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్):– గౌరవనీయులైన అడవులు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని అత్యంత వెనుకబడిన తరగతుల కోసం ప్రత్యేకంగా ఒక సంస్థను ఏర్పాటుచేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, అత్యంత వెనుకబడిన తరగతులుగా గుర్తించిన కులాలు ఏమిటి;

(ఇ) సదరు సంస్థకు ఇప్పటివరకు ఏవేని నిధులను కేటాయించడమయిందా; ఏవేని పనులను చేపట్టడమయిందా;

(ఈ) లేనట్లయితే, దానికి గల కారణాలేమిటి?

అడవులు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి (జోగు రామన్న):- (అ) అవునండీ.

(ఆ) తెలంగాణ రాష్ట్ర బి.సి కమిషను సంప్రదింపులతో ఈ విషయం పరిశీలనలో ఉంది.

(ఇ) 2017-18 ఆర్థికసంవత్సరానికిబడ్జెట్‌లో రూ.1000 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సున్నం రాజయ్యः- అధ్యక్షా, ఇది అత్యంత ప్రజా ప్రాముఖ్యం కలిగిన అంశం. ఎందుకంటే రాష్ట్రజనాభాలో 54 శాతం బడుగు, బలహీన వర్గాలు ఉంటే 34 శాతం మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఉన్నారు. 104 అత్యంత వెనుకబడిన కులాల వారు జనాభాలో 34 శాతం ఉన్నారు. MBCలు అంటే చాకలి, మంగలి, కుమ్మరి, పడ్రంగి, వడ్డెర, మేదర, మేరు, హవుసల, బెస్త, ఆరెకటిక, ఉప్పర, బట్రాజు, పూనల, గంగిరెద్దుల, పిచ్చకుంట్ల, వీరముష్టి, బుడబుక్కల, దొమ్మరి వంటి తదితర కులాలు ఉన్నాయి. వీరందరూ సంప్రదాయ సేవా సంచార వృత్తి కులాలవారు. తరతరాలుగా దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు గానీ బడ్జెట్ ఫలాలు గానీ ఏనాడూ అనుభవించని అత్యధిక కులాలు ఉన్నాయి. వీరిలో చాలా మందికి స్థిర నివాసం లేదు. దళితులకన్నా అక్షరాశ్యత చాలా తక్కువగా ఉన్నది. సాంఘికంగా, సాంస్కృతికంగా చాలా వెనుకబడి ఉన్నారు. వారు అభద్రతా భావంతో బ్రతుకుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ పథకంలోనూ వీరి భాగస్వామ్యం ఉండదు. అనేక ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా, మహాజన పాదయాత్రల మూలంగా ప్రభుత్వం బి.సిలను గుర్తించింది. ఎందుకంటే సామాజికంగా వివక్షకు గురవుతున్న వారిని ప్రభుత్వం దృష్టికి తీసుకరావాలనే ఉద్దేశంతో పెద్దఎత్తున ఆందోళన చేయగా దాని ఫలితంగా ప్రభుత్వం MBCలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు నేను ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. వీరికి బడ్జెట్‌లో వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించడంతోబాటు MBCల జాబితాను మూడు నెలల్లో ప్రకటిస్తామని అన్నారు. అంతే కాకుండా కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా ఆదుకుంటామని చెప్పారు.

ఇప్పటికే ఎనిమిది మాసాలు పూర్తయింది. కేటాయించిన వెయ్యి కోట్ల రూపాయలలో రూ.280 కోట్లు విడుదల చేస్తున్నట్లుగా చెప్పారు. మిగిలినవి ఎప్పుడు విడుదల చేస్తారు? MBCలను గుర్తించడానికి రూ.280 కోట్లు ఎలా ఖర్చు పెడతారు? MBCలు ఎవరు? ఎంత మంది ఉన్నారు? వారికున్న ప్రాధాన్యతా క్రమంలో కూడా వాళ్ల అభివృద్ధికి ప్రభుత్వం ఏమీ చెయ్యకపోతే ఎలా? ఉదాహరణకు నాయీ బ్రాహ్మణులకు సంబంధించి 2017-18 బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించి వారికి ఆధునికీకరణ తరహాలో సెలూన్‌లు ఏర్పాటు చేయిస్తామన్నారు. ప్రభుత్వం ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసి హడావిడి చేసింది. కానీ బలహీన వర్గాల వారికి ఇప్పటివరకు ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. పాలకవర్గాలను నియమించలేదు. MBCలంటే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. కాబట్టి వెంటనే వారికున్న అపోహలు, అనుమానాలను నివృత్తి చేయడానికి ప్రభుత్వం ఒక స్పష్టతనివ్వాలి. ప్రభుత్వం MBCల జాబితాను ప్రకటించి కార్పొరేషన్ విధి విధానాలను కూడా ప్రకటించాలని కోరుతున్నాను. MBCలకు ప్రకటించిన రూ.1000 కోట్లు ఖర్చు చేయడానికి ఒక టైంబౌండ్ కార్యక్రమాన్ని ఫిక్స్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. ప్రకాష్ గౌడ్:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత మన ముఖ్యమంత్రిగారు బి.సిలను ఎంతో ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి న్యాయం చేసింది. నాయీ బ్రాహ్మణులకు 25వేల దుకాణాలను ఇవ్వడంతోబాటు వాటికి సబ్సిడీ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు నాయీ బ్రాహ్మణులకు సెలూన్‌ల ఏర్పాటు చేసుకోవడానికి కిరాయికి ఇచ్చిన వాళ్లు అగ్రిమెంటు ఇవ్వకపోవడం వలన ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు తీసుకోవడానికి ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి ప్రభుత్వం దృష్టికేంద్రీకరించి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు న్యాయం చేస్తుందని భావిస్తున్నాను. ఈ మధ్యనే గొల్ల, కురుమలకు ప్రభుత్వం రూ.4వేల కోట్లు వెచ్చించి గొర్రెలను పంపిణీ చేయడం జరిగింది.

మరీ ముఖ్యంగా బి.సిల అభివృద్ధి గురించి మన ముఖ్యమంత్రిగారు ఆలోచించి అనేక రకాలైన అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నందుకు వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రజకులు, చేనేత కార్మికులకు కూడా ఎన్నో ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. రాబోయే రోజులలో వెనుకబడిన తరగతులందరికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలను తీసుకుంటుందనేది చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కె. లక్ష్మణ్:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో బి.సిల జనాభా 54 శాతం ఉన్నట్లుగా ముఖ్యమంత్రిగారు సభలో ప్రకటించారు. అందులో అత్యంత వెనుకబడిన కులాలను కూడా గుర్తించి సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతికపరంగా వెనుకబడిన తరగతుల వారికి న్యాయం చేస్తామనే ఆలోచనతో MBCని కూడా ఏర్పాటుచేసి రూ.1000 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తున్నామని ప్రకటించారు. నిజంగా MBCలను పరిశీలించినట్లైతే ఈ వర్గాలు అక్షరాస్యతలో దళిత, గిరిజన వర్గాలకంటే వెనుకబడి ఒక స్థిర నివాసం లేకుండా దయనీయమైన స్థితిలో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ఏ కార్యక్రమాలైనా, పథకాలలోనైనా వీరికి ఎక్కడా భాగస్వామ్యం లేదు. కాబట్టి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఫలాలు వీరు అందుకోలేకపోతున్నారు. అక్షరాస్యతలో కూడా అత్యంత వెనుకబడి ఉన్నారు. అయితే మంత్రిగారు జవాబు చెబుతూ MBC కులాల గుర్తింపు బి.సి కమిషన్ పరిశీలనలో ఉన్నదని చెప్పారు.

10.10 ఉ. బిసీ కమిషన్ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు పర్యటించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లుగా మాకు సమాచారం ఉంది. కర్ణాటక తరహాలో ఎమ్‌బిసిలకు రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పినట్లుగా సమాచారం ఉంది. తెలంగాణలో 113 బిసి కులాలు ఉన్నాయి. వాస్తవంగా ఇంటింటికి తిరిగి కులాల వారిగా ఆర్థిక, సామాజిక, స్థితిగతులను అధ్యయనం చేసి ఎమ్‌బిసిలను గుర్తించాల్సిన అవసరం ఉంది.

బిసీ, ఎమ్‌బిసి, డినోటిఫైడ్ ట్రైబ్స్, అత్యంత వెనకబడిన వర్గాలైన సంచార జాతుల వారి స్థితి ఎంత దయనీయంగా ఉంటుందో మనకు తెలుసు. వారు ఒక ఊరు విడిచి మరో ఊరుకు వెళ్తుంటారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి గారు వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి ఈ మధ్యనే మొదటి విడతగా రూ. 280 కోట్లు విడుదల చేశారని సమాచారం ఉంది. బిసి కమిషన్ ఎమ్‌బిసిలను గుర్తించే వరకు ఫైనాన్షియల్ ఎయిడ్ ఇవ్వడానికి అభ్యంతరాలు ఉండకూడదనేది మా ఆలోచన. ఎమ్‌బిసి కులాలను గుర్తించి క్యాటగిరైజేషన్ చేయడాన్ని మూడు నెలల్లో పూర్తిచేస్తామని చెప్పి తొమ్మిది నెలలైనప్పటికీ ఆ దిశగా అడుగు కూడా ముందుకు పడలేదు. కావున, ఎమ్‌బిసి కులాలుగా పరిగణించే వారికి, ఆ జాబితా వచ్చే వరకు ఆగకుండా ఇప్పటికైనా ఆ వెయ్యి కోట్లను ఏరకంగా ఖర్చు పెడ్తారనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

2017-18వ సంవత్సరంలో రజక, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్స్‌కు రూ. 250 కోట్ల చొప్పున 500 కోట్ల రూపాయలు కేటాయించినప్పటికీ నేటికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. కావున, ఈ విషయమై మంత్రి గారు స్పష్టం చేయాలని కోరుతున్నాను.

దేవాలయాల్లో పని చేసే నాయి బ్రాహ్మణులను ఉద్యోగులుగా గుర్తిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రగతి భవన్‌లో ఏర్పాటు చేసిన ఎమ్‌బిసిల సమావేశంలో ముఖ్యమంత్రి గారు స్పష్టంగా హామీ ఇచ్చినప్పటికీ, మాకు ఉద్యోగ భద్రత లేదని యాదాద్రి, భద్రాచలం

నుంచి వచ్చిన నాయి బ్రాహ్మణులు నిన్న మాకు చెప్పడం జరిగింది. కావున, ఆ హామీ విషయం గురించి మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను. ఎమ్‌బిసి కార్పొరేషన్ విధివిధానాలను ప్రభుత్వం స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. 50 శాతానికిపైగా జనాభ ఉన్న వర్గాల సమస్య ఇది. ఈ కార్పొరేషన్‌కు ఐఎఎస్ అధికారిని ఎమ్‌డిగా నియమించే ఆలోచన ఎమైనా ఉందా?

ముఖ్యమంత్రి గారు గతంలో ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి వారి స్థితిగతులను అధ్యయనం చేసిన విధంగా, ఎమ్‌బిసిల స్థితిగతులు పరిశీలించడానికి, భవిష్యత్ ప్రణాళికలు రచించడానికి బిసీ ఎమ్మెల్యేలతో కూడా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసే ఆలోచన ముఖ్యమంత్రి గారికి ఉన్నదా? ఒకవేళ ఆ ఆలోచన లేకపోతే "త్వరలోనే బిసీ ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసి బిసీ, ఎమ్‌బిసి, డీనోటిఫైడ్ ట్రైబ్స్ స్థితిగతుల గురించి తప్పకుండా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని" కోరుతున్నాను. ఎమ్‌బిసిలను గుర్తించటంతోబాటుగా వెయ్యి కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేయడానికి తీసుకుంటున్న చర్యలు తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రోజు ఫెడరేషన్స్ తమ ఉనికిని కోల్పోతున్నాయి. ఫెడరేషన్‌లకు కేటాయించిన నిధులను ఈ బడ్జెట్ సమయం లోపల ఏవిధంగా ఖర్చు చేస్తారనే విషయాన్ని జవాబు చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్:– అధ్యక్షా, దేశంలో ఎక్కడా లేని విధంగా ఎమ్‌బిసిలను గుర్తించి, వారికి వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి, దేశంలోనే ఆదర్శంగా నిలిచినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఆరె కటికలు, మేదరి, వడ్డెర, విశ్వబ్రాహ్మణులు, రజకులు, ఏవృత్తి లేనటువంటి ఎరుకలు, బోయ, బుడగజంగాలకు 100 శాతం సబ్సిడి కల్పించాలని కోరుతున్నాను. ఆరె కటికలు దూర ప్రాంతాలకు వెళ్లి జంతువులను తీసుకువచ్చే సమయంలో ప్రమాదాలు జరిగి చనిపోతున్నారు, వారికి భద్రత లేదు. కావున, ఆ విధంగా చనిపోయే వారికి ఎక్స్‌గ్రేషియాను ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

అనేక రకాల ఉత్పత్తులు అందుబాటులోకి రావడం వల్ల మేదరులకు వెదురు బొంగు దొరకడం లేదు. కావున, సబ్సిడిపై వెదురు బొంగును, వెదురు మొక్కలను ఇస్తున్నారా అనే విషయాలను తెలియజేయాలని కోరుతున్నాను. విశ్వబ్రాహ్మణులపై చిన్న చిన్న విషయంలో కేసులు పెట్టి వారిని ఇబ్బంది పెడుతున్నారు. నాయి బ్రాహ్మణులకు కూడా 100 శాతం సబ్సిడి ఇస్తున్నారా? రజకులకు మోడ్రన్ దోబిఘాట్స్ కూడా ఇస్తున్నారు. రజకులకు ఫెడరేషన్స్ కూడా ఉంటాయని వారు చెప్పారు. అత్యంత వెనకబడిన వారిని గుర్తించి ఆర్థికంగా 100 శాతం సబ్సిడీలు ఇస్తున్న విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నాను. నీలి, పద్మశాలి వారికి పంద శాతం సబ్సిడి మీద ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

(సభ్యులు కిషన్ రెడ్డి గారు మాట్లాడానికి అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది)

శ్రీ జోగు రామన్న:– అధ్యక్షా, వెనకబడిన తరగతుల్లో అత్యంత వెనకబడిన తరగతుల సంక్షేమం, అభివృద్ధికై ఆర్థిక సహాయం చేయాలని, గౌరవ ముఖ్యమంత్రి గారు కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్‌ని కూడా నియామకం చేయడం జరిగింది. అట్టి నిర్ణయానుసారంగా జీ.ఓ.ఎమ్ఎస్.నెం.6, వెనకబడిన తరగతుల సంక్షేమం, 23.03.2017, జీ.ఓ.ఎమ్ఎస్.నెం.7,8,

(అంతరాయం)

(సభ్యులు కిషన్ రెడ్డి గారు మాట్లాడానికి అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది)

మిస్టర్ స్పీకర్:– కిషన్ రెడ్డి గారు బిజేపి తరపున లక్ష్మణ్ గారు మాట్లాడారు. మంత్రి గారి సమాధానంతో మీరు సంతృప్తి చెందకపోతే అప్పుడు అడగండి.

శ్రీ జోగు రామన్న:– అధ్యక్షా, ఇట్టి అత్యంత వెనకబడిన తరగతుల అభివృద్ధి కార్పొరేషన్‌ను కంపెనీల చట్టం– 2013 క్రింద నమోదు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు నున్నం రాజయ్య గారు చెప్పిన విధంగా 54 శాతం జనాభా గల బిసిల్లో కూడా అత్యంత వెనకబడి, ఇప్పటివరకు ప్రభుత్వాల ద్వారా ఎలాంటి ఆర్థికసహాయం, విద్యా పరంగా లాభం పొందడం లేదని ముఖ్యమంత్రి కేసిఆర్ గారి నాయకత్వంలో ఈ కమిటిని వేయడం జరిగింది. హాస్టల్ అడ్మిషన్స్‌కు, గుర్తింపుకు కూడా నోచుకోకుండా ఉన్న అత్యంత వెనకబడిన విద్యార్థులకు అవేర్‌నెస్ క్యాంపులను ఏర్పాటు చేసి హాస్టల్స్‌లో ప్రవేశం కల్పించడం జరిగింది. బిసీ కమిషన్ వేసినప్పటికీ బడ్జెట్‌లో కేటాయించిన వెయ్యి కోట్ల రూపాయలను బిసిలకు ఖర్చు చేయలేదని సభ్యులు ప్రకాశ్ గౌడ్, లక్ష్మణ్ గార్లు చెప్పడం జరిగింది.

తెలంగాణ ప్రభుత్వం బిసి కమిషన్ వేసిన తరువాత వెనకబడిన తరగతుల సంక్షేమం, సమగ్రాభివృద్ధి కోసం 06.05.2017 నాడు బిసి కమిషన్‌కు సిఫారసులు చేయడం జరిగింది. నిర్ధిష్టసిఫార్సులతో తప్పకుండా ఆరు నెలల లోపల పూర్తి నివేదికను సమర్పించాలని గడువు ఇవ్వడం జరిగింది. గత నెల 6వ తేదీకి వారికి ఇచ్చిన గడువు పూర్తి కావడం జరిగింది. ఈ ఆరు నెలల కాలంలో ప్రభుత్వం నుండి సిఫార్సులు, నిబంధనలు స్వీకరించిన వెంటనే 90కి పైగా శాఖాధిపతులతో బిసి కమిషన్ ప్రాథమిక సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఆయా విభాగాల్లో చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి

చర్చించి, వెనకబడిన తరగతులకు ప్రత్యేక సూచనలతో బడ్జెట్ కేటాయింపు, వ్యయాల వివరాలను సమర్పించమని కోరడం జరిగింది.

రాష్ట్రంలో వెనకబడిన తరగతుల సమగ్ర శాస్త్రీయ అధ్యయనం కోసం, నిర్ధిష్ట ప్రమాణాల కోసం, సామాజిక అధ్యయనం కోసం డైరెక్టర్ ఆఫ్ ఎకనామిక్స్ మరియు స్టాటిస్టిక్స్, సిజీజీ, విద్యావేత్తలను, మేధావులను వివిధ పారిశ్రామికవేత్తలను కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా 2017వ సంవత్సరం సెప్టెంబరులో కర్ణాటక రాష్ట్ర బిసి కమిషన్‌ని సందర్శించి ఆ రాష్ట్రంలోని ఒకకోటి ముప్పైమూడు కుటుంబాలకు సంబంధించిన వివరణాత్మక సామాజిక విద్య సర్వేను అధ్యయనం చేయడం జరిగింది.

10.20 ఉ. ఇంకా కొద్ది సమయం కావాలని బి.సి. కమిషన్ వాళ్లు అడగడం జరిగింది. వెయ్యి కోట్ల రూపాయల్లో 231 కోట్ల రూపాయలు ఇప్పటికే విడుదల చేయడం జరిగింది. బి.సి. కమిషన్ నివేదికను సమర్పించడానికి 6నెలల సమయం ఇచ్చినప్పటికీ, వారు ఇంకొకకొద్ది కాలం సమయం అడుగుతున్నారు. వారు నివేదిక ఇచ్చిన వెంటనే గౌరవ సభ్యులు చెప్పిన వారందరినీ వెయ్యి కోట్ల రూపాయలతో పూర్తి స్థాయిలో ఆదుకోవడం జరుగుతుంది. రజక, నాయి బ్రాహ్మణులు, విశ్వకర్మల విషయంలో కూడా 250 కోట్ల రూపాయల చొప్పున కేటాయించి గ్రామాల వారీగా, మండలాల వారీగా, జిల్లాల వారీగా అందరినీ పిలిచి సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. అతి త్వరలోనే ఈ కులాలకు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తి స్థాయిలో ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. కృష్ణయ్య (ఎల్.బి.నగర్):– అధ్యక్షా, ఎమ్.బి.సి. అనే కాన్సెప్ట్‌తో ముఖ్యమంత్రి గారు అత్యంత వెనుకబడిన కులాలకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. అత్యంత వెనుకబడిన కులాలను గుర్తించడానికి మన దగ్గర సమగ్రసర్వే ఉంది. ప్రతి కులానికి విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వారి యొక్క ప్రాతినిధ్యం ఎంత ఉందో, ఆ ప్రాతిపదికను తీసుకుని ఒక నెలలో బి.సి. కమిషన్ వారు రిపోర్ట్ ఇవ్వవచ్చు. కానీ, కేవలం టైంపాస్ చేసుకుంటూ వాళ్లు రిపోర్ట్ ఇవ్వడం లేదు. ఈ విషయమై గడువు నిర్ణయించి అత్యంత వెనుకబడిన వారిని గుర్తించి రిపోర్ట్ ఇవ్వాలి. మన రాష్ట్రంలో 9 రకాల ఫెడరేషన్లు ఉన్నాయి. ఈ ఫెడరేషన్లకు బడ్జెట్ కేటాయించే సమయంలో వాటిని రద్దు చేస్తారా అని మేము అడిగితే, మేము వాటిని రద్దు చేయమని ప్రభుత్వం చెప్పింది. వాటిని రద్దు చేయడం లేదు, బడ్జెట్ కేటాయించడం లేదు. కాబట్టి, ఈ ఫెడరేషన్లకు చెందిన వాళ్లు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. విశ్వ బ్రాహ్మణ ఫెడరేషన్‌కు 200కోట్లు ఇస్తామని ఇవ్వలేదు. అదే విధంగా వాల్మీకి, వడ్డెర, మేదర, ఉప్పర, బట్రాజు, గీత, మేర ఫెడరేషన్లు ఉన్నాయి. మేర ఫెడరేషన్ అడ్రసే లేకుండా పోయింది. అదే విధంగా పూసల ఫెడరేషన్‌కు చెందినవాళ్లు, అత్యంత సంచార జాతులకు చెంది వారు. వాళ్లకు కూడా బడ్జెట్ ఇవ్వలేదు. ఎమ్.బి.సి.ల జాబితా రావడానికి ఆలస్యం అవుతుంది. కాబట్టి, ఎమ్.బి.సి.లకు కేటాయించిన వెయ్యి కోట్ల రూపాయలను, బి.సి. ఫెడరేషన్లకు కేటాయించినట్లైతే కొంత ఊరట కలుగుతుంది. సంచార జాతులకు ఒక ఫెడరేషన్ ఏర్పాటు చేశారు. కానీ బడ్జెట్ కేటాయించలేదు. ముఖ్యమంత్రి గారు ఎంతో ఉదార స్వభావంతో బడ్జెట్ కేటాయించారు. కాబట్టి, అదే కమిట్‌మెంట్‌తో ఆ బడ్జెట్‌ను ఖర్చు పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. 45 ఏళ్లనుండి బి.సి. కార్పొరేషన్ ఉంది. ఎమ్.బి.సి.లోకి రాని వారందరూ బి.సి. కార్పొరేషన్‌కి చెందుతారు. కాబట్టి, దానికి కూడా కొంత బడ్జెట్ కేటాయించినట్లైతే స్వయం ఉపాధి పథకాలు, ఇతర ఉపాధి పథకాలు ఏర్పాటు చేసుకోడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి, బి.సి. కార్పొరేషన్‌కికొంత బడ్జెట్‌కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి):– అధ్యక్షా, నేను సభలోపలికి వచ్చే సమయంలో మిత్రులు లక్ష్మణ్ గారు మాట్లాడుతున్నారు. కృష్ణయ్య గారు కూడా కొన్ని కార్పొరేషన్లు, ఫెడరేషన్ల పేర్లు చెప్పారు. వారు చెప్పిన దానిలోనే సమాధానం కూడా ఉందనేది నా భావన. వారు చెప్పిన విధంగా కార్పొరేషన్లు, ఫెడరేషన్లు కోకొల్లలు ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసినందుకు బాగా జరిగి ఉంటే ఆ కథ వేరేగా ఉండేది. ఎందుకు పెట్టారో ఆ ఫెడరేషన్ వాళ్లకు, కులాలకు, ప్రపంచానికంతా కూడా తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏ ఏ వర్గాల్లో ఏ విధంగా ఉంది, మనం అవలంభించాల్సిన పంథా ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడానికే బి.సి. కమిషన్‌ను నియమించాము. బి.సి. కమిషన్ వారు రిపోర్ట్ కూడా ఇచ్చారు. ఎమ్.బి.సి. వెనుకబాటుతనాన్ని గుర్తించి, భారత దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్ట మొదటి సారి ప్రభుత్వం ఒక ప్రత్యేక కార్పొరేషన్‌ను తీసుకురావడం జరిగింది. ఆ కార్పొరేషన్ పని ప్రారంభం చేసింది, ఇంతలో ఎమ్.బి.సిలు ఎవరు, బి.సి.లు ఎవరు అనే విషయం బి.సి. కార్పొరేషన్ ద్వారా చెప్తే బాగుంటుందని అనే అభిప్రాయాన్ని తెలిపారు. తమరు కూడా ఇందులో ఇన్వాల్వ్ అయి ఉన్నారు. తమరికి కూడా ఈ విషయం తెలుసు. విశ్వకర్మలు షైరా షైరాల విషయాలు చర్చకు వచ్చినప్పుడు తమరి వద్దకు వెళ్లి చర్చించమని నేను ఆర్థిక మంత్రి గారికి, బి.సి. కమిషన్ వారికి, ఎమ్.బి.సి. కార్పొరేషన్ వారికి చెప్పాను. మన రాష్ట్రంలో ఉన్న జనాభాలో అత్యధికంగా, అంటే 50శాతం కన్నా ఎక్కువ బి.సి. జనాభా ఉంది. వాళ్ల సంక్షేమానికి మించిన ప్రాధాన్యత ప్రభుత్వానికి మరొకటి లేదు. బి.సి. మరియు ఒ.సి.ల్లో కూడా దళితుల కన్నా,

గిరిజనుల కన్నా కడుపేద వాళ్లు చాలా మంది ఉన్నారు. ప్రభుత్వం తప్పకుండా వాళ్ల సంక్షేమాన్ని పట్టించుకోవాలనే ఉద్దేశంతోనే, ఒక స్పష్టతతో ముందుకు పోదామని ఎమ్.బి.ఇ.సి. కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశాము. గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు కోరిన విషయమై డిసెంబర్ 3వ తేదీ నాడు బి.సి. కార్పొరేషన్‌కి సంబంధించిన చర్చ జరుపుకుందాము. ఈ తేదీని వాయిదా వేయడం ఉండదు. ప్రధాన మంత్రి గారి ప్రోగ్రాము, గ్లోబల్ ఎకనామిక్ సమ్మిట్‌కి సంబంధించి అమెరికా డెలిగేషన్ వస్తున్నది. వాళ్లు ఒకటవ తేదీనాడు వెళ్లిపోతారు. బి.సి. మంత్రి గారిని, డిపార్ట్‌మెంటు అధికారులను బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు సంబంధించిన సమగ్రమైన వివరాలతో మీటింగ్‌కి రమ్మని తెలియజేస్తాము. తమరిని కూడా ఆహ్వానించి, తమరు అనుమతి ఇస్తే, శాసన సభ కమిటి హాల్లో మీటింగ్ ఏర్పాటు చేస్తాము. బి.సి. వర్గానికి చెందిన గౌరవ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులను అందరినీ పిలిచి ఇప్పటి వరకు బి.సి.కి కేటాయించిన బడ్జెట్ ఎంత, జరిగిన ఖర్చు ఎంత, ఎమ్.బి.సి. కార్పొరేషన్‌కు కేటాయించిన బడ్జెట్ ఎంత, ప్రభుత్వం చేయాలనుకునే కార్యక్రమాలు ఏమిటి, వాటి వివరాలు సమగ్రంగా ప్రతి సభ్యునికి 3వ తేదీ కన్నా ముందే, రాబోయే నాలుగైదు రోజుల్లో నవంబర్ చివరి వారంలోపు మొత్తం వివరాలను పంపిస్తాము. మన శాసన సభలో ఉన్న అన్ని పార్టీ శాసన సభ్యులను, శాసన మండలి సభ్యులను, పార్లమెంట్ సభ్యులకు అందరికి పంపించి తమరి ఆధ్వర్యంలోనే చక్కటి సమావేశం ఏర్పాటు చేసి చర్చించుకుందాము. ఒకసారి చర్చ జరిగితేనే స్పష్టత వస్తుంది. నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలో మనం బాట వేసుకునే ముందు పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. అందులో అందరి కంట్రిబ్యూషన్ ఉంటే బాగుంటుంది. ఆరోపణలు ప్రత్యారోపణలు కన్నా ఇది ప్రధానమైన అంశం. పెద్ద సంఖ్యలో ఉన్న వీకర్ సెక్షన్లకు సంబంధించిన విషయం కాబట్టి, we are ready with all sincerity. మంత్రి గారు కూడా సమాధానంలో చాలా స్పష్టంగా చెప్పారు.

లక్ష్మణ్ గారు చేసిన ప్రతిపాదనను, కృష్ణయ్య గారు చేసిన సూచనను నేను అంగీకరిస్తున్నాను. వారేదో రిపోర్టు ఉందని చెప్పారు, వారు చెప్పిన రిపోర్టులో స్పష్టత ఎక్కడా ఉన్నట్టు లేదు. స్పష్టత లేదు కాబట్టే, మరల బి.సి. కమిషన్‌ను అడిగాము. తెలంగాణ రాష్ట్ర నేపథ్యంలో స్పష్టమైన లెక్క తేలితేనే మంచిదని బి.సి. కమిషన్‌ను అడిగాము. ఆ లెక్క వచ్చిన రోజు, బి.సి. కమిషన్ వారిని కూడా రమ్మని అందరం కూర్చుని ఒక నిర్ధారణ చేసి అజెండా తయారు చేస్తే, దానిని ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుంది. మీరు కూడా మీయొక్క అమూల్యమైన సూచనలు ఇవ్వండి. we are ready to take those advices.

సింగేణి కాలరీస్‌లో నూతన బొగ్గు గనులు

ప్రశ్న నెం. 152 (2956)

సర్వశ్రీ సోమారపు సత్యనారాయణ (రామగుండం), పుట్టా మధుకర్ (మంథని), దుర్గం చిన్నయ (బెల్లంపల్లి) :– గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) సింగేణి కాలరీస్ వద్ద కొత్త బొగ్గు గనులను ప్రారంభించే ప్రతిపాదన ఏదైనా వుందా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) సింగరేణికి వున్న విస్తారమైన గనుల త్రవ్వకం అనుభవాన్ని ఇతర మైనింగు రంగాలలో వినియోగించుకొనే ప్రతిపాదన ఏదైనా వుందా; అయితే, ఆ వివరాలేమిటి;

ఈ) సింగరేణి కాలరీస్‌ను పటిష్టపరచడానికి, సింగరేణి కార్మికులను పరిరక్షించడానికి తీసుకున్న చర్యలేమిటి?

ఇంధన శాఖ మంత్రి (శ్రీ జి.జగదీష్ రెడ్డి):- అ) అవునండీ.

ఆ) ఎస్.సి.సి.ఎల్ రాబోయే సంవత్సరాల్లో 12 కొత్త బొగ్గు గనులను ప్రారంభించాలని యోచిస్తున్నది. వీటిలో 6 భూగర్భ గనులు కాగా 6 ఉపరితల గనులు.

ఇ) అవునండీ. గనుల త్రవ్వకంలోను, ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలలో వున్న విస్తార అనుభవాన్ని దృష్టిలో వుంచుకుని, తెలంగాణ లోపల, వెలుపల, ఇతర రంగాలలో గనుల త్రవ్వక అవకాశాలను పరిశీస్తున్నది.

ఈ) కంపెనీని పటిష్టపరచడానికి, సింగరేణి కార్మికులను పరిరక్షించడానికి ఎస్.సి.సి.ఎల్ 12 కొత్త బొగ్గు గనులను ప్రారంభించాలని యోచిస్తున్నది. (వీటిలో 6 భూగర్భ గనులు, 6 ఉపరితల గనులు). అంతే కాక థర్మల్ విద్యుత్ ఉత్పత్తి, ప్రేలుడు పదార్థాల తయారీ, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్‌గా వివిధ రీతులలో విస్తరించడమవుతోంది. దీనితోపాటు రామగుండం వద్ద 50 ఎం.డబ్ల్యు. సౌర విద్యుత్ ప్లాంట్లను నిర్మించాలని యోచిస్తున్నది.

10.30 ఉ. **శ్రీ సోమారపు సత్యనారాయణ:–** అధ్యక్షా, సింగరేణి సంస్థపై మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సింగరేణి సంస్థకు 25 సంవత్సరాల చరిత్ర వుంది. William king of Geological Survey of India అతను 1971లో ఇల్లందు దగ్గర బొగ్గు ఉత్పత్తి అవుతుందని గుర్తించాడు. ఆ తరువాత 1986లో ఇంగ్లాండ్‌కి సంబంధించిన East India Company దాని మీద రైట్స్‌ని కొనుక్కోవడం వల్ల, 1989లో

బొగ్గు ఉత్పత్తి మొదలైందని తెలియజేస్తున్నాను. డిసెంబర్ 23, 1920లో నిజాం స్టేట్స్‌లో సింగరేణి కాలరీస్ సంస్థను స్థాపించడం జరిగింది. 1985లో చాలా పెద్ద మొత్తం వాటాలు నిజాం ప్రభుత్వం తీసుకుని, సంస్థ కార్యకలాపాలను నిజాం ప్రభుత్వం చేపట్టడం జరిగింది. 1960లో రాష్ట్రప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం 49,51 శాతం వాటాలతో సింగరేణి కాలరీస్ సంస్థను టేకోవర్ చేయడం జరిగింది. తెలంగాణలో ఇప్పటి వరకు జరిగిన సర్వేల ప్రకారం 10,528 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు వున్నాయని, వాటిలో ఇంతవరకు 1,249 మిలియన్ టన్నులు నిక్షేపాలను డ్రా చేశాము. అంటే, దాదాపు వంద సంవత్సరాలకు పైగా వాడుకోవడానికి బొగ్గు నిల్వలు వున్నాయి.

పూర్వం సింగరేణి కాలరీస్‌లో 64 భూగర్భ గనులు, 4 ఓపెన్ కాస్ట్ గనులు, 1,16,000 మంది ఉద్యోగులు పని చేసేవారు. కానీ సీమాంధ్ర నాయకుల నిర్లక్ష్యం వల్ల, ప్రస్తుతం కేవలం 30 భూగర్భ గనులు, 16 ఓపెన్ కాస్ట్‌లు, 4వేల మంది ఉద్యోగులతో సంస్థ కుదించుకు పోయింది. బొగ్గు మరియు నీళ్లు మన వద్ద వున్నప్పటికీ, పవర్‌హౌస్‌లు ఎక్కువగా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో కట్టడంతో, మన ప్రాంతానికి పవర్ షార్టేజీ కూడా వచ్చింది. కడుపుమండిన కార్మికులు తెలంగాణ ఉద్యమ సమయంలో 45రోజులు సమ్మెకు పిలుపునిచ్చి తెలంగాణ సాధనలో భాగమయ్యారు.

మిస్టర్ స్పీకర్:– స్పీచ్ ఇవ్వకుండా, మీరు అడగదలచుకున్నది ప్రశ్న రూపేణ మాత్రమే అడగండి.

శ్రీ సోమారపు సత్యనారాయణ:– ఈ విషయాలను అందరూ వినాలి, కనుక అన్ని విషయాలను తెలియజేస్తున్నాను. తెలంగాణ సాధించుకున్న తరువాత ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారి నాయకత్వంలో బొగ్గు గనుల్ని చాలా గొప్పగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో, ఈ సంస్థను తెలంగాణకు తలమానికంగా తీర్చిదిద్దాలనే ధృక్పథంతో ముందుకు వెళుతున్నారు. దీనిపై 5సంవత్సరాల ప్లాన్‌ను కూడా డిక్లేర్ చేశారు.

మిస్టర్ స్పీకర్:– మీకు ఏ ప్రశ్నకు సమాధానం కావాలో, ఆ ప్రశ్నను అడగండి.

శ్రీ సోమారపు సత్యనారాయణ:– ఈ రోజు 6 భూగర్భ గనులు, 6 ఓపెన్ కాస్ట్ గనులు స్థాపిస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి మంత్రి గారికి, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు భూగర్భ గనుల్లో 17శాతం బొగ్గు ఉత్పత్తి అవుతున్న దానిలో పని చేస్తున్న ఉద్యోగులు 61శాతం, ఓపెన్ కాస్ట్ గనుల్లో 22శాతం బొగ్గు ఉత్పత్తి అవుతున్న దానిలో 18శాతం ఉద్యోగులు వున్నారు. ఎందుకు ఈ విషయాలు తెలియజేస్తున్నానంటే, కంపెనీ వయబుల్ కావాలంటే, రెండింటిలో పనిచేస్తున్న ఉద్యోగుల్ని సమతుల్యంగా ఏర్పాటు చేసుకుని సంస్థను బ్రతికించుకోవాలి. అదేవిధంగా సంస్థ ప్రాఫిట్‌లో ఉండాలనే ఉద్దేశంతో, 6భూగర్భ గనుల్ని, 6 ఓపెన్ కాస్ట్ గనుల్ని నిర్మించేందుకు మంచి నిర్ణయం తీసుకున్నందుకు, మా కార్మికుల తరపు న ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పుట్టా మధుకర్:– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడే వరకు సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతానిదని, సమైక్య పాలకులు చెప్పకపోవడం వల్ల అనేక ఇబ్బందులు చవిచూస్తున్నాము. సింగరేణి సంస్థలో కొత్త బొగ్గు గనుల్ని ఏర్పాటు చేసేందుకు, భూసేకరణ విషయంలో చాలా ఇబ్బందులు వున్నాయి. భూసేకరణ విషయంలో రెవెన్యూ అధికారులు, సింగరేణి అధికారులకు సహకరించడం లేదు. నా నియోజకవర్గంలో చాలా గ్రామాలు, మండలాలు, సింగరేణి సంస్థలో వున్నాయి. భూసేకరణ విషయంలో అధికారులు సహకరించనందున కాస్ట్ పెరిగిపోయి, సింగరేణి సంస్థ నష్టాల్లోకి పోవడానికి ముఖ్య కారణమౌతున్నది. ఇప్పటికీ అడ్యాల, రచ్చపల్లి, అక్కెపల్లి, పెద్దంపేట, మంగపేటల్లో భూ సేకరణ విషయాల్లో రెవెన్యూ అధికారులు సహకరించడం లేదు. ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంతపెద్ద సింగరేణి సంస్థ వున్నప్పటికీ, మా పిల్లలకు ఉద్యోగాలు రావడం లేదు. ఎందుకంటే, సింగరేణి యాజమాన్యం నైపుణ్యానికి సంబంధించిన శిక్షణ ఇవ్వకపోవడం వల్ల మన బిడ్డలందరూ నైపుణ్యం లేని లేబర్‌గా వుంటున్నారు. కనుక రామగుండం ప్రాంతంలో భూమి వున్న చోట సింగరేణి సంస్థ నైపుణ్య శిక్షణ సంస్థను పెట్టాలని కోరుతున్నాను. అదేవిధంగా అక్కడ వోల్వో ఆపరేటర్‌కి సంబంధించిన శిక్షణ కూడా ఇవ్వడం లేదు. కనుక ఐ.టి.ఐ, పాలిటెక్నిక్ కోర్సులు చదివిన పిల్లలకు శిక్షణ ఇస్తే ఉద్యోగావకాశాలు వస్తాయి. కనుక శిక్షణను ఇచ్చే విధంగా సంస్థను నెలకొల్పాలని, అదేవిధంగా భూసేకరణ విషయంలో 15–20 సంవత్సరాల నుంచి పేరుకుపోయిన సమస్యల్ని పరిష్కరించే విధంగా చూడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు సోమారపు సత్యనారాయణ గారు మరియు పుట్టా మధు గారు సింగరేణి సంస్థ గురించి ప్రస్తావించారు. ఆ ప్రాంతం నుంచి (స్పీకర్ గారు) తమరు, గౌరవ సభ్యులు కొంతమంది వున్నారు. సింగరేణి సంస్థ విషయంలో అందరూ ఆసక్తిగా వుంటారు, కనుక నేను మాట్లాడుతున్నాను.

సింగరేణి సంస్థలో త్వరలోనే12 కొత్త మైన్లు ప్రారంభించ బోతున్నాము. అందులో ఆరు అండర్‌గ్రౌండ్ మైన్స్, Kasipeta 2 Incline, KK6 Incline, Kondapuram Mine, Ramapuram Shaft Block, KTK 3 Incline with LW,

Expansion of KTK5 Incline with LW. ఈ మైన్స్‌లో ఒక దానిని డిసెంబర్ మాసంలో నేను వెళ్లి ప్రారంభిస్తాను. వీటితోపాటు ఆరు ఓపెన్ కాస్ట్ మైన్స్‌ను ప్రారంభిస్తున్నారు. మధు గారు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ వారు స్కిల్ డెవలప్‌మెంట్ యూనిట్ పెట్టినట్లైతే, ఆ సంస్థలో స్కిల్‌కు సంబంధించి ఉన్న ఉద్యోగాలు మన పిల్లలకి వస్తాయనే సూచన చేశారు. కనుక తప్పకుండా వెంటనే ఆదేశం ఇచ్చి సింగరేణి విస్తరించిన రెండు, మూడు ప్రాంతాల్లో, ఒక స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌ని రెండు, మూడు విభాగాలుగా ప్రారంభించే విధంగా చర్యలు త్వరలోనే తీసుకుంటాము. నేను డిసెంబర్ మాసంలో వెళ్లినసందర్భంలో అవకాశం వుంటే ప్రారంభిచేట్లు చూడమని ఈ రోజు ఆదేశాలు ఇస్తామని తెలియజేస్తున్నాను.

10.40 ఉ. అండర్ గ్రౌండ్ మైన్లను కూడా ప్రారంభిస్తాము. సింగరేణి కార్మికుల మంచి చెడ్డలు చూడటానికే సి.ఎం. సింగరేణికి వెళ్లాలనే ఒక ప్రతిపాదనను పెట్టడం జరిగింది. ఈ మధ్య కాలంలో సింగరేణిలో 12వేల ఉద్యోగాలు కొత్తగా కల్పించే దిశగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. కొంత రిక్రూట్‌మెంట్ అయింది. ఇంకా కొంత రిక్రూట్‌మెంట్ జరుగుతుంది. సింగరేణి కార్మికుల విషయం గురించి శాసనసభలో తీర్మానం చేసి పంపించాము. ఆర్మీ వాళ్లు ఏ విధంగా పని చేస్తారో, అదే విధంగా దిన దిన గండం నూరేళ్ల ఆయుష్షు అన్నట్లుగా అండర్ గ్రౌండ్ మైన్‌లో సింగరేణి కార్మికులు పని చేస్తున్నారు. కాబట్టి వాళ్లకు ఇన్‌కమ్ ట్యాక్స్ మినహాయింపు ఇవ్వాలని ప్రధానమంత్రిగారిని, కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ మనం శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపించాము. ఎస్.సి. వర్గీకరణ విషయంలో నేను ప్రధానమంత్రి గారికిలెటర్ రాశాను. ఆ సందర్భంలో ఈ విషయాన్ని కూడా ప్రధానమంత్రి దృష్టికి, అన్నిపార్టీల తరఫున అందరం కలసి నివేదన చేసి దాన్ని సాధించే ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను.

ఎయిడెడ్ పాఠశాలలలోని ఖాళీల భర్తీ

ప్రశ్న నెం.153 (2924)

శ్రీ ర్యాగ కృష్ణయ్యః– గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి (విద్యా శాఖ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఎయిడెడ్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పదవుల సంఖ్య ఎంత;

(ఆ) అట్టి పదవులను భర్తీ చేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

ఉపముఖ్యమంత్రి (విద్యా శాఖ) (శ్రీ కడియం శ్రీహరి):- (అ) రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలలో 3502 ఉపాధ్యాయ పదవులు ఖాళీగా ఉన్నాయి.

(ఆ) అట్టి ఖాళీ పదవులను భర్తీ చేయడానికి సంబంధించి 20-10-2004 తేదీ గల మెమో నెం. 1208 / సిఓఎస్ఇ / ఎ2/ 2004 -4 ద్వారా ప్రభుత్వం నిషేధ ఉత్తర్వులను జారీ చేసింది.

శ్రీ ఆర్. క్రిష్ణయ్యః– అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పంచాయితీ రాజ్ ప్రభుత్వ పాఠశాలలతోపాటు, ఎయిడెడ్ పాఠశాలలు కూడా పెద్దఎత్తున ఉన్నాయి. ఎయిడెడ్ పాఠశాలల్లో ఉన్న పోస్ట్‌లను భర్తీ చేయకపోవడం వల్ల ఎయిడెడ్‌పాఠశాలల పరిస్థితి దినదిన గండంగా దిగజారుతున్నది. గత ప్రభుత్వంతో కూడా ఎయిడెడ్ పాఠశాల పోస్టులను భర్తీ చేయాలని అనేక సార్లు మంత్రులతో మాట్లాడి, చర్చలు జరిపినా కూడా ఆ పోస్టులు భర్తీ కాలేదు. ముఖ్యమంత్రిగారు చారిత్రాత్మకంగా విద్యకు ప్రాముఖ్యత ఇస్తూ, 500 రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేసి రికార్డు సృష్టించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేయడానికిచర్యలు తీసుకొని నోటిఫికేషన్ జారీ చేస్తున్నారు. ఎయిడెడ్ పాఠశాలలు కూడా దాదాపు ప్రభుత్వ పాఠశాలలే. ఎయిడెడ్ పాఠశాలల్లో టీచర్లు కొరత ఎక్కువగా ఉన్నది. విద్యార్థుల పద్ద ఫీజులు ఎక్కువగా వసూలు చేస్తే ప్రజల వద్ద నుంచి గొడవలు వస్తున్నాయి. వారికి ఏ విధంగా జీతాలు ఇవ్వాలి. ప్రభుత్వం జీతాలు ఇవ్వడం లేదు. పోస్టులను భర్తీ చేయడం లేదు. మా ఇంటి పక్కనే ఎస్.వి.ఎస్ స్కూల్ ఉన్నది. అందులో 40మంది టీచర్లు ఉండాల్సి ఉండగా ఇద్దరే ఉన్నారు. ఈ విధంగా ప్రతి ఎయిడెడ్ పాఠశాలలో టీచర్ల పరిస్థితి దయనీయంగా ఉన్నది. ప్రభుత్వం ఈ విషయంలో పాజిటీవ్‌గా ఆలోచించి ఎయిడెడ్ పాఠశాలలో ఉన్న ఖాళీలన్నింటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఎయిడెడ్ పాఠశాల వ్యవస్థను పటిష్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. విద్య, వైద్యం, అనేది రాజ్యాంగబద్ధమైన బాధ్యత. ఆ దిశగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. ఎయిడెడ్ పాఠశాలల విషయంలో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని, ఆ పాఠశాలలను పటిష్టం చేయాల్సిందిగా కోరుతున్నాను. అందులో చదివే విద్యార్థులందరూ ఎస్‌సి, ఎస్‌టి, బీసి బలహీన వర్గాలకు చెందినవారే ఉంటారు. ఈ నోటిఫికేషన్‌లోనే ఆ పోస్టులను కలిపితే బాగుంటుందని ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా సూచిస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో 742 ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. దాదాపు ఒక లక్షా ఇరవై మూడు వేల ఎనిమిది వందల ఎనభై మంది విద్యార్థులు చదువుతున్నారు. ఏడు వేల శ్యాంక్షన్డ్ పోస్టులు ఉంటే మూడు వేల అయిదు వందల మంది పని చేస్తున్నారు. ఇంకా మూడు వేల అయిదు వందల ఇరవై రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎయిడెడ్ ఇనిస్టిట్యూషన్లను ఏ రకంగా రివైవ్ చేయాలని ఆలోచన చేసి నేను, ఆర్థిక శాఖ మంత్రిగారు

ఇప్పటికే మేనేజ్‌మెంట్లతో రెండు దఫాలుగా చర్చలు జరపడం జరిగింది. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాము. ప్రభుత్వం, ఎయిడెడ్ ఇనిస్టిట్యూషన్స్‌ని ఏ రకంగా రిపైప్ చేసి ఈ ఖాళీలను భర్తీ చేయాలా అని ఆలోచన చేస్తున్నది. తమరు చెప్పిన విషయాలన్నింటినీ ప్రభుత్వం తప్పకుండా సానుభూతితో పరిశీలిస్తుంది. త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రిగారి అనుమతితో ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

షెడ్యూల్డు కులాల అభివృద్ధిపై వ్యయం

ప్రశ్న నెం.156 (2713)

డా.జెట్టి గీత (జహీరాబాద్), సర్వశ్రీ ఎస్.ఎ.సంపత్‌కుమార్ (అలంపూర్), తాటిపర్తి జీవన్‌రెడ్డి (జగిత్యాల), డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి), సర్వశ్రీ తమ్మన్నగారి రామ్మోహన్ రెడ్డి (పరిగి), చల్లా వంశీచంద్‌రెడ్డి (కల్వకుర్తి):- గౌరవనీయులైన ఇంధన మరియు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) షెడ్యూల్డు కులాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను రాష్ట్రంలోని సంబంధిత అధికారుల ఉదాసీనత వల్ల ఖర్చు చేయలేదన్న విషయం వాస్తవమేనా;

(ఆ) 26,731 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం ద్వారా రూ.322.61 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయగా, అందులో 2016-17 సంవత్సరానికి రూ.111.69 కోట్ల మొత్తాన్ని మాత్రమే ఖర్చు చేసిన విషయం వాస్తవమేనా;

(ఇ) పై విషయం కారణంగా, సుమారుగా 17,000 మంది విద్యార్థులు నష్టపోయిన విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

ఇంధన మరియు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జి.జగదీష్ రెడ్డి):- (అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్:- అధ్యక్షా, ఇంత వరకు ప్రశ్నకు సంబంధించిన సమాధానం మాకు అందలేదు. ఎలా మాట్లాడాలి. ప్రశ్నలన్నీ దానిపైనే డిపెండ్ అయి ఉంటాయి. శాసనసభ వ్యవహారాల మంత్రిగారిని కూడా చాలా సార్లు రెక్వెస్ట్ చేశాము.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, వారు అడిగిన ప్రశ్నకు సమాధానం సరిగానే ఉన్నది. మీరు ప్రశ్నను ఒకసారి చదవండి. నేను అందరికి అర్థం కావాలనే ప్రశ్న చదివాను. మళ్లీ ఒకసారి మీరు మీ ప్రశ్నను అడగండి.

మిస్టర్ స్పీకర్:- మీకు ఏ సమాచారం కావాలో అడగండి, మంత్రిగారు సమాధానం చెప్పడానికి రెడీగా ఉన్నారు.

శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్:- మంత్రిగారు సరిగా విన్నట్లు లేరు. ప్రశ్నకు సంబంధించిన రిటెన్ సమాధానం అందలేదని చెబుతున్నాను. అధ్యక్షా, మీ అనుమతితో గౌరవ శాసనసభ వ్యవహారాల మంత్రితో ఈ విషయానికి ఉన్నటువంటి గంభీరత్వాన్ని, ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని కాస్త సమయం ఇవ్వమని రెక్వెస్ట్ చేయడం జరిగింది. దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన నిధుల విషయంలో గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానం ప్రకారం చూస్తే, ప్రధానంగా ఎస్‌సి కార్పొరేషన్, ఎస్‌సి డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ద్వారా నిరుద్యోగులు సెల్ఫ్ ఫైనాన్స్ స్కీమ్స్ ద్వారా లబ్ధిపొందుతారు. విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్స్, హాస్టళ్ల ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఉన్నత విద్యకు, ఫర్‌ధర్ ఎంప్లాయిమెంట్‌కు, దానితోపాటు గ్రామీణ ప్రాంతంలో ఉన్న వారు లోన్లతోపాటు, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మూడు ఎకరాలు వస్తాయోమేనని డబుల్ బెడ్ రూమ్ వస్తుందని, అనేక ఆలోచనలు ఆశలతో మూడున్నర సంవత్సరాలుగా ఉన్నారు. ప్రతి సంవత్సరం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు కేటాయించిన నిధులు చూస్తే ఆ వర్గాల నుంచి వచ్చిన శాసనసభ్యుడిగా దాదాపు 20-25 సంవత్సరాల ఫిజికల్ పాలసీలను చూస్తున్న వాడిగా సంతోషం అనిపిస్తుంది. ఇన్ని కోట్ల రూపాయలు వెచ్చించారు. సరైనపద్ధతిలో వాటిని ఖర్చు చేస్తే మా వర్గాల్లో ఆర్థికంగా, సామాజికంగా మార్పు వస్తుంది. ఇంతకు ముందు లేని మార్పు నూతన తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అవకాశం ఉంది అనే నమ్మకం, విశ్వాసం కలుగుతోంది. ఇది 8వ శాసన సభ. 8 సభల్లో కూడా ప్రధానంగా దళితుల మీద చర్చ జరుగుతూ వస్తున్నది. ఆ దళితుల చర్చలో ఎక్కువగా నేనే మాట్లాడాను. ఆ ఫిగర్స్‌ను చెప్పి మేము అలసిపోతున్నామే తప్ప అధికారుల నుంచి, ప్రభుత్వం నుంచి పడివడిగా అడుగులు పడి వీలైనంత ఎక్కువగా ఖర్చు చేద్దామనే ఆలోచన రాలేదనే అనుమానం కలుగుతోంది. లోన్లవిషయంలో రెండు రోజుల క్రితం గౌరవ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు, 71వేల మందికి సెల్ఫ్ ఫైనాన్స్ స్కీమ్ క్రింద లోన్స్ ఇచ్చామని సభలోనే చెప్పారు. సార్, మీరు, అధికారులు ఇచ్చినటువంటి లిస్ట్‌ను చదువుతూ ఉన్నారు. అది వాస్తవమే. కానీ, గ్రౌండింగ్ కాలేదు. ప్రాక్టికల్‌గా గ్రాస్ రూట్ లెవల్లో లబ్ధిదారునికి ఆ అమౌంట్ చేరి, తను అనుకున్నటువంటి వ్యాపారమో లేకపోతే స్వయం సహాయక వ్యవస్థను పెట్టినప్పుడే దానికి అర్థం ఉంటుంది అంత వరకు మనం ఎన్ని మాటలు చెప్పినా లాభం లేదని చెప్పాము. ఆ రకంగా దాదాపు ఇంకా

36,850 మందికి 2016–2017, 2017–2018 సంవత్సరంలో లోన్ వస్తుందనే ఆలోచనతో ఎమ్డిఓ ఆఫీసు చుట్టూ, బ్యాంకు చుట్టూ, మధ్యలో ఉన్న దూరుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోతున్నారు తప్ప ఇంత వరకు లోన్ రాలేదు. ఆ రకంగా ఇంత వరకు దళితులకు, బీదలకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్న మాట వాస్తవమని తెలియజేస్తున్నాను.

10.50 ఉ. ఆ మూడు ఎకరాల విషయంలో, లాస్ట్ ఫైనాన్షియల్ ఇయర్ బడ్జెట్ సమావేశాలప్పుడు మాట్లాడాము. 9966 మందికి 66 ఎకరాలు ఇచ్చారు. దానికి, ఈ మధ్య కాలంలో 8 నెలల్లో, 185 ఎకరాలు మాత్రమే యాడ్ అయ్యాయి తప్ప అంతకు మించి యాడ్ అవ్వలేదు. ఈ రాష్ట్రంలో ఎంత మందికి భూమి లేదు? రాష్ట్రంలో భూమి లేని నిరుపేదలకు భూమి ఇస్తామని అధికారంలోకి వచ్చారు. మూడెకరాల భూమి ఇస్తారు అని అప్లికేషన్ పెట్టుకొని 3,30,644 మంది ఆశతో ఎదురుచూస్తున్నారు. ఈ 3,30,644 మందిని సాటిస్ఫై చెయ్యడానికి ఎన్ని రోజులు కావాలి, ఎన్ని ఫైనాన్షియల్ ఇయర్స్ కావాలి అన్న విషయం గురించి ఇదివరకూ చెప్పాము, మళ్లీ చెబుతున్నాము. ఆ రకంగా జనంలో అసంతృప్తి ఉందని మనవిచేస్తున్నాను. మీ అనుమతితో ఈ ప్రశ్నకు ఉన్నటువంటి ....

మిస్టర్ స్పీకర్:- అనుమతి ఇచ్చిన మాట వాస్తవం. రిలవెన్సీ ఉండాలి కదా..

శ్రీ ఎన్.ఏ. సంపత్కుమార్:- మీరు అనుమతిస్తే, రెండు గంటలైనా మాట్లాడతాను, రెండు రోజులైనా మాట్లాడతాను. మీరు ఎంత టైం ఇస్తే అంత సేపు దళితుల గురించి అనర్గళంగా, స్టాటిస్టిక్స్తో వాస్తవాలు మాట్లాడతాను. మీరు ఎంత టైం ఇస్తారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్:– మీరు క్వశ్చన్ రూపేణా అడగండి.

శ్రీ ఎన్.ఏ. సంపత్ కుమార్:– గౌరవ ముఖ్యమంత్రి గారు నూతన తెలంగాణ రాష్ట్రంలో, దళితుల గురించి ఒక ప్రణాళికను తయారుచేసుకొని, ఒక కార్యాచరణను ప్రకటించుకొని ముందుకు వెళ్తామని ముఖ్యమంత్రి గారు మమ్మల్ని పిలిచి మాట్లాడినప్పుడు, దళిత శాసనసభ్యులందరం ఆయనకు నివేదించుకున్నాము. ఏ రకంగా సబ్ప్లాన్ నిధులు పక్కదారి పట్టాయో చెప్పాము. కొత్తగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోవడం వల్ల, సబ్ప్లాన్ చట్టాన్ని అడాప్ట్ చేసుకోవడం వల్ల మా నిధులు మాకు ఖర్చు కావడం లేదని ప్రగతిభవన్లో చెప్పాము. ముఖ్యమంత్రి గారు మాకు కడుపునిండా భోజనం పెట్టారు. మీరు, కడుపునిండా భోజనం పెట్టారు అదే విధంగా కడుపునిండా నిధులివ్వండి సార్ అని ముఖ్యమంత్రి గారిని రిక్వస్ట్ చేశాము. నిధులు రాని సందర్భంలో ఈ ప్రశ్న లేవనెత్తాను. దళితుల విషయంలో, అన్నింటికీ మించి, ఈ నిధుల విషయంలో ఏ రకంగా ప్రభుత్వం మీద ఆధారపడతామో, అదే రకంగా మా ఆత్మగౌరవం కొరకు మా రక్షణ కొరకు, ప్రభుత్వం మీద ఆధారపడే ఆనవాయితీ ఉంది. అటువంటి వర్గాల నుండి వచ్చినటువంటి వాళ్లం. ప్రభుత్వం ఆదుకుంటే కాని మాకు దిక్కు లేదు. ఆర్థికంగా, రాజకీయంగా, నైతికంగా, సామాజికంగా మా వర్గాలను ప్రభుత్వం ఆదుకుంటే తప్ప సమాజంలో ఉన్న మిగతా వర్గాలతో ముందుకు వెళ్లలేము కనుక ప్రభుత్వం వైపు చూస్తున్నాము. మా ఆత్మగౌరవానికి, మా రక్షణకు సంబంధించి మూడున్నర సంవత్సరాల సంఘటన గురించి చెబుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారున్నారు కనుక మా ఆవేదనను చెప్పుకునే అవకాశం ఇవ్వమని కోరుతున్నాను. అందుకే శాసనసభ వ్యవహారాల మంత్రి పర్మిషన్తో ఈ విధంగా ముందుకు వచ్చాము. ఆత్మగౌరవం విషయానికొస్తే, మా రక్షణ విషయానికొస్తే ఈరోజు మూడున్నర సంవత్సరాలలో జరుగుతున్న అనేక సంఘటనలను ఈ సభ సాక్షిగా ఒకసారి బేరీజు వేసుకుందాము. ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయి. ఏ పేపర్ చూసినా ప్రతిరోజూ పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. ఈరోజు కొత్తగా జరుగుతున్నాయి అని చెప్పను. మంథని, మానకొండూరు జిల్లాలలోని సంఘటనలు కావచ్చు, నేరెళ్లసంఘటన కావొచ్చు, ఏదైనా కావచ్చు, దళితులు పరిస్థితి ఘోరంగా ఉంది. జూలై, 2 వ తేదీన చర్చ జరిగింది. మళ్లీ ఆ చర్చ జోలికి పోదలచుకోలేదు. జూలై 2 వ తేదీన ఇసుక లారీల క్రింద పడి బానయ్య మృతి చెందాడు. ఆ తరువాత జరిగిన సంఘటనల వల్ల, పోలీసులు చేసిన అరాచకం వల్ల మా వాళ్లను అరెస్ట్ చేయడం జరిగింది. తరువాత అనేక రకాల సంఘటనలు చోటుచేసుకున్నాయి. నేను కూడా ఒక బాధ్యత కలిగిన శాసనసభ్యుడిగా, నేను, ఆ వర్గాల నుండి వచ్చినవాడిగా జైలుకి వెళ్లి బాధితులను పరామర్శించి ..

శ్రీ కె. చంద్రశేఖర్ రావుఃు– అధ్యక్షా, మిత్రులు సంపత్ కుమార్ గారు ...

(అంతరాయం)

క్వశ్చన్ అయ్యిందండీ, కూర్చోండి. మీరు మాట్లాడండి, వద్దనడం లేదు. స్పీకర్ గారిని రిక్వస్ట్ చేసి మైక్ తీసుకోండి. మిమ్మల్ని మాట్లాడవద్దని ఎవరూ అనడం లేదు. మీ సభ్యులు చాలా మంది మాట్లాడారు. మేము కూడా చెప్పాలి కదా. మీరు గంటసేపు మాట్లాడండి ఎవరు వద్దన్నారు. రెండు రోజులు చర్చించుకుందాము, ఎవరు వద్దంటున్నారు, ఎవరు వద్దంటున్నారో ప్రపంచానికి తెలుసు. అధ్యక్షా, గౌరవ సభ్యులు సంపత్కుమార్ గారు ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల వెనుకబాటుతనం మీద, పేదరికం మీద ఆవేదన ఉండడం appreciable. దాన్ని ఎవరూ కాదనరు. కాని, వాస్తవాలను

పక్కీకరించడం కరెక్ట్‌కాదు. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ప్రత్యేకమైన బిల్లును, ప్రగతి పద్దుకు సంబంధించిన సందర్భంలో తేవడం జరిగిందన్న మాట వాస్తవం. ఆ చట్టంలోనే మేము చాలా స్పష్టంగా పొందుపరిచాము. బడ్జెట్, రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఎప్పటికీ ఉంటాయి. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన బిల్లు తెచ్చిన తరువాత నేనే ప్రత్యేకమైన సమావేశాన్ని ఏర్పాటు చేశాను. ఆర్థిక శాఖ కార్యదర్శిని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, ఎస్టీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీని అందరినీ పిలిపించి, సుమారు మూడు గంటల సేపు చర్చించడం జరిగింది. రాష్ట్రంలోని ప్రతి ఇంచుకి సంబంధించి, అది ఏ సందైనా కావచ్చు, గొందైనా కావచ్చు, ప్రతి నయా పైసాకి సంబంధించి జరిగిన ఖర్చు వివరాలు నాకు కావాలని నేను అడిగాను. ఖచ్చితంగా నాకు ఆ వివరాలు కావాలని అడిగాను. Because, we are sincere to spend the money. దాని ప్రకారం, ఈ రోజు, గౌరవ శాసనసభ్యులకు లక్ష పేజీల పైచిలుకు ఉండే సమాచారం గల పెన్ డ్రైవ్స్‌ను మేము ఇచ్చాము. ఈ పెన్ డ్రైవ్స్‌ను సభ్యులకు సర్క్యులేట్ చేయడం జరిగింది. సభ కొలువుతీరి ఉంది కాబట్టి సభ్యులు దీన్ని పరిశీలించుకొని, వాళ్ల జిల్లాలు, వాళ్ల గ్రామాలు, వాళ్ల నియోజకవర్గాలు, వాళ్ల సందులు, వాళ్ల గొందులు అన్నింటికీ సంబంధించి, ప్రభుత్వ స్కీమ్స్‌ని దృష్టిలో పెట్టుకొని, ఎస్సీ, ఎస్టీల కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన ప్రతి నయా పైసా ఖర్చుకు సంబంధించిన వివరాలతో కూడిన పెన్‌డ్రైవ్‌ను గౌరవ శాసనసభ్యులకు సర్క్యులేట్ చెయ్యడం జరిగింది. వారు చక్కగా, క్షుణ్ణంగా, అద్భుతంగా పరిశీలన చేసుకోవచ్చు. సంపత్ గారు రెండు రోజులన్నారు, నేను మూడు రోజులు ప్రతిపాదిస్తున్నాను. వీకర్ సెక్షన్స్‌కి సంబంధించి ఎంత చర్చ జరిగితే అంత మంచిది, ఎంత స్పష్టత వస్తే అంత మంచిది. వారు ఒక మాట అన్నారు. అధికారుల అలసత్వం వల్ల నిధులు పక్కదారి పట్టాయని అన్నారు. నిజంగా అధికారుల అలసత్వం ఉంటే వారిపై చర్య తీసుకోవాడానికి మాకు కూడా ఎటువంటి అభ్యంతరం లేదు. నిజంగా వారి అలసత్వం ఉందా లేదా అనేది తేలాలి. ప్రతి పైసాకి సంబంధించి లెక్క ఇచ్చాము. ప్రగతి పద్దుకు సంబంధించి మనం బడ్జెట్‌లో పెట్టుకున్నది. రూ. 88,071 కోట్లు అధ్యక్షా. అది ప్రగతి పద్దు, ప్లాన్ ఎక్స్‌పెండీచర్. ఈరోజు వరకూ ఖర్చు అయినది రూ. 33,462 కోట్లు.

11.00 ఉ. ఈరోజు వరకు ఖర్చు అయింది రూ.33,462 కోట్లు అంటే 37.99 శాతం. ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో ప్రగతి ఖర్చు కింద డబ్బులు ఖర్చు చేయబడ్డాయి. ఎస్.సి ప్రత్యేక నిధి కింద మనం కేటాయించుకున్నది రూ.14,375.13 కోట్లు. ఈరోజు వరకు ఖర్చు పెట్టింది రూ.5,475.2 కోట్లు. సదరు విషయాలను సభ్యులకు అందజేసిన పెన్‌డ్రైవ్‌లలో ఉంచడమైంది. ప్రగతి పద్దు కింద ఈ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం 37.99 శాతమైతే ఎస్.సి డెవలప్‌మెంటు మీద ప్రభుత్వం తెచ్చిన బిల్లు స్ఫూర్తితో రాష్ట్రప్రభుత్వం చేసినఖర్చు 38.09 శాతం. This is higher than the regular expenditure.

అదే విధంగా ఎస్.టిలకు సంబంధించి ప్రగతి పద్దు కింద మొత్తం కేటాయింపు రూ.8,071 కోట్లు. అందులో గిరిజనులకు సంబంధించి రూ.8,165.18 కోట్లు. అందులో ఈరోజు వరకు ఖర్చు అయింది రూ.3,350 కోట్లు అంటే రూ.41.13 కోట్లు. మొత్తం ప్రగతి పద్దు కింద రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.37.99 కోట్లు అయితే ఎస్.సిల కోసం రూ.38.09 కోట్లు కాగా ఎస్.టిల కోసం రూ.41.13 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. జనాభా లెక్కల ప్రకారం చూసినా ఎస్.సిల జనాభా 2011 సెన్సెక్స్ ప్రకారం 15.45 శాతం ఉన్నారు. ఇందులో ఎస్.టిలు 9.08 శాతం ఉన్నారు. ఈ విధంగా ఖర్చు కూడా కరెక్టుగా డివైడ్‌చేసి మా ప్రభుత్వం ఖర్చు పెట్టింది తప్ప గీతారెడ్డి గారు, సంపత్ గారు ఆరోపించినట్లుగా అధికారుల అలసత్వం వల్ల ఎస్.సి, ఎస్.టిల కోసం కేటాయించిన డబ్బులు పక్కదారి పట్టాయని చెప్పిన మాటలు పూర్తిగా అవాస్తవం. నిధులు పక్కదారి పట్టలేదు. పట్టాల్సిన అవసరం లేదు. అలాంటి సందర్భం కూడా లేదు. ప్రభుత్వం అప్రమత్తంగా ఉన్నది. వంద శాతం వారికికేటాయించిన నిధులను వారికే ఖర్చు చేశాం. దీనికి సాక్షిగా ఖర్చు చేసిన ప్రతి ఒక్క నయాపైస ఖర్చు ఏ జిల్లాలో, ఏ మండలంలో, ఏ గ్రామంలో దేనికోసం ఖర్చు చేశామనే లెక్క హార్డ్ కాపీ తీస్తే సుమారు లక్ష పేజీలు ఉంటుంది. సదరు వివరాలన్నీ పెన్‌డ్రైవ్ ద్వారా సభ్యులకు అందజేయడం జరిగింది. ఇచ్చిన పెన్‌డ్రైవ్‌ను సభ్యులు వారి వారి కార్యాలయాలలోని కంప్యూటర్లలో డౌన్‌లోడ్ చేసుకొని పరిశీలను చేసుకోవచ్చు. ఆ తరువాత ఏ రకమైన చర్చకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– గీతారెడ్డి గారూ మాట్లాడండి.

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎస్.ఏ సంపత్ కుమార్ నుంచి అంతరాయం)

డా. జె. గీత:–అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా విషయాలు చెప్పడమే కాకుండా సదరు విషయాలను తెలుసుకునేందుకు పెన్‌డ్రైవ్ కూడా మాకు అందజేశారు. మేం తప్పకుండా ప్రభుత్వం అందజేసిన సమాచారాన్ని చూసుకుంటాము. మా దగ్గర కూడా గణాంకాలు ఉన్నాయి. నిజంగా ఇందాక సంపత్ కుమార్ గారు చెప్పినట్లుగా ...

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎస్.ఏ సంపత్ కుమార్ నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– గీతారెడ్డి గారికి అవకాశం ఇచ్చాము. మీరు కూర్చోండి.

శ్రీ టి. హరీష్ రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి):– అధ్యక్షా, గౌరవ సభ్యురాలు గీతారెడ్డి గారే ముందుగా

సిగ్నేటరీగా ఉన్నారు. గీతారెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ తరపున ఈ శాసనసభలో ఉప నాయకురాలు. ఉప నాయకురాలు మాట్లాడుతుంటే వారి పార్టీ సభ్యుడు కూర్చునే సంస్కారం వారి పార్టీలో లేదానండీ? కనీసం సభా నాయకులను, సీనియర్లను కూడా గౌరవించే సంప్రదాయం ఆ పార్టీలో లేదా అని అడుగుతున్నాను. ఇదేం పద్ధతండీ. సభాపతి గారు గీతారెడ్డి గారికి మాట్లాడటానికి అవకాశమిచ్చారు. వారి పార్టీలోని సీనియర్‌సభ్యులు మాట్లాడుతుంటే కొత్త సభ్యుడు కూర్చునే పద్ధతి కూడా ఉండదా?

మిస్టర్ స్పీకర్:– గీతారెడ్డి గారూ మీరు మాట్లాడండి. సంపత్ గారు మాట్లాడిన తరువాత ముఖ్యమంత్రి గారు రిప్లై చెప్పిన తరువాత మళ్లీ మాట్లాడే అవకాశం వారికి ఉంటుంది.

డా. జె. గీతః– అధ్యక్షా, సంపత్ కుమార్ గారిని మాట్లాడనివ్వండి. ఆయన కొత్త శాసనసభ్యుడు కాబట్టి మాట్లాడే అవకాశమివ్వండి. అతని తరపున నేను కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– గీతారెడ్డి గారూ మీరు మాట్లాడకుంటే నేను వేరే క్వశ్చన్‌ను టేకప్ చేయాల్సి ఉంటుంది.

డా. జె. గీతః– అధ్యక్షా, నా స్పీచ్ తరువాతనైనా సంపత్ కుమార్ గారికి అవకాశమివ్వండి. ఈ సబ్జెక్టు చాలా ముఖ్యమైనది కాబట్టే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈరోజు సభలో ఉండి ఎన్.సి, ఎస్.టిల అంశానికి సంబంధించి స్పందించడం జరుగుతున్నది. సంపత్ కుమార్ గారు మా జూనియర్ శాసనసభ్యుడు. అతనికి ఒక్క నిమిషం మాట్లాడే అవకాశమివ్వండి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః- అధ్యక్షా, సంపత్ కుమార్ గారిని ఒక్క నిమిషం కాకపోతే నాలుగు నిమిషాలు మాట్లాడమనండి. కాంగ్రెస్ పార్టీ పంచాయతీలు కూడా మేమే తీర్చాలా? గౌరవసభ్యులు జీవన్‌రెడ్డి గారు కూడా సభలో ఉన్నారు. విషయానికి ప్రాధాన్యత ఉన్నది. సంపత్ కుమార్ గారు మళ్లీ మాట్లాడాలంటే మళ్లీ మైకు తీసుకోవచ్చు. అందులో ఇబ్బందేమీ లేదు. గీతారెడ్డిగారు కూడా సిగ్నేటరీగా ఉన్నారు. అంత ఆత్రుత అవసరం లేదు. We are ready to hear you and we are ready to answer you. అనవసరంగా సభా సమయం వృథా అవుతున్నది.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్ః- అధ్యక్షా, ఇంత ఒత్తిడిలో నా ఆవేదన చెప్పే పరిస్థితి కూడా లేదు. కానీ ఇదే ఒత్తిడి, ఇదే ఫ్రస్ట్రేషన్ మా సమాజం మీద, మా జాతి మీద బయట జరుగుతున్నది. కాబట్టి ముఖ్యమంత్రి గారి సమక్షంలో చెబితేనైనా మాకు న్యాయం జరుగుతుందని ప్రయత్నం చేస్తున్నాను. ఒక సంఘటనను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొస్తాను. నేనే దానికి ప్రత్యక్ష సాక్షిని. ఈ తెలంగాణ రాష్ట్రం రావడానికి ఆరోజు పార్లమెంటులో బిల్లు టేకప్ చేసిన స్పీకర్ మీరాకుమార్ గారి సమక్షంలో జరిగిన ఒక సంఘటనను సభ దృష్టికి తీసుకొస్తాను. కనీసం ఈ సభ సాక్షిగానైనా ముఖ్యమంత్రిగారు దయ తలుస్తారని భావిస్తున్నాను. దానయ్య గారి భార్య వజ్రవాణి ఏడుస్తూ మాదిగోల్లమైనంత మాత్రాన మేం మనుషులం కాదా అని నా తల్లి, నా చెల్లి అడుగుతున్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో అనేక మంది తల్లులు, చెల్లెళ్లు ఆ రకంగా ఆర్తనాదాలతో ఉంటే ..... (ఈ దశలో మైక్ కట్ అయింది)

డా.జె. గీతః- అధ్యక్షా, ఈ సబ్జెక్టుకు ఎంత ప్రాధాన్యత ఉన్నదనేది ఈరోజు ముఖ్యమంత్రి గారు సభలో ఉండడాన్ని చూసే మనకు అర్థమవుతున్నది. వారు కూడా మాట్లాడటం జరిగింది, చాలా సంతోషం. నేను వారికొక రిలేటెడ్ ఇష్యూని చెప్పదల్చుకున్నాను. మా అమ్మగారు జె.ఈశ్వరీబాయి చాలా పేరు గాంచిన దళిత నాయకురాలు, తెలంగాణ పోరాటయోధురాలు కూడా. వారి సెంటినరీ సెలబ్రేషన్స్‌ను జరిపిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పినందుకు వారికి సభాముఖంగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సంస్కారం, సంస్కృతి ఉన్న పార్టీ మాది.

11.10 ఉ. **డా. జె.గీతః–** మొన్న ఒక మంత్రి గారు మమ్మల్ని మీది *** అని మాట్లాడారు. ఈ అవకాశం తీసుకుని, మాకు సంస్కృతి ఉందని చెబుతూ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. Sir, this has to go on records.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః– అధ్యక్షా, **అబద్ధం**అని మేము అనని విషయాన్ని అన్నట్లుగా గీతారెడ్డి గారు ఆపాదించారు. ఆ మాటలు రికార్డ్‌లోకి వెళ్లాయి. కావున, వారైన విత్‌డ్రా చేసుకోవాలి లేదా తమరైనా తొలగించాలి.

డా. జె. గీతః– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మీరు ఆరోజు సభలో లేరు. ఆరోజు ఉన్నటువంటి ఆర్థికమంత్రి గారు ఆ విషయం అన్నారు. మీరు రికార్డులు తెప్పించుకుని ఆ విషయాన్ని చూడండి. నేను అనవసరంగా మాట్లాడే వ్యక్తిని కానే కాదు.

MR.SPEAKER:- I will look in to it.

Dr.J.Geethaः– Sir, I do not enter into unnecessary controversies. ఇంతకు ముందు సభ్యులు సంపత్ గారు చెప్పిన విధంగానే అధికారుల వల్ల అలక్ష్యం, నిర్లక్ష్యం జరుగుతోంది. అణగారిన వర్గాలకు మంచి చేయాలని మీరు లక్ష్యం పెట్టుకున్నప్పటికీ క్రింది స్థాయిలో ఆ విధంగా జరగడం లేదు. దాదాపు 31 జిల్లాల్లో 10 జిల్లాల్లో సబ్సిడీలు ఇవ్వడం లేదు. 321 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించుకుని కేవలం 111 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేయగా 200 కోట్ల రూపాయలు

*** Expunged as ordered by the Chair.

ఖర్చు చేయకపోవడం వల్ల రిటర్న్ అయ్యాయి, నిరుపయోగం అయ్యాయి. రుణాల కోసం 26 వేల మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోగా కేవలం 9 వేల మందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు, 17 వేల మంది చిన్న, చిన్న పనులు చేసుకునే వారికి ఉపాధి దొరకలేదు. వారికి ప్రభుత్వోద్యోగాలు కూడా దొరకవు. లక్ష నుంచి ఐదు లక్షల రూపాయలు రుణం ఇస్తే, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటామని వారు ప్రభుత్వానికి దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం అధికారులపై మానిటరింగ్ చేయాలి. మేము సబ్‌ప్లాన్ యాక్టు తీసుకువచ్చిన తరువాత దానిలో to be brought forward అని మార్పును తీసుకువచ్చిన విధంగా బ్రాట్ ఫార్వర్డ్ అవుతుందని ఆశిస్తున్నాము. కానీ, దానిలోని పెనాల్టీ క్లాజ్‌ని పని చేయని అధికారులపై వాడుతున్నారా లేదా? మీరెందుకు అధికారులపట్ల అలక్ష్యంగా వ్యవహరిస్తున్నారు? వారిపై చర్యలెందుకు తీసుకోలేదు, తప్పకుండా వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. 31 జిల్లాలు ఏర్పడిన సందర్భంలో ఎఎస్‌డబ్ల్యూఒ, వార్డెన్‌లని, సోషల్ వెల్ఫేర్, ఫైనాన్స్ కోఆపరేషన్ డిపార్టుమెంట్ కలిపేసినందున అవగాహన లేని వ్యక్తులను అధికారులుగా నియమిస్తున్నారు. కావున, వారికి సరైన ట్రైనింగ్ అందించాలని కోరుతున్నాను. అధికారులు తప్పు చేయకపోతే మా ఫండ్స్ మాకు చేరుతాయి. మా లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది. ఈ రోజు మా లబ్ధిదారులకు న్యాయం జరగలేదు. మేము అణగారిన వర్గాల వాళ్లం. ఆనాడు డా.బి.ఆర్.అంబేద్కర్ గారు మా కోసం చాలా పోరాడారు.

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ కంక్లూడ్.

డా. జె. గీత:– అధ్యక్షా, ఈ అంశమై లఘు చర్చను కోరాము. మా గురించి వచ్చిన ప్రశ్న మూడు సార్లు పోస్ట్‌పోన్ అయింది. బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని గుర్తు చేసుకోకుండా ఈ విషయాన్ని మేము మాట్లాడలేము. అంటరానితనంతో కొట్టుమిట్టాడిన మా జాతికి దైవికంగా, జాతి రత్నంగా ఆయన మా జాతిలో పుట్టారు. ఆయన మా జాతిలో పుట్టినందునే పాపులేషన్ పర్సంటేజ్‌కు అనుగుణంగా మాకు రిజర్వేషన్స్ వచ్చాయనే విషయాన్ని మేము మరిచిపోలేము. ఆనాటి నుండి ఈ ప్రభుత్వం వరకు కూడా మా నిధులు మాకు ఖర్చు పెట్టడం లేదు. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా మా నిధుల్లో గరిష్టంగా 39 శాతం వరకే ఖర్చు చేస్తున్నారు. 26వేల కోట్ల రూపాయలు ఇంతవరకు నిరుపయోగంగా ఉన్నాయంటే, ఆ నిధులు మళ్లించబడ్డాయా, వేరే శాఖలకు వెళ్లాయా అని ప్రశ్నిస్తున్నాను. ఈ విషయంలో నాకు సమాధానం కావాలి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:– అధ్యక్షా, శ్రీమతి గీతారెడ్డి గారు చెబుతున్నారు. రూ.26,000 కోట్లు ఎవరు మళ్లించారు, మేము మళ్లించామా? ఇది అసంగతమైన విషయం. ఈ ప్రభుత్వం ఎస్‌సి బిల్లు తెచ్చిన తరువాత పెట్టిన ఖర్చు వివరాల గురించి నేను స్పష్టంగా సభకు మనవి చేయడం జరిగింది. ఈ విషయాలకు సంబంధించిన వివరాలు గల పెన్‌డ్రైవ్‌లను సభ్యులకు అందించడం జరిగింది. ఏ ఏ స్కీములో ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారనే వివరాలను మీకు ఇవ్వడం జరిగింది. 26,000 కోట్ల రూపాయలు మళ్లించారనే స్వీపింగ్ రిమార్క్స్ చేస్తే మేము మళ్లించినట్లుగా రికార్డుల్లోకి పోతుంది కదా. ఆ తరువాత పది జిల్లాల్లో ఖర్చు పెట్టలేదని అన్నారు. ఆ పది జిల్లాల పేర్లు చెప్పాలి కదా. స్వీపింగ్ రిమార్క్స్ కాదు. సారీ, You have to be specific in your question. స్పెసిఫిక్‌గా ఏ జిల్లాల్లో ఖర్చు పెట్టలేదనే విషయాన్ని చెప్పండి. అనుభవం లేని, పనికిమాలిన అధికారులను పెట్టారని ఉపన్యాసమిస్తుంటే విని ఆ అధికారులు నర్వస్ కావాలా, 31 జిల్లాల్లోని అధికారులు అసమర్థులా? ఏదైనా ఒక జిల్లాలో గౌరవ సభ్యుల దృష్టికి వస్తే స్పెసిఫిక్‌గా చెప్పాలి. కానీ, పని చేసే అధికారులందరిపై రిమార్క్స్ చేస్తే ఎలా? 26 వేల కోట్ల రూపాయలు మళ్లించారని అన్నారు. ఎవరు మళ్లించారు, మేము మళ్లించామా, ఎక్కడ మళ్లించారు, ఏ పద్దు, ఏ లెక్కా అనేది కూడా చెప్పాలి కదా. This is not the place or this is not the forum for making sweeping remarks. This is the Question Hour. The Hon'ble Member has to be specific.

డా. జె. గీత:– అధ్యక్షా, మూడు సంవత్సరాల గురించి చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– గీతా రెడ్డి గారూ, స్పెసిఫిక్ ఏ జిల్లాలో ఖర్చు చేయలేదనే విషయాన్ని లేదా ఏ అధికారులు సరిగ్గా పని చేయలేదని చెబితే రిప్లై చెప్పడం కాని, సరిచేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి గారు చెప్పారు కదా.

డా. జె. గీత:– అధ్యక్షా, నేను అధికారులను డీమోరలైజ్ చేయడం లేదు. కొత్తగా వార్డెన్స్‌ని, ఎఎస్‌డబ్ల్యూఒలను నియమించిన సందర్భంలో ఇలాంటివి జరుగుతాయి. ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో తప్పు పట్టాల్సిన అవసరం లేదు. ఎక్కడైన అవసరం ఉంటే ప్లీజ్, కరెక్టిట్. కరెక్షన్ కోర్స్ తీసుకుంటే ఇవన్నీ కావని చెబుతున్నాను. నాకు తెలిసిన సమాచారం మేరకు మహబూబ్‌నగర్, జోగులాంబ–గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి–భువనగిరి, మేడ్చల్, మహబూబాబాద్, జనగామా జిల్లాల్లో జీరో ఖర్చు. మాకు ఉన్న సమాచారం మేరకు తెలియజేసిన విషయాలను మీరు చెక్ చేసుకోండి. At the top level you are doing good work. But, we are not upto the mark in implementation. ఇంత కాలంగా మా నిధులు మాకు రావా సార్? అణగారిన వర్గాల కోసం 2014–15వ

సంవత్సరంలో 35.92 శాతం, 2015–16వ సంవత్సరంలో 46.65 శాతం, 2016–17వ సంవత్సరంలో 24.60 శాతం, 2017–18వ సంవత్సరంలో ఇప్పటి వరకు ఖర్చు వివరాలు సిఎమ్ గారిచ్చిన పెన్‌డ్రైవ్‌లోని వివరాలను చూస్తే అర్థమౌతుంది. There may be addition on that. మాకు ఉన్న సమాచారం మేరకు 34 శాతమే ఖర్చైందని తెలుస్తోంది. మూడున్నర కోట్ల జనాభాలో 14 లక్షల కుటుంబాలు, 54 లక్షల మంది ఉన్నాము. మేము ఇంకా నిరక్ష్యరాస్యులుగా, పేదరికంలో చాలా మంది ఉన్నాము. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నందున వారి ముందు ఈ అంశాలు ఉంచుతున్నాను. క్రిటిసిజమ్ కోసం కాకుండా, ముఖ్యమంత్రి గారు సభలో ఉంటే సమస్యలు పరిష్కారమౌతాయనే మంచి ఆలోచనతో ఈ విషయాలను ముఖ్యమంత్రి గారి ముందు ఉంచుతున్నాను. 14 లక్షల కుటుంబాలకు గాను, 4,477 లబ్ధిదారులకే భూమి కొనుగోలు పథకంలో లబ్ధి చేశారు. The extent of land is only 11,711 acres of land and the amount spent is Rupees fifty lakhs and one hundred twenty five. ఇవన్నీ ఉంటే మాకెప్పుడు మోక్షం, మేమేప్పుడు అభివృద్ధి అవుతాము. సమసమాజం ఎప్పుడు ఏర్పడుతుందని అడుగుతున్నాను. బ్యాంక్ లింక్డ్ ఎకనామిక్ సపోర్ట్ చాలా అవసరము. వాళ్లు చాలా చిన్నవాళ్లు. 26,731 మందికి ఇవ్వాలని ఫిజికల్ టార్గెట్ పెట్టుకోగా 17,337 మందికి మాత్రమే శాంక్షన్ చేసి, 4,172 మాత్రమే రిలీజ్ చేయగా, దాదాపు 17 వేల మంది నిరాశ్రయులౌతున్నారు. వీరికెలాంటి భృతి లేదు. దీనిలో చదువు కున్న వారు మరియు చదువుకోని వారు కూడా ఉన్నందున వీరందరిని ఏవిధంగా ఆదుకుంటారని ముఖ్యమంత్రిగారిని మానవత్వంతో అడుగుతున్నాను. నా దగ్గర కూడా లెక్కలు అన్ని ఉన్నాయి. మేము ఎదగలేకపోతున్నాము. మాకు తప్పకుండా మీరు అవకాశాలు సృష్టించాలి. మా డబ్బులు బ్రాట్ ఫార్వర్డ్ అని చెప్పినప్పటికి, నిరుపయోగంగా ఉండకుండా

(మైక్ కట్ చేయబడింది)

11.20 ఉ. | శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, గీతారెడ్డి గారు చెప్పిన విషయంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. వారు చెప్పిన మొత్తం విషయం కాదు, ఒక్క విషయంతో ఏకీభవిస్తున్నాను. దళితుల్లో అతి ఎక్కువ పేదరికం ఉంది, సత్వరం దళిత పేదరిక నిర్మూలన కావాల్సి ఉందని వాళ్లు కోరుకుంటున్న విషయం వందకు వంద శాతం కరెక్ట్, దానిలో అనుమానం లేదు. వాటిని గుర్తించే మేము పటిష్టమైన బిల్లు తీసుకొచ్చాము. వాటిని గుర్తించే వారికి జరగాల్సిన ఖర్చు ప్రభుత్వం పెడుతోంది. గీతా రెడ్డి గారు ఇంతకు ముందు చెప్పిన లెక్క ఒక్క ఎస్సీలకు సంబంధించింది మాత్రమే. ఎస్సీ కార్పొరేషన్ ఒక్కటే ఉండదు, దళితుల్లో చాలా విభాగాలు ఉంటాయి, అనేక విభాగాలు కూడా ఖర్చు చేస్తాయి. ఎస్సీ కార్పొరేషన్ గురించి మాత్రమే ఒకట్రెండు జిల్లాల లెక్కలు వారు చెప్పారు. ఆ ఫిగర్ కరెక్టే. We are not disputing. ఎస్సీ కార్పొరేషన్లు ఉన్న జిల్లాలు ఒకట్రెండు ఉన్నాయి. We are not disputing with that. కానీ, భారత దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఎస్సీల పేదరికం గుర్తించాము కాబట్టే, అంబేద్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్పుల పేరిట రూ.20లక్షలు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. భారత దేశంలోని ఏ రాష్ట్రం కూడా ఇవ్వదు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. వారు కూడా ఈ విధంగా ఇవ్వలేదు, భారత దేశం మొత్తంలో neither the BJP Rule nor the Congress Rule. కమ్యూనిస్ట్ పార్టీ అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంలో కూడా లేదు. పేదరికాన్ని మేము గుర్తించ బట్టే రూ.20లక్షలు ఇచ్చాము. వంద శాతం సబ్సిడి మీద దళితుల కోసం స్కీములు అమలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. మైక్రో ఇరిగేషన్ కావచ్చు ఇంకా చాలా విషయాలు ఉన్నాయి. దళితులను పారిశ్రామిక వేత్తలుగా మార్చాలని టి.ఎస్.ప్రైడ్ అను ప్రోగ్రామును మొదలు పెట్టి, కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతున్నాము. ఆ వివరాలన్నీ మీకు ఇచ్చిన పెన్ డ్రైవ్‌లో ఉన్నాయి. ఆ విధంగా టి.ఎస్.ప్రైడ్ అనే ప్రోగ్రాముకు రూపకల్పన చేసి, దళితులను పారిశ్రామికవేత్తలను చేయాలని, బి.ఇ. పూర్తి చేసిన కొన్ని వందల మంది విద్యార్థులను సెలక్ట్ చేసి, నాక్‌లో ట్రెయినింగ్ ఇప్పించి, వారి గురించి కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను.

శ్రీమతి గీతా రెడ్డి గారు చెప్పిన విషయంతో నేను ఏకీభవిస్తానని చెప్పాను. అందులో వంద శాతం అనుమానం లేదు. మనమందరం ఆ దిశలో, చిత్తశుద్ధితో కృషిచేయాల్సిందే. దళితుల్లో ఎక్కువ మంది పేదరికంలో ఉన్న మాట వాస్తవం. స్వతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి ఎంత అభివృద్ధి జరగాలో అంత అభివృద్ధి జరగలేదన్న మాట వాస్తవం. నిధులు మళ్లింపబడ్డ మాట కూడా వాస్తవమే. కాని, అది కాంగ్రెస్ హయాంలో గాని మా హయాంలో కాదు. బిల్లు తెచ్చిన తరువాత, ఈ శాసన సభ ఏర్పడిన తరువాత ఒక్క రూపాయి కూడా డైవర్ట్ కాకపోగా అదనంగా డబ్బులు ఖర్చు పెట్టాము. దానిని ప్రూవ్ చేయడానికి మీకు పెన్ డ్రైవ్ ఇచ్చాము. మీకు ఇచ్చిన పెన్ డ్రైవ్‌లో కొన్ని వేల పేజీలతో కూడిన వివరాలు ఉన్నాయి. జిల్లా, మండలం, మనిషి పేరు ఈ విధంగా వందకు వంద శాతం వివరాలు అందులో ఉన్నాయి. ఇంతకు ముందు బి.సి.ల విషయంలో చెప్పినట్లుగానే, దళితుల, గిరిజనుల అభివృద్ధి విషయంలో వందకు వంద శాతం ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ విషయంలో చర్చ జరగాలనే

ఆసక్తి మాకు కూడా సంపూర్ణంగా ఉంది. వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉన్నందున తమరితో ప్రత్యేకంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. శాసన సభ 50 రోజులు నడపాలని అనుకున్నాము. కాంగ్రెస్ మిత్రులు, మా పార్టీలో ఉన్న దళిత ఎమ్.పి.,లు ఎమ్.ఎల్.ఎ.లు కూడా అడిగారు. ఈ విషయాలన్నీ త్రెడ్‌బేర్‌గా తేలాల్సిన అవసరం ఉంది. ఒకసారి మీరు నిర్ణయం చేయండి. ఎస్సీ, ఎస్టీ పద్దు మీద ఒక రెండు రోజులు పూర్తి స్థాయిలో చర్చ జరగడానికి తమరు అనుమతి ఇవ్వండి. ఇదే శాసనసభ సమావేశాలను కంటిన్యూ చేసుకుని చర్చ చేసి లెక్కలను తేలుద్దాము. We are interested. We are sincere. We are not afraid. ఖర్చుల వివరాలు చెప్పాలంటే చాలా ఉన్నాయి. కానీ, అవన్నీ చెప్పదలచుకోలేదు. ఎందుకంటే మమ్మల్ని అంటారా అని అంటారు. తెలంగాణ రాక ముందు అనేక పద్దుల్లో దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.2651కోట్లు. ఈ మూడున్నరేళ్లలో మేము పెట్టిన ఖర్చు రూ.6713కోట్లు. ఈ ఫిగర్స్ మా వద్ద కూడా ఉన్నాయి. మరి ఎవరు డైవర్ట్ చేశారు, ఎవరు ఖర్చు పెట్టలేదు, మేము కూడా అన్ని చరిత్రలు చెప్పాలి. గత ప్రభుత్వాల చరిత్ర, ఇప్పటి చరిత్ర కూడా చెప్పాల్సిన అవసరం ఉంటుంది. ప్రశ్నా సమయంలో చెప్పాలంటే సమయం సరిపోదు. ఈ సబ్జెక్టుకు న్యాయం జరగాలంటే సభలో ఉన్న వారి అందరి పక్షాన నేనే అందరినీ కోరుతున్నాను. ఇదే శాసన సభ సమావేశాలను పొడిగిస్తూ రెండు రోజుల సమయం ఇవ్వండి. ఈ రెండు రోజులు మరే అంశాలు లేకుండా పూర్తిగా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధిపైనే మాట్లాడదాము. అప్పుడు అన్ని విషయాలు బయటకు వస్తాయి.

గౌరవ సభ్యులు సంపత్‌గారు గాని, గీత రెడ్డి గారు గాని పాయింటౌట్ చేసిన పద్ధతిలో అక్కడక్కడ ఎక్కడైనా అలసత్వం జరిగిన మాట వాస్తవమైతే, సరిదిద్దుకోవడానికి మాకు కూడా అవకాశం వస్తుంది. ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ మీద Threadbare discussion జరగాలి, దయ చేసి తమరు (స్పీకర్ గారిని ఉద్దేశించి) రెండు రోజులు సభను నిర్వహించండి. 28, 29, 30 తేదీల్లో అమెరికా నుండి బృందం రావడం, ప్రధాన మంత్రి గారు రావడం, మెట్రో రైలు ప్రారంభం కావడం, పంచాయతి రాజ్ చట్టం కూడా పాస్ చేయాల్సిన అవసరం ఉంది కనుక, ఒకవేళ హౌస్ అడ్జర్న్ చేసినా, ప్రొరోగ్‌చేయకండి. With full commitment I am making this statement. ఈ రాష్ట్రంలో ఉన్న లెక్కల ప్రకారం 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీ.సి. మైనారిటి జనాభానే ఉంది. అందులో అనుమానం లేదు. భారత దేశంలో ఎక్కడా జరగని వెల్ఫేర్ తెలంగాణ రాష్ట్రంలో మేము చేస్తున్నాము. అందుకే ఓపెన్ మైండ్‌తో సభా నాయకునిగా, రాష్ట్రముఖ్యమంత్రిగా లక్ష్మణ్ గారు అడిగితే, తమరి సమక్షంలోనే పెట్టమని నేను చెప్పడం జరిగింది. మేము ఏ విషయంలోనైనా పారదర్శకంగా ఉండదలచుకున్నాము, తప్ప పారిపోయే రకంగా మేము లేము. హరితహారం లెక్కలు అడిగారు. గౌరవ శాసన సభ్యుల పరిశీలనకు ఈరోజు మేము వాటిని టేబుల్ మీద పెట్టాము. వాటిని చూసి, పరిశీలన చేసుకోమనండి. We are for it and we are for the audit. We are for the scrutiny by the Hon'ble Members. We are for the scrutiny by this august House. కాబట్టి, గడువు లోగా పంచాయతి రాజ్ ఎన్నికలు జరపాలి. దానికోసం హౌస్‌ను ప్రొరోగ్ చేయకుండా పెడదాము. 28, 29, 30 తేదీల్లో అమెరికా నుండి బృందం రావడం, ప్రధాన మంత్రి గారు రావడం, మెట్రో రైలు ప్రారంభం వంటి విషయాలకు ఇబ్బంది రాకుండా తమరు తేదీని నిర్ణయించండి two full days రాత్రింబవళ్లు కూర్చుని ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధిపై చర్చ జరుపుదాము, 3వతేది నాడు బి.సి.వెల్ఫేర్ మీద చర్చను కూడా పెట్టండి threadbareగా ఆ విషయాలను కూడా చర్చిద్దాము. మంచి ఏమిటో, చెడ్డ ఏమిటో, ఎవరి ఆచరణ విధానం ఏమిటో, మేము కూడా పూర్తి స్థాయి లెక్కలతో వస్తాము. ముందుగానే గౌరవసభ్యులకు వివరంగా సర్క్యులేట్ చేస్తాము. వారు చదువుకుని రావచ్చు, అన్ని విషయాలపై సానుకూలంగా చర్చ చేసి, నిర్ణయాలు కూడా తీసుకుందాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు టి.జీవన్ రెడ్డి గారు మాట్లాడేందుకు అవకాశం అడిగారు.)

మిస్టర్ స్పీకర్:– ఈ విషయంలో రెండు రోజుల చర్చకు ముఖ్యమంత్రి గారు సిద్ధమైన తరువాత కూడా మీరు అవకాశం అడుగుతున్నారు.

శ్రీ టి. జీవన్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ ప్రగతి పద్దుకు చట్టం రూపొందించిన తదుపరి (2017–18 సంవత్సరానికిసంబంధించిన) ఖర్చును గురించి చెప్పడానికి ముఖ్యమంత్రి గారు పెన్ డ్రైవ్ ఇచ్చారని నేను భావిస్తున్నాను. వాస్తవంగా ఈ ప్రగతి పద్దు కన్నా ముందే, ఆనాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో దళితుల జనాభా ప్రాతిపదికన, వారికి చెందాల్సిన హక్కును వారికి కల్పించాలనే భావనతో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ రూపొందించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రవిభజన తరువాత దళితుల జనాభాకు అనుగుణంగా, వాళ్లకు కేటాయించిన నిధుల్లో, ప్రభుత్వం ఖర్చు చేసింది ఎంత అనేది సభ దృష్టికి తీసుకువస్తున్నాను. 2014–15 సంవత్సరానికి సంబంధించి . . .

శ్రీ కె. చంద్రశేఖర్ రావు :– అధ్యక్షా, నేను స్పష్టంగా చెప్పాను, మరల వారు ఆ విధంగానే చేస్తున్నారు. Yes. The issue is దళితులకు న్యాయం జరగాలని 45 నుండి 50 సంవత్సరాల పరిపాలన తరువాత, టర్మ్ ముగిసే చివరి సంవత్సరంలో వారు బిల్లు తీసుకువచ్చారు. కానీ, దానికి ఒక రూలు

రూపొందించలేదు, రూలు ఇష్యూ చేయలేదు. అది కూడా చరిత్రే కదా. No rules. No Rupee. బిల్లు తెచ్చామంటే తెచ్చాము. రూల్స్ తేలేదు, రూపాయి ఇవ్వలేదు. మీరు బిల్లు తెచ్చిన తరువాతే ఎన్నికలు వచ్చాయి. దాని మీద పబ్లిక్ నుంచి తీర్పు వచ్చింది కదా, ఎందుకివన్నీ? This Government is very sincere for the development of the Daliths, Tribals, B.Cs and Minorities in the State. I am openly offering to the Hon'ble Opposition Members that I am open for two days' debate in this august House. Then, what else, Sir. Mr. Jeevan Reddy can make one hour speech. He can have one hour opportunity to put forward his points. When the Government is offering for two days' discussion then, where is the other point? ఇదొక్కటేఇష్యూ వుందా, వేరే ఏమి లేవా, సభలో మాట్లాడేందుకు ప్రశ్నలు ఉన్నాయి, స్టేట్‌మెంట్స్ వున్నాయి. అదే రిపీట్ చేస్తూ, అదే కథ చెబుతుంటే ఎలా?

11.30 ఉ. SRI T. JEEVAN REDDY:- We are not repeating.

SRI K. CHANDRASEKHAR RAO:- You are repeating. That is the reason why, I am intervening, Mr. Jeevan Reddy.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ సైలెన్స్.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, శాసనసభలో నేను ముప్పై సంవత్సరాల నుంచి వున్నాను. చర్చలకు ఒక సరళి, పద్ధతి వుంటుంది, మీరు చెప్పిందే నడవాలంటే ఎలా? ఓపెన్ డిబేట్‌లో రెండు రోజులు చర్చిద్దామన్న తరువాత, ఇప్పుడు చర్చ దేనికో నాకు అర్థం కాదు.

శ్రీ టి.జీవన్ రెడ్డి:- అధ్యక్షా, మీరు మాట్లాడిన దానికి సంబంధించి చెప్పాలి కదా, మూడు సంవత్సరాల కాలంలో మీరు చేసిన ఘనకార్యాల గురించి చెబుతాను.

(కొంతమంది టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కె.చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, ముడు సంవత్సరాల్లో మీరు చేసిన ఘనకార్యం కానీ, బిల్లు తెచ్చిన తరువాత మా ఘనకార్యం కానీ, అంతకు ముందు 50 సంవత్సరాల ముందు మీ ఘనకార్యం కానీ, మొత్తం విషయాలను చర్చిద్దాము. ముందు జరగబోయే రెండు రోజుల సమావేశాల్లో చర్చ చేసేప్పుడు చెప్పవచ్చు కదా? ఎందుకు అంత ఆత్రుత? బడ్జెట్ సమావేశాల్లో చర్చిద్దామని చెప్పడం లేదు కదా, మేము పారిపోవడం లేదు కదా, ఇవే శాసనసభ సమావేశాల్లో అని చెబుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి:- అధ్యక్షా, మీరు మాట్లాడినదంతా సభ నుండి ప్రజల వద్దకు బయటికి పోయింది. మేము మాట్లాడాలి కదా?

(కొంతమంది టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కె.చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, మీ సభ్యులు మాట్లాడిన విషయాలు పోలేదా అని అడుగుతున్నాను. వారు, మేము మాట్లాడింది బయటికి పోయింది. వారు చెప్పిన లెక్కలు, మేము చెప్పిన లెక్కలు బయటికి పోయాయి. గీతా రెడ్డి గారు మాట్లాడితే నేను చెప్పాను. As far as the poverty among the Dalits is concerned, I totally agree with her. ఓపెన్‌గా చెప్పాము. దాని దరిమిల తమరిని, స్పీకర్ గారిని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను, సభను ప్రొరోగ్ చేయకుండా, రెండు రోజులు డిబేట్ కోసం పెట్టమని చెప్పాము. దీనికంటే ప్రభుత్వం ఇంకేమి ఆఫర్ చేస్తుంది. స్పీకర్ గారు బిజినెస్ జరపండి, మీకు (కాంగ్రెస్ పార్టీ) ఇది పద్ధతి కాదు.

MR. SPEAKER:- Now, question hour is over. The remaining questions are postponed.

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం – 1)

HANDLOOM CO-OPERATIVE SOCIETIES

1--

2878-Q.- Sri V. Srinivas Goud:- Will the Minister for Industries, Handlooms and Textiles be pleased to state:

(a) the number of Handloom Co-operative Societies existing in the State; the number of such societies working at present;

(b) the steps being taken to strengthen the said societies?

1--

2878-A.- (a) There are 336 Handloom Co-operative Societies existing in the State, Out of which 233 societies are working at present.

(b) Following Programmes / Schemes are implemented to strengthen the societies.

(a) Pavalavaddi Scheme.

(b) Cash Credit.

(c) Organisation of New Weavers Co-op. Societies/Revival of Dormant Weavers Co-op. Societies and sanction of equity participation.

(d) Conduct of Exhibitions to Promote the Handlooms.

(e) 50% Price Subsidy on Hank Yarn, Dyes & Chemicals (40% by State Government + 10% Government of India)

(f) Thrift Fund Scheme (Nethannaku Cheyutha)

LIVELIHOOD TO NAYEE BRAHMINS

2--

2862-Q.- Sri V. Srinivas Goud:- Will the Minister for Forest and Backward Classes Welfare be pleased to state:

(a) whether there are any proposals to allot Nadhaswaram work in temples to Nayee Brahmins only;

(b) if so, the time by which the said proposals will be implemented?

2--

2862-A.- (a) No Sir.

(b) Does not arise.

SUBSIDIZED MACHINERY TO DARJIS

3--

2882-Q.- Sri V. Srinivas Goud:- Will the Minister for Industries and Commerce be pleased to state:

(a) whether the Government is providing any subsidy for purchase of machanized cloth stitching machines to tailors;

(b) if so, the details thereof?

3--

2882-A.- (a) No Sir. Industries Department is not operating any special scheme to Darjis. However, they can avail benefits under existing self employment schemes.

(b) Does not arise.

EMPLOYEES WORKING IN T.S.P.S.C.

4--

2885-Q.- Sri V. Srinivas Goud:- Will the Chief Minister be pleased to state:

(a) the number of employees working in the recruitment processes in the Telangana Public Service Commission;

(b) the measures taken to reduce the work burden on them?

4--

2885-A.- (a) The total cadre strength of T.S.P.S.C. is 165 under various categories and in addition certain outsourcing staff were also sanctioned. At present 37 employees are working in recruitment process. However, based on the exigencies, services of other staff of T.S.P.S.C. are also being utilized for recruitment process from time to time.

(b) To reduce manual process in respect of certain posts, Information Technology (IT) interventions are being used in recruitment process such as online applications, use of OMR Sheets.

GOVERNMENT BUILDINGS FOR REGISTRATION OFFICES

5--

2906-Q.- Sri V. Srinivas Goud:- Will the Deputy Chief Minister (Revenue, Stamps and Registrations) be pleased to state:

(a) the number of Government buildings available for Sub-Registrar Offices; the details thereof;

(b) the number of Government buildings constructed in the previous year for the said purpose and the number of buildings to be constructed for which orders have been issued; and

(c) the stage at which the construction of the said buildings stands at present?

5--

2906-A.- (a) Twenty one (21). The details are as follows:

(1) Mancherial, (2) Sultanabad, (3) Jagityal, (4) Manthani, (5) Karimnagar, (6) Sathupalli, (7) Siddipet (Urban), (8) Siddipet (Rural), (9) Korutla, (10) Siricilla, (11) Armoor, (12) Yellareddy, (13) Domakonda, (14) Cherial, (15) Mahabubabad, (16) Warangal (Fort), (17)

Kalwakurthy, (18) Nagarkurnool, (19) Malkajgiri, (20) Nakirekal, (21) Mothkur.

(b) Six (6) buildings constructed in the previous year. Government have accorded administrative sanction for one hundred and nine (109) Sub- Registrar Offices.

(c) Twelve (12) buildings were completed and handed over to department, four (4) buildings are under construction and remaining are under tender process.

PREVENTION OF FOOD ADULTERATION

6--

2910-Q.- Sri V. Srinivas Goud:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) the number of Food Inspectors required in accordance with the population in the State to prevent the food adulteration;

(b) the number of Food Inspectors available now;

(c) whether there is any proposal to increase and fill up food inspector posts as per the State needs;

(d) if so, the steps taken in this regard?

6--

2910-A.- (a) There are no specific guidelines under FSS Act regarding norms for deployment of Food Inspector for implementation.

Implementation of the FSS Act has been entrusted to States/UTs in the Country.

(b) Presently available Inspectors are 13 [(7) Food Inspectors + (6) Gazetted Food Inspectors].

Sanctioned strength of Food Inspectors are 30, out of which number of Food Inspectors available now are 7 (seven). Number of sanctioned posts of Gazetted Food Inspectors are 10, out of which 6 (six) are working.

Before formation of Telangana State there were 20 (twenty) sanctioned posts of Food Inspectors. After formation of Telangana, the Government sanctioned 10 (ten) new posts of Food Inspectors and 13 (thirteen) additional posts for Food Analysis Lab.

Recruitment of newly sanctioned posts is under process through Telangana State Public Service Commission.

(c) Yes, Sir.

(d) Government judiciously worked out the initial requirement of Food Inspectors/Food Safety Officers posts which is 291. It is under consideration in consultation with Advisory Departments.

COMMODITIES UNDER G.S.T. IN THE STATE

7--

2919-Q.- Sri V. Srinivas Goud:- Will the Chief Minister be pleased to state:

(a) the commodities to which Goods and Service tax is applicable as well as not applicable in the State;

(b) the details thereof?

7--

2919-A.- (a) The Goods and Service tax is applicable to Goods and Services as per Section 9 of CGST/SGST Act, 2017.

(b) The GST Application is as follows:

1. As per Notification No. 2/2017 - State Tax (Rate) of G.O.Ms.No.110, Revenue (CT-II) Department, dt. 29-06-2017, 149 items are notified for the use of common man are exempted. Some of them are: Rice, Wheat, Rye, Barley, Oats, Maize, (unbranded), fish, meat, pooja samagri, printed Books, News papers, salt, bangles etc.

2. As per Notification No. 1/2017- State Tax (Rate) of G.O.Ms.No. 110, Revenue (CT-II) Department, dt. 29-06-2017, 263 items are kept under 5% (2.5% CGST + 2.5% SGST) in respect of goods specified in Schedule-I. Some of them

are: Vegetable oils, sunflower, groundnuts, cotton, fabric, Ayurvedic, Homoeopathic, Unani, medicaments, Fertilizers, etc.

3. 242 items are kept under 12% (6% CGST + 6% SGST) in respect of items specified in Schedule-II. Some of them are: Dates, figs, mixtures of nuts or dried fruits, tomatoes are prepared or preserved or otherwise, vegetables, fruits, nuts, and other parts of plants preserved by sugar, jams, fruit jellies, fruit juices, whether or not containing added sugar, Iodine, candles, papers, packing cases of wood, LED lamps, etc.

4. 453 items are kept under 18% (9% CGST+ 9% SGST) in respect of items specified in Schedule-III. Some of them are: Condensed milk, malt, pasta, Ice cream, articles of iron and steel, copper, zinc, electric motors, confectionery, Laboratory chemicals, etc.

5. 228 items are kept under 28% (14% CGST+ 14% SGST) in respect of items specified in Schedule-IV. Some of them are: Chewing gum, cocoa powder, pan masala, Unmanufactured tobacco, Cigars, perfumes, shaving cream, after-shave preparations, fireworks, prepared explosives, Anti-freezing preparations, articles of artificial fur, motor vehicles, fitness equipment, etc.

6. 3% (1.5% CGST + 1.5% SGST) in respect of items specified in Schedule-V. Bullion, Gold, Silver and precious stones, etc., items are in this Schedule.

7. 0.250% (0.125 CGST + 0.125% SGST) in respect of items specified in Schedule-VI. Some of the items in this Schedule are: Diamonds, non-industrial un-worked or simply sawn, cleaved or bruted, including unsorted diamonds, etc.

G.S.T. FOR OLD IRRIGATION PROJECTS

8--

2922-Q.- Sri V. Srinivas Goud:- Will the Minister for Irrigation be pleased to state:

(a) whether the Goods and Services Tax will applicable to old irrigation projects in the State;

(b) if so, the quantum of loss to be sustained from Goods and Services Tax; and

(c) the steps being taken in the regard?

8--

2922-A.- (a) Yes, Sir.

(b) The quantum of additional or otherwise payment would be arrived after exact determination of GST rates.

(c) The State Government had drawn the attention of the GOI in GST Council and other forum to keep GST rates on public projects in such a manner so as not to cause any additional burden on the states.

CATEGORY - WISE POPULATION AS PER COMPREHENSIVE SURVEY

9--

2935-Q.- Sri Ryaga Krishnaiah:- Will the Minister for Finance & Planning be pleased to state:

(a) the percentage of population of B.C., S.C., S.T., O.C. and Minorities separtely as per Comprehensive Survey in the State;

(b) if so, the district-wise and caste-wise percentage of families; and

(c) the sub-caste wise percentage of B.C. population in the State?

9--

2935 A.- (a) The Category-wise percentage of population as per Samagra Kutumba Survey (SKS) conducted on 19-08-2014 is, as follows :

BCs	-	51.09%,
SCs	-	17.48%
STs	-	9.88%
Others	-	21.55%
Minorities	-	14.57% (included among BCs, SCs, STs and Others)

b) & c) Available details are shown in the Annexure.

ANNEXURE

DISTRICT WISE COMMUNITY WISE HOUSEHOLDS (SAMAGRA KUTUMBA SURVEY)

S.No.	District	Total Households	BC		SC		ST		OC		Minority	
			Households	% of Total HH	Households	% of Total HH	Households	% of Total HH	Households	% of Total HH	Households	% of Total HH
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13
1	Adilabad	202954	76868	37.87	32299	15.91	64280	31.67	29507	14.54	26251	12.93
2	Komaram Bheem	147606	66541	45.08	24365	16.51	42131	28.54	14569	9.87	12732	8.63
3	Mancherial	250787	138458	55.21	64497	25.72	22590	9.01	25242	10.07	15686	6.25
4	Nirmal	224483	128064	57.05	37481	16.70	28063	12.50	30875	13.75	30354	13.52
5	Nizamabad	463398	258625	55.81	72194	15.58	33498	7.23	99081	21.38	87023	18.78
6	Jagtial	317981	212105	66.70	57006	17.93	9254	2.91	39616	12.46	23198	7.30
7	Peddapalli	248005	161069	64.95	52526	21.18	5806	2.34	28604	11.53	15120	6.10
8	Jayashankar	231136	119010	51.49	46447	20.10	42641	18.45	23038	9.97	8133	3.52
9	Bhadradri	325059	111148	34.19	49341	15.18	120775	37.15	43795	13.47	23185	7.13
10	Mahabubabad	251739	102427	40.69	35726	14.19	93068	36.97	20518	8.15	9951	3.95
11	Warangal Rural	232970	135275	58.07	42076	18.06	34412	14.77	21207	9.10	9461	4.06
12	Warangal Urban	330792	199342	60.26	65733	19.87	10449	3.16	55268	16.71	37980	11.48
13	Karimnagar	318562	189830	59.59	65468	20.55	4390	1.38	58874	18.48	27035	8.49
14	Rajanna	177893	111532	62.70	35463	19.94	7317	4.11	23581	13.26	7783	4.38
15	Kamareddy	277355	168961	60.92	47205	17.02	23961	8.64	37228	13.42	27859	10.04
16	Sangareddy	425968	236791	55.59	91152	21.40	26502	6.22	71523	16.79	72068	16.92
17	Medak	219492	137830	62.79	39590	18.04	21148	9.63	20924	9.53	15045	6.85
18	Siddipet	311183	195535	62.84	59473	19.11	8996	2.89	47179	15.16	17763	5.71
19	Jangaon	181878	105527	58.02	39323	21.62	19237	10.58	17791	9.78	7802	4.29
20	Yadadri	232516	142854	61.44	42418	18.24	13821	5.94	33423	14.37	10023	4.31
21	Medchal-Malkajgiri	769313	343326	44.63	108174	14.06	21434	2.79	296379	38.53	103293	13.43
22	Hyderabad	1049686	381014	36.30	123140	11.73	22392	2.13	523140	49.84	443691	42.27
23	Rangareddy	767273	339531	44.25	118514	15.45	42862	5.59	266366	34.72	107558	14.02
24	Vikarabad	248000	126640	51.06	54422	21.94	26502	10.69	40436	16.30	33331	13.44
25	Mahabubnagar	354959	215266	60.65	57313	16.15	32696	9.21	49684	14.00	39704	11.19
26	Nagulamba	144931	96105	66.31	28641	19.76	2551	1.76	17634	12.17	13813	9.53
27	Wanaparthy	134579	83303	61.90	22531	16.74	10385	7.72	18360	13.64	8355	6.21
28	Nagarkurnool	220672	113761	51.55	49192	22.29	28078	12.72	29641	13.43	13574	6.15
29	Nalgonda	509502	269444	52.88	95294	18.70	65890	12.93	78874	15.48	32615	6.40
30	Suryapet	358109	183250	51.17	70970	19.82	44967	12.56	58922	16.45	25307	7.07
31	Khammam	466848	203199	43.53	100128	21.45	65283	13.98	98238	21.04	38275	8.20
	STATE	**10395629**	**5352631**	**51.49**	**1828102**	**17.59**	**995379**	**9.57**	**2219517**	**21.35**	**1343968**	**12.93**

FEES REIMBURSEMENT TO B.C. STUDENTS ON PAR WITH THE MINORITY STUDENTS

10--

3051-Q.- Sri Ryaga Krishnaiah:- will the Minister for Forest & Backward Classes Welfare be pleased to state:

(a) whether it is a fact that the Government has sanctioned total fee to the minority students under Fee Reimbursement Scheme;

(b) whether the Government is contemplating to sanction total fee for the students belong to Backward Classes?

10--

3051 A.- (a) Yes Sir.

Vide G.O.Rt. No. 63 MW (Estt.I) Department, dt: 31-03-2016 orders have been issued sanctioning of Reimbursement of Tuition Fees (RTF) to all the eligible Minority Students in Professional Courses on par with SC/ST students with effect from the Academic year 2015-16.

(b) The matter is under examination.

IMPLEMENTATION OF G.O. No. 41

11--

2754.Q.- Sri Sunnam Rajaiah:- Will the Minister for Home, Labour & Employment be pleased to state:

(a) whether G.O. No. 41 relating to beedi workers is being implemented;

(b) if not, the reasons therefor;

(c) whether the said G.O. will be implemented atleast now?

11--

2754.A.- (a) No Sir.

(b) The Government had fixed wages vide G.O.Ms. No. 41, Labour, Employment, Training and Factories Department, Dt. 30-06-2011. The said orders were kept in abeyance vide G.O.Ms. No. 81, Labour, Employment, Training and Factories Department, Dt. 17-09-2012. However, the Manufacturing Associations and Joint Action Committee of all Trade Unions have reached amicable settlement and signed Memorandum of Understanding Dt. 01-12-2016 for payment of wages.

(c) Does not arise.

FREE TRAVELLING PASSES TO PHYSICALLY CHALLENGED IN METRO BUSES

12--

2755.Q.- Sri Sunnam Rajaiah:- Will the Minister for Transport be pleased to state:

(a) whether there is any proposal to issue free passes for disabled and dwarf persons to travel in metro buses;

(b) if not, the reasons therefor;

(c) whether the Government will issue said passes atleast now by considering issue of free passes to disabled persons as social responsibility?

12--

2755.-A.- (a) Yes Sir,

(b) Does not arise.

(c) Proposal is under examination.

EMPLOYMENT OPPORTUNITIES THROUGH T-PRIDE

13--

2803-Q.- Sri S.A. Sampath Kumar :- Will the Minister for Information Technology & Industries be pleased to state:

(a) whether it is a fact that assurance was given to provide employment opportunities to un-employed daliths through T-PRIDE in the State;

(b) if so, the number of such persons to whom employment opportunities are provided ;

(c) if not, the action taken in the matter ?

13--

2803-A- (a) Yes Sir, Industries and Commerce Department is implementing T-PRIDE Scheme vide G.O.Ms.No. 29,

Industries and Commerce (IP&INF) Department, Dt. 29-11-2014 providing various fiscal incentives to the SC/ST Entrepreneurs.

Also special Scheme with HMWSSB- 69 Jetting machines sanctioned an amount of Rs. 7.00 Crores subsidies.

80 B-Tech candidates were trained in National Academy of Construction (NAC), Madhapur, Hyderabad for which an amount of Rs. 68 Lakhs was sanctioned under SC/ST Development Programme.

(b) Under T-PRIDE Scheme 3468 Tribals and 2740 Dalits have been provided Self employment so far.

(c) Not applicable.

WELFARE OF PERSONS WORKING IN SMALL NEWS PAPERS AND MAGAZINES

14--

2869-Q.- Sri V. Srinivas Goud:- Will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal to issue accreditation cards and health cards to the persons belonging to small news papers and magazines;

(b) if so, the details thereof ?

14--

2869-A- (a) Yes Sir.

List of details are shown in the Annexure.

(b) The following are the details pertaining to the Accreditation Cards and Health Cards :-

(1) Accreditations :

A total of 757 Accreditation cards to the Journalists working in empanelled small News papers and Magazines were issued at the State and District level.

(2) Health Cards :

An equal number of 757 Health cards besides their family members were issued to the Journalists working in Small News papers and Magazines in the State.

Statement showing the total No. of accreditation cards issued to the empanelled Small Newspapers and Magazines for period 2017-18.

Sl. No.	Name of the District	No. of Small Dailies	Magazines	Total
1	Commissionerate	241	63	304
2	Hyderabad	23	30	53
3	Ranga Reddy	13	22	35
4	Medchal-Malkajgiri	10	2	12
5	Karimnagar	26	0	26
6	Warangal (Urban)	24	1	25
7	Warangal (Rural)	23	2	25
8	Nizamabad	2	0	2
9	Suryapet	6	0	6
10	Siddipet	10	1	11
11	Mahabubnagar	4	2	6
12	Nalgonda	9	4	13
13	Adilabad	27	1	28
14	Nirmal	5	0	5
15	Jagityal	15	0	15
16	Kamareddy	2	0	2
17	Khammam	17	4	21
18	Medak	0	0	0
19	Sanga Reddy	12	0	12
20	Yadadri - Bhongir	19	0	19
21	Vikarabad	0	0	0
22	Rajanna - Sircilla	13	0	13
23	Jayashankar Bhoopalapalli	21	0	21
24	Bhadradri - Kothagudem	40	0	40
25	Wanaparthi	1	0	1
26	Mancheriyal	11	3	14
27	Komaram Bheem Asifabad	6	0	6
28	Peddapalli	4	0	4
29	Jangaon	22	0	22
30	Mahabubabad	10	2	12
31	Nagarkurnool	3	1	4
32	Jogulamba Gadwal	0	0	0
	Total :	619	138	757

REGULARIZATION OF CONTRACT AND OUTSOURCING EMPLOYEES OF NAGARA PANCHAYATS AND MUNICIPALITIES

15--

2752-Q.- Sri Sunnam Rajaiah:- Will the Minister for Information Technology, Municipal Administration and Urban Development be pleased to state:

(a) whether the Government has assured that contract and outsourcing employees working in various Nagara Panchayats and Municipalities will be regularised.

(b) if so, the action taken in this regard ; and

(c) the time by which their services will be regularized ?

15--

2752-A- (a) No Sir.

(b) Does not arise.

(c) Does not arise ?.

Now, statement by the Hon'ble Chief Minister.

ప్రకటన

ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ గురించి

శ్రీ కె.చంద్రశేఖర్ రావుః– తెలంగాణలో పరిఢవిల్లిన తెలుగు భాషా సాహిత్య వైభవాన్ని చాటిచెప్పాలనే ఆశయంతో తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ తెలుగు మహాసభలను ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తోంది. అజంత భాషగా, సంగీతాత్మకమైన భాషగా, సుసంపన్న సాహిత్య వారసత్వం కలిగిన భాషగా తెలుగుభాష కీర్తి పొందింది. నికోలస్‌కోంటే అనే పాశ్చాత్య పండితుడు తెలుగును ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్‌గా కొనియాడారు. తమిళ జాతీయకవి సుబ్రహ్మణ్యభారతి తెలుగు భాషను సుందర తెలుంగు అని కీర్తించినాడు. మన తెలంగాణ ప్రాచీన కాలం నుంచి విభిన్న ప్రక్రియల్లో తెలుగు సారస్వత సంపదను వెలయించిన సిహితీ సుక్షేత్రం.

చరిత్ర అందినంతవరకు తెలంగాణలో 2000 సంవత్సరాల పూర్వం నుండే తెలుగు భాషా పదాల ప్రయోగం ఉన్నట్లు చారిత్రిక ఆధారాలు నిరూపిస్తున్నాయి. క్రీ.శ. ఒకటవశతాబ్దానికి చెందిన హాలుని 'గాథా సప్తశతి' లో మన తెలుగుకు సంబంధించిన మౌలిక పద ప్రయోగాలు కనిపిస్తున్నాయి. కరీంనగర్ జిల్లా కురిక్యాల వద్ద బొమ్మల మ్మగుట్టపై ఉన్న జినవల్లభుని శాసనం కంద పద్యాలలో ఉండడం విశేషం. దీనినిబట్టి క్రీ. శ. 947 నాటికే తెలంగాణలో ఛందోబద్ధ సాహిత్యం ఉన్నదని చరిత్ర చాటి చెప్తున్నది. ఎలుగెత్తి పాడుకునే ద్విపద వంటి దేశీయమైన ఛందస్సులకు తెలంగాణనే జన్మభూమి. ఉరుతర గద్య పద్యోక్తుల కన్న సరసమై పరగిన జానుతెనుగులో కావ్యసృష్టి చేస్తానని ప్రతిజ్ఞ చేసి, అచ్చ తెలుగు పలుకుబడికి పట్టం కట్టిన పాల్కురికి సోమన మన జనగామ జిల్లా పాలకుర్తి నివాసి.

తెలుగులో అనేక సాహిత్య ప్రక్రియలకు తెలంగాణనే ఆదిగా నిలిచింది. తెలుగులో తొలి సత్వంత్ర రచన 'బసవ పురాణం', తొలి 'శతకం వృషాధిప శతకం', తొలి ఉదాహరణ కావ్యం బసవోదాహరణం పాల్కురికి సోమన వెలువరించిన అన్నవ కావ్యరత్నాలు. తొలిగా సోమన చేసిన విభిన్న సాహిత్య ప్రయోగాలే తరువాత కాలానికి ప్రామాణికాలుగా నిలిచాయి. దీనినిబట్టి తెలుగు భాషా సాహిత్య ప్రస్థానానికి తెలంగాణనే మార్గదర్శకంగా నిలిచిందన్నది నిర్వివాదాంశం.

తేటి తెలుగు నుడికారపు సొంపును వెలయిస్తూ గోనబుద్ధారెడ్డి వెలువరించిన 'రంగనాథ రామాయణం' తెలుగులో తొలి 'ద్విపద కావ్యం'. మెదక్ జిల్లా పటాన్‌చెరువు నివాసి అయిన పొన్నిగంటి తెలగన రచించిన 'యయాతి చరిత్రం' తొలి అచ్చ తెలుగు కావ్యం. సకల నీతి సమ్మతం అనే నీతిశాస్త్ర గ్రంథాన్ని రచించిన మడికి సింగన పెద్దపల్లి జిల్లా రామగిరి నివాసి. తొలి కథా సంకలన కావ్యం 'సింహాసన ద్వాత్రింశిక'ను రచించిన కొఱవి గోపరాజు నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ నివాసి. చాటుపద్యాలతో ప్రసిద్ధుడైన వేములవాడ భీమకవి వేములవాడ. 'వాణి నా రాణి' అని ప్రకటించిన 'జైమినీ భారత' కర్త పిల్లలమర్రి పినవీరభద్రుడు నల్లగొండ జిల్లావాసి. రాచకొండనేలిన సర్వజ్ఞ సింగభూపాలుడు రాజు మాత్రమే కాదు కవిరాజు కూడా.

తెలుగువారి పుణ్యపేటిగా భావించే బమ్మెర పోతన రచించిన 'శ్రీ మద్భాగవతం' మధురభక్తికి, మంజుల పదవిన్యాసానికి, మనోహరమైన ఆలంకారిక శైలికి ఆలవాలమై అజరామర కీర్తిని పొందింది. ఆ మహనీయుడు జీవించిన బమ్మెర తెలంగాణ ప్రజల సుసంపన్న సాహిత్య వారసత్వానికిగొప్ప ప్రతీక. ద్వ్యర్థి, త్ర్యర్థి, చతుర్థి కావ్యాలు, చిత్ర, బంధ ఆపధాన పద్య విద్యకు తెలంగాణ పుట్టినిల్లు. నిరక్షరాస్యులైన శ్రామిక జనుల నోటి నుంచి ఆశువుగా వెలువడి. ఆలవోకగా అందమైన తెలుగు పరిమళాలు వెదజల్లే జానపదగీతాలు తెలంగాణ కాపాడుకుంటున్న సజీవనిధులు. ఆయా శ్రమ సందర్భాల్లో పాడుకునే నాటు పాటలు, రాటు పాటలు, మోట పాటలు, కల్లాల దగ్గర పాడుకునే పాటలు, దంపుడు పాటలు, ఇసుర్రాయి పాటలలో పల్లెజనుల హృదయసౌందర్యం ప్రతిఫలిస్తుంది. వివిధ వండుగల సందర్భంగా సామూహికంగా ఆడిపాడే బతుకమ్మ పాటలు, కాముని పున్నమ పాటలు, అసోయి ధూల అని పాడే పీరీల పాటలు ప్రజల సంఘజీవన సంస్కృతిని చాటుతున్నాయి. ఒక తరం నుంచి మరొక తరానికి సజీవమైన తెలుగు పదసంపదను, నుడికారపు సొగసును వారసత్వంగా అందిస్తున్నాయి. చిరుతల రామాయణం, హరికథ, యక్షగానాలు, ఒగ్గు కథలు, బుడిగ జంగాల శారద కథలు, బాలసంతుల పాటలు ఇంకా ఎన్నో విశిష్ట విలక్షణ కళారూపాలలో నిండుగా వండిన తెలంగాణ తెలుగు భాష దర్శనమిస్తుంది.

సమైక్య రాష్ట్రంలో తెలంగాణ సాహిత్య ప్రశస్తి మసకబారింది. పాక్షిక దృష్టితో రాసిన సాహిత్య చరిత్రనే చరిత్రగా చలామణి అయింది. మన సాహితీమూర్తుల కృతులు మట్టిలో మాణిక్యాలుగా మిగిలిపోయినాయి. వేములవాడ భీమకవి, బమ్మెర పోతన వంటి కవీశ్వరుల జన్మస్థలాల గురించిన చరిత్ర వక్రీకరణకు గురైంది. ఒక దశలో అయితే తెలంగాణలో కవులే లేరనే స్థాయిలో వాదన చెలరేగిన విపరీతాలు చోటు చేసుకున్నాయి. ఆ సందర్భంలోనే మహోన్నత చారిత్రక పరిశోధకుడు, తెలుగు సాహిత్యశిఖరంగా వెలుగొందిన కవి, పండితుడు సురవరం ప్రతాపరెడ్డిగారు తెలంగాణ సాహిత్య ప్రతిపత్తిని ప్రపంచానికి చాటాలనే సంకల్పంతో శ్రమకోర్చి, తెలంగాణ నాలుగు చెరుగులా తిరిగి, 354 మంది కవుల రచనలతో 'గోలకొండ

కవుల సంచిక' ను వెలువరించారు. అది మన తెలంగాణ స్వాభిమాన ప్రతీక, సాహిత్య జయపతాక.

జలపాత సదృశ్యమైన ధారతో, అద్భుతమైన ప్రౌఢిమతో 'అగ్నిధార', 'రుద్రవీణ' వంటి పద్య కావ్యాలను సృజించిన మహాకవి దాశరథి "నా తెలంగాణ తల్లి కంజాతవల్లి" అని మాతృభూమిని అపూర్వంగా అభివర్ణించాడు.

"భూగర్భమున గనులు, పొంగిపొరే నదులు నా తల్లి తెలంగాణరా! వెలలేని నందనోద్యానమ్మురా!" అంటూ ఖమ్మం జిల్లాకు చెందిన రావెళ్ల వెంకట రామారావు తెలంగాణ తల్లి యశస్సును అద్భుతంగా గానం చేశారు.

ప్రజాకవి కాళోజి తన కవితలలో తెలంగాణ ప్రజల జీవద్భాష గొప్పతనాన్ని ప్రకటిస్తూనే, తెలంగాణ ప్రజల తెలుగును వెక్కిరించినవారికి దీటైన సమాధానం ఇచ్చారు.

ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రజలు తమపై అన్ని రంగాలలో అమలవుతున్న వివక్ష నుంచి బయటపడేందుకు ఉద్యమించి తెలంగాణను సాధించుకున్నారు. ప్రజల ఆకాంక్షలు సాకారం చేస్తూ ఏర్పడిన స్వరాష్ట్రంలో తెలంగాణలో వెలుగొందిన తెలుగు భాషా వైదుష్యాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది. నేటి తరానికి మాతృభాష విశిష్టతను తెలియజేయాలని, మన సాహిత్య వారసత్వాన్ని అందించాలని కృతనిశ్చయంతో కృషి చేస్తోంది. తెలంగాణ సాహిత్యంపై నిరంతర అధ్యయనం, పరిశోధన, విశ్లేషణ, ప్రచురణ, ప్రచారం జరగవలసిన అవసరాన్ని గుర్తించిన ప్రభుత్వం ఇందుకోసం తెలంగాణ సాహిత్య అకాడమీని ఏర్పాటు చేసింది. అకాడమీ అధ్యక్షులుగా ప్రసిద్ధ తెలంగాణ కవి నందిని సిధారెడ్డిని నియమించి, సారథ్య బాధ్యతలు అప్పగించడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రంలో చదువుకునే ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్మీడియట్ వరకు విధిగా తెలుగు భాషను అభ్యసించాలని ఇటీవలనే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో తెలుగు భాషా పరిరక్షణ కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా ప్రపంచ తెలుగు మహాసభలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించింది.

తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 15 నుండి 19 వరకు ఐదు రోజుల పాటు హైదరాబాద్ నగరంలో ప్రపంచ తెలుగు మహాసభలు జరగబోతున్నాయి. 'లాల్‌బహదూర్ స్టేడియం' ప్రధాన వేదికగా రవీంద్రభారతి, ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం, తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియం ఇతర వేదికలుగా ప్రపంచ తెలుగు మహాసభలు అత్యంత వైభవంగా జరగబోతున్నాయి. సభల సందర్భంగా తెలంగాణ సాహితీ క్షేత్రాన్ని సుసంపన్నం చేసిన మహాకవుల పేరున తోరణాలు, ద్వారాలు, హెూర్డింగ్‌లు నగరం నిండా ఏర్పాటు చేయబోతున్నాం.

ఈ సభలలో పాల్గొనడం కోసం రాష్ట్రంలోని తెలుగు భాషాభిమానులతో పాటు, ఇతర రాష్ట్రాలలో, దేశాలలో స్థిరపడిన తెలుగు భాషాప్రేమికులందరికి సాదరంగా ప్రభుత్వం ఆహ్వానం పలుకుతున్నది. ఈ సభల సందర్భంగా నిర్వహించే సదస్సులు తెలంగాణ నుంచి వెలువడిన తెలుగు సాహిత్య ప్రక్రియలన్నిటిపైన కూలంకషంగా చర్చిస్తాయి. గత వైభవాన్ని ఘనంగా తలచుకుంటూనే వర్తమానాన్ని విశ్లేషిస్తాయి. భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశిస్తాయి. కొత్త పరిశోధనలకు నాంది పలుకుతాయి. ఈ సభలలో ఏర్పాటుచేసే కళాప్రదర్శనలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని దర్శింపజేస్తాయి. ఖండాంతరాల నుంచి వచ్చిన సాహిత్యరసహృదయులందరూ ఒకచోటకు చేరడంతో వారి మధ్య పరస్పర సాహిత్య సంబంధాలు, సుహృద్భావనలు నెలకొంటాయి. ఈ సభలు కొత్త తరానికి తెలంగాణ తెలుగు సాహిత్య వారసత్వాన్ని పరిచయం చేయడంతోపాటు వారిలో నూతన ఉత్తేజాన్ని, ప్రేరణను కలిగిస్తాయి.

సభల నిర్వహణ కోసం ఇప్పటికే ప్రభుత్వం 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది. ఇప్పటికే సన్నాహక సమావేశాల కోసం ప్రతి జిల్లాకు ఐదు లక్షల రూపాయలు కేటాయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలల, కళాశాలల, విశ్వవిద్యాలయాల విద్యార్థులకు తెలంగాణ సాహిత్య విశేషాలపై వ్యాస రచన, వక్తృత్వం, పద్య పఠనం, కవితా రచన తదితర అంశాలలో పోటీల నిర్వహణ ప్రారంభమైంది. ప్రపంచ తెలుగు మహాసభల సన్నాహ సమావేశాలు ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగుళూరు నగరాలలో జరిగాయి. రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలుగువారు నివాసం ఉంటున్న ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో సన్నాహక సమావేశాలు ఏర్పాటు కాబోతున్నాయి. సభల ప్రారంభం, ముగింపు వేడుకలలో పాల్గొనడానికి జాతీయ స్థాయి ప్రముఖులు విచ్చేయబోతున్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి, దేశాల నుంచి వచ్చేవారందరికీ నివాసం, భోజనం, స్థానిక రవాణా సదుపాయాలను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తున్నది. అతిథి మర్యాదల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటేవిధంగా చక్కని ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తున్నది.

సభలలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపించేవారు రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రపంచ తెలుగు మహాసభల ప్రత్యేక కార్యాలయంలో సంప్రదించవచ్చు. లేదా ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు.

గౌరవ శాసనసభ్యులకు నేను ప్రత్యేకంగా ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. మీ ప్రాంతం నుంచి వచ్చిన సాహిత్యం మీద మీరు దృష్టి సారించండి. అంతేకాకుండా, మీ ప్రాంత సాహిత్యానికి ఉన్న ప్రత్యేకతలను, అజ్ఞాతంగా ఉన్న విశేష రచనలను తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు శ్రీ నందిని సిధారెడ్డిగారి దృష్టికి తీసుకురండి. ఇందుకోసం మీరు

రవీంద్రభారతిలో ఉన్న వారి కార్యాలయం తలుపులను ఏ నిమిషమైనా తట్టవచ్చు. వారు సహృదయంతో మిమ్మల్ని ఆహ్వానించడమేకాక మీ ప్రాంత సాహిత్య విశేషాల్ని వెలుగులోకి తీసుకురావడానికి శక్తిమంచన లేకుండా కృషి చేస్తారు.

శాసనసభ్యులతోపాటు అధికారులు, ప్రభుత్వ యంత్రాంగమంతా ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా భావించాలని కోరుతున్నాను. సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు, భాషాప్రేమికులు గుండెల నిండుగా జరుపుకునే ఈ తెలుగు పండుగలో అందరూ ఉత్సాహంతో పాల్గొని ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాను.

11.40 ఉ. **మిస్టర్ స్పీకర్:-** వాయిదా తీర్మానాలు

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. శ్రీ జి. కిషన్‌రెడ్డి గారు "గ్రేటర్ హైదరాబాద్ నగర పరిసర ప్రాంతాల్లో స్వంత ఇళ్లు లేని పేద ప్రజలకు రెండు గదుల ఇళ్లు నిర్మించాలని" కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. శ్రీ ఎస్.వెంకటవీరయ్య గారు మరియు ఇతర సభ్యులు "హైటెన్షన్ లైన్ల మూలంగా భూములు కోల్పోయిన రైతాంగానికి నష్ట పరిహారం చెల్లింపు, మరియు వాళ్లు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారం గురించి చర్చను కోరుతూ", ఇచ్చినవాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. శ్రీ సున్నం రాజయ్య గారు "హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌ను పునరుద్ధరించాలని" కోరుతూ, ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

MR. SPEAKER:- All Papers are deemed to have been laid on the table of the House. All Reports are deemed to have been presented.

సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1. A copy of the Notification issued in G.O.Ms. No.10, School Education (Prog.II) Department, dated 12-04-2017 published in Extraordinary Gazette Notification No.8, dated 12-04-2017 as required under Section 15(2) of the Telangana Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983 (Act 5 of 1983).

2. A copy in each of the Notification issued in G.O.Ms. No.13, School Education (Trg.) Department, dated 27-05-2017 published in Weekly Gazettee Part-I, Issue No.23, dated 15-06-2017 and G.O.Ms.No.24, School Education (Trg.) Department, dated 24-08-2017, published in Weekly Gazette Part-I, Issue No.35, dated 07-09-2017, as required under Section 15(2) of the Telangana Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983 (Act No.5 of 1983).

ప్రభుత్వ లెక్కల సమితి నివేదిక సమర్పణ

Presentation of Report of the Committee on Public Accounts:

DR. JETTY GEETA:- Speaker Sir, I beg to present:

"First Report of the Committee on Public Accounts (2015-17) on the Report of the Comptroller and Auditor General of India (G&SSA) for the year 2014-15 pertaining to Health, Medical and Family Welfare Department."

MR. SPEAKER:- Report presented. Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 11.46 a.m., for fifteen minutes tea break)

12.10 మ. (టీ విరామానంతరం సభ మ. 12.18 నిమిషాలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:- పరిపాలనా సంస్కరణలు, నూతన పాలన వ్యవస్థ పై లఘు చర్చ.

లఘు చర్చ

రాష్ట్రంలో పరిపాలనా సంస్కరణలు, నూతన పాలన వ్యవస్థ గురించి

శ్రీ రసమయి బాలకిషన్:- అధ్యక్షా, సువిశాల భారతదేశంలో దళితులకు, గిరిజనులకు, బడుగు బలహీన వర్గాలకు, సబ్బండ వర్గాలకు స్వాతంత్రాభివృద్ధి సంక్షేమ ఫలాలు సత్వరం అందాలంటే, చిన్న రాష్ట్రాలతోనే సాధ్యం అని అంబేద్కర్ గారు అన్నారు. త్యాగాల

పునాది మీద తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని, ఆ సాధించుకున్నటువంటి తెలంగాణ, బంగారు తెలంగాణాగా మారాలంటే, అది చిన్న జిల్లాలతోనే సాధ్యమని, పాలనకు సంస్కరణలు చేపట్టినటువంటి అభినవ అంబేద్కర్ కేసీఆర్ గారని మనవిచేస్తున్నాను. పల్లెలు దేశానికి పట్టుకొమ్మలంటారు. నేడు, తెలంగాణ పల్లెలే ప్రపంచానికి ఆదర్శంగా ఉండేవిధంగా, నూతన సంస్కరణలు చేపట్టినటువంటి సామాజిక విప్లవకారుడు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అధ్యక్షా.

12.20 మ. ఈ సందర్భంగా నేను వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఒక విషయాన్ని గుర్తు చేసుకోవాల్సిన అంశం మనముందు ఉన్నదని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే 57 సంవత్సరాలుగా సమైక్యాంధ్ర పరిపాలనలో గ్రామీణాభివృద్ధి పూర్తిగా చిన్నాభిన్నమైనటువంటి సంగతిని ఇవ్వాళ మనం గుర్తుచేసుకోవాలి. ఎందుకంటే చాలా సందర్భాలలో అనేక వేదికల మీద పాత గోడలు, పందిరి గుంజలు చిన్నబోయి ఇండ్లు దుమ్ములేగినవని కన్నీళ్ల మీద కడిగట్టుకొని పాడిన సందర్భాలు మళ్లీ గుర్తుకొస్తున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి చిన్నాభిన్నం కావడానికి ముఖ్యమైన కారణాలు ఆరోజుల్లో జిల్లాలలో ఉండే పరిస్థితులు. ఒక జిల్లా కేంద్రం ఇంకొక జిల్లా పరిధిలో మారుమూల ప్రాంతాలకు చాలా సుదూరంగా ఉన్నటువంటి పరిస్థితిని కూడా మనం గుర్తుచేసుకోవాలి. ఎందుకంటే ఒక జిల్లా ఆ జిల్లా పరిధిలో ఉండే గ్రామాల పరిధికి చేరాలంటే ముఖ్యంగా భూమి సూర్యుడి చుట్టూ తిరగడానికి 24 గంటలు పడుతుంది కానీ ఒక అధికారి తన జిల్లా పరిధిలో తిరగాలంటే 365 రోజులు సరిపోని సందర్భాన్ని గుర్తుచేసుకోవాల్సిన అవసరమున్నది.

గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన వెంటనే ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలంటే ముందుగా జిల్లాలు సంస్కరించబడాలనే ఆలోచనతో ఉన్న పది జిల్లాలను 31 జిల్లాలుగా మార్చుకున్న సందర్భాన్ని గుర్తుచేసుకోవాలి. ఎందుకంటే జిల్లాలు దూరంగా ఉండటం వలన ముఖ్యమంత్రిగారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా మా సిద్ధిపేటలో ఏ గ్రామానికి వెళ్లినా కూడా అభివృద్ధి కంటే ముందుగా ఆరోజు కేసీఆర్ గారిని ప్రజలు అడిగిందేమిటంటే సిద్ధిపేటకు సంగారెడ్డి చాలా దూరంగా ఉన్నది, అక్కడికి వెళ్లాలంటే చాలా భారంగా ఉన్నది, ఏ అధికారినైనా కలవాలన్నప్పుడు భారం పెరిగిపోతున్నందున కనీసం సిద్ధిపేటను జిల్లాగా చేయమని ప్రజలు ప్రతిరోజూ అడిగేవారు. అప్పట్లో కేసీఆర్ గారు కూడా చాలా సందర్భాలలో అప్పటి సమైక్యాంధ్ర ముఖ్యమంత్రులను గానీ లేదంటే స్వయంగా ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు గారికి కూడా చాలా సందర్భాలలో ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. కానీ ఎవరు కూడా తెలంగాణ యొక్క సంస్కరణల భారాన్ని పరిగణనలోనికి తీసుకోకపోవడాన్ని వారు మనసునిండా పెట్టుకున్నారు. కాబట్టే పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యంగా పాలన ప్రతి వ్యక్తి దగ్గరికి వెళ్లాలంటే జిల్లాల పెంపు ఆవశ్యకతను గుర్తుంచుకొని ఇప్పుడు చేయడం జరిగింది.

గతంలో ఏ సమస్య తలెత్తినా, ఏదైనా సంఘటన జరిగినా కూడా మరీ ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కూడా అధికారులు ఆ సంఘటన దగ్గరికి నాలుగైదు రోజులు అయినా వెళ్లని పరిస్థితి మనం కళ్లారా చూశాము. మనం ఇటీవలి కాలంలో సాధించుకున్న విజయాలను, ప్రజల సంతోషాన్ని ఇప్పుడు గుర్తు చేసుకోవాల్సిన అవసరమున్నది. గతంలో సమితులుండేవి. ఆ సమితుల స్థానాలలో మండలాలను తీసుకొస్తేనే ప్రజలు సంతోషపడిన రోజులను చూశాము. అటువంటి పరిస్థితులలో ఇవ్వాళ తాలూకా స్థాయికే జిల్లాలను తీసుకొచ్చిన సందర్భాన్ని ప్రజలు కళ్లారా చూస్తూ సంతోషిస్తున్నారు. భూపాలపల్లి జిల్లా చిన్న జిల్లా కావడం వలన ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారు, ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉండే పరిపాలన దొరుకుతుందనేది అర్థమవుతున్నది. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గారు ప్రతిరోజు ఉదయమే సైకిల్ మీద మొత్తం జిల్లా తిరిగొస్తున్నారని ఈ మధ్యనే పత్రికలలో చదివాను. ఆశ్చర్యమేమిటంటే గతంలో ప్రజలు అధికారుల దగ్గరికి వెళ్లేవాళ్లు. కానీ ఇప్పుడు చిన్న జిల్లాలు కావడం వలన అధికారులే ప్రజల వద్దకు వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు.

గతంలో ఆదిలాబాద్ నుంచి చెన్నూరు వెళ్లాలన్నా లేదంటే మంచిర్యాల వెళ్లాలన్నా ప్రజలకు చాలా భారంగా ఉండేది. ఒకానొక సందర్భంలో ప్రజలు అనుకున్నదేమిటంటే అనలు ఆదిలాబాద్ నుంచి చెన్నూరు వెళ్లి వచ్చేదానికన్నా దుబాయ్‌కి వెళ్లి రావడం సులభమని చెప్పుకునేవారు. జిల్లాల వికేంద్రీకరణ వలన జిల్లాలలో చేపట్టిన సంస్కరణల వలన కేవలం జిల్లా కలెక్టర్లకే పరిమితం కాకుండా జిల్లా పరిధిలో ఉండే అన్ని అధికారిక కార్యాలయాలు ప్రజలకు చేరువలో వచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఒకానొక సందర్భంలో నేను ఒక గ్రామానికి వెళ్లినప్పుడు ఒకాయన మాట్లాడుతూ మీ సార్ మాకు పని లేకుండా చేశాడని అన్నాడు. దానికి నేను స్పందిస్తూ మీకు ఏం పని లేదని అడిగితే గతంలో ప్రజలు అధికారుల దగ్గరికి ఏదైనా పనిమీద వెళ్లినప్పుడు అక్కడ అధికారులు కలవకుంటే చాలా ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయి. అనలు బస్సు చార్జీ రూ.150 అయితే అక్కడికి వెళ్లిన తరువాత అధికారులు కలవక అక్కడే ఉండాల్సి వచ్చినప్పుడు అక్కడి పరిస్థితులు వెలకట్టలేనివిగా ఉండేవి. ప్రజలు బస్టాండ్‌లలో నిద్రపోయేవారు. నేను కూడా బస్టాండులో పడుకున్న రోజులు ఉన్నాయి. ఒకనాడు నేను సిద్ధిపేట నుంచి సంగారెడ్డికి

ఎంప్లాయ్‌మెంటు కార్డు కోసం వెళితే నేను వెళ్లేసరికి ఆఫీసు బందు చేయడం వలన బస్టాండులో పేపరు వేసుకొని పడుకున్నాను. ఇప్పుడు అధికారుల వద్ద ప్రజలు గుంపులుగా కనబడటం లేదు. ఎందుకంటే పైరవీలు గానీ, బతిమిలాడుకోవడాలు గానీ లేవు. ఎవరికైనా సమస్య ఉంటే నేరుగా ఏ అధికారితో పని ఉంటే ఆ అధికారి దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అరగంటలో పరిష్కరించుకునే పరిపాలన అందుబాటులోకి వచ్చింది.

ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసినటువంటి పాలనా సంస్కరణలో అత్యంత ముఖ్యమైనది పోలీసు సంస్కరణలు. ఎందుకంటే గతంలో గ్రామాలలో చెప్పుకునే సామెత ఏమిటంటే దొంగలు పడిన ఆరు నెలలకు పోలీసులు వస్తారనేవారు. కానీ ఇప్పుడు అసలు దొంగలే లేని పరిస్థితులను పోలీసుల సంస్కరణల ద్వారా రాష్ట్రంలో మనం చేపట్టుకున్న విషయాన్ని గుర్తుచేసుకోవాల్సిన అవసరమున్నది. ఒక ఎస్పీ గారు ఎక్కడైనా ఏదైనా ఒక సంఘటన జరిగితే అక్కడికి చేరుకోవడానికి రెండు, మూడు రోజులు పట్టిన సందర్భాలు కూడా మనకు తెలుసు. అప్పుడు జిల్లాల వైశాల్యం కూడా ఆ విధంగా ఉండేది. కానీ ఇప్పుడు ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగితే కేవలం అరగంటలోనే ఆ సమస్యను ఎస్పై, సిఐ ద్వారా ఆ సమస్యను పరిష్కరించుకునే పర్యవేక్షణ మనకు కనబడుతున్నది.

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా 25 డివిజన్‌లు, 125 మండలాలు, 5 పోలీసు కమీషనరేట్‌లు, 23 సబ్ డివిజన్‌లు, 28 సర్కిళ్లు, 94 పోలీసు స్టేషన్‌లను ఏర్పాటు చేసుకున్నామని మనకందరికీ తెలుసు. నేరాల సంఖ్య పాపు సగానికి పడిపోయింది. నాకు సంతోషకరమైన విషయమేమిటంటే గతంలో చంచల్‌గూడజైలు నేడుస్తులకు సరిపోవడం లేదని చర్లపల్లి జైలు కట్టారు. ఇప్పుడు చర్లపల్లి జైలు కూడా TOLET బోర్డు పెట్టుకునే పరిస్థితి వచ్చింది. నేరాల సంఖ్య తగ్గిపోయి జైళ్లు ఖాళీ అయిన సందర్భాన్ని మనం చూస్తున్నాము. చిన్న జిల్లాలతో ఎస్పీగారి పర్యవేక్షణ జరిగినప్పుడు నేరాల సంఖ్య ఆటోమేటిక్‌గా తగ్గిపోయింది.

గతంలో మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు భవిష్యత్ గురించి ఒక మాట చెప్పారు. నేను బ్రహ్మంగారు భవిష్యత్ ఎలా ఉంటుందనేది చెబితే విన్నాను. మరలా కేసీఆర్ గారు భవిష్యత్ ఎలా ఉంటుందనేది చెబితే విన్నాను. దానికి ఉదాహరణగా కేసీఆర్ గారు మొదట్లోనే వారి ప్రసంగంలో చెప్పిందేమిటంటే భవిష్యత్తులో పోలీసులకు పని ఉండదు. వారు చేయబోయే పని ఏమిటంటే ఎవరైనా పిల్లలు బడికి వెళ్లకపోతే అలాంటివారిని నిర్భందంగా తీసుకెళ్లి బడిలో జాయిన్ చేసే కాలం వస్తుందని చెప్పారు. గద్వాల నియోజకవర్గంలో జరిగిన సంఘటన గురించి నేను పత్రికలలో చూశాను ఆసియాలోనే అక్షరాస్యతలో అత్యంత వెనుకబడిన మండలం గట్టు మండలం. ఇప్పుడు అక్కడ నేరాలు లేనందున అక్కడి ఎస్పీగారు మోటార్ సైకిల్ మీద వెళ్లి పత్తి చేలల్లో పనిచేస్తున్న పిల్లలను తీసుకొచ్చి పాఠశాలలో, హాస్టళ్లలో జాయిన్ చేస్తున్న ఎస్పీగారిని మనం చూశాము. ఈ సంఘటన పత్రికలో చూసినప్పుడు నేను కూడా అనుకున్నదేమిటంటే కేసీఆర్ గారు భవిష్యత్ గురించి ఇంత కరెక్టుగా ఎలా ఊహించారని గుర్తుచేసుకున్నాను. మా కరీంనగర్ జిల్లా ఒకప్పుడు నేరాలకు, ఘోరాలకు, గుడుంబాలకు, ఇసుక తవ్వకాలకు అడ్డాగా మారిపోయింది.

12.30 మ. మా ఎస్.పి. గారు బిల్డింగ్ మీద కూర్చుని డ్రోన్ కెమెరా ద్వారా పర్యవేక్షించడం వలన ఏ మాత్రం భయం లేకుండా బయట పడుకునే రోజులు వచ్చాయి. ప్రతి అంశాన్ని సున్నితంగా పరిశీలించి, దానిని పర్యవేక్షణ చేసి అదుపు చేసే గొప్ప సంస్కరణలను పోలీసుల ద్వారా తీసుకురావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో మనం సాధించిన గొప్ప మార్పుగా దీనిని చెప్పుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రపరిపాలనా సంస్కరణల గురించి చెప్పాలంటే ఐదారు గంటల సమయం పడుతుంది. తెలంగాణ సంస్కరణలను లెక్కపెట్టలేము, ఎన్ని సార్లు చెప్పుకున్నా తనివి తీరని సంస్కరణలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని చెప్పుకోవచ్చు. భూ రికార్డుల ప్రక్షాళన అనేది మామూలు అంశం కాదు. మేము కోల్పోయిన భూమి మీద మాకు హక్కు వస్తుందని ఎన్నడన్నా అనుకున్నామా, కల గన్నామా? పాసు పుస్తకము తీసుకుని తహశీల్దారు వద్దకు వెళ్లి ఉన్న భూమిని అమ్మినా డబ్బులు చేతికి వచ్చేవి కాదు. ఈరోజు అధికారులే భూరికార్డులను తీసుకుని వాళ్ల ఇళ్ల ముందుకు వెళ్లి పేర్లను నమోదు చేసి పాసు పుస్తకాలను వాళ్ల చేతుల్లో పెడుతున్నటువంటి గొప్ప సంస్కరణ తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సాధ్యమయ్యిందని మేము సగర్వంగా చెప్పుకుంటున్నాము. ఒప్పుకున్నా, ఒప్పుకోకున్నా తెలంగాణ రాష్ట్ర సంస్కరణలను చూసి ప్రపంచమంతా ఆశ్చర్యపోతోంది.

తెలంగాణ రాష్ట్రంలోని వైద్యం గురించి చెప్పుకోవాలంటే, గతంలో జిల్లాకి ఒక డి.ఎమ్. అండ్ హెచ్.ఓ. మాత్రమే ఉండేవారు. వారి పర్యవేక్షణలో జిల్లాలో వైద్యాధికారికంగా సేవలు అందించాలంటే అనేక ఇబ్బందులు ఉండేవి. చాలా మంది డాక్టర్లు వైద్య కేంద్రాలకు వెళ్లకపోవడమో, సరైన వైద్యం అందించకపోవడం వంటి రోజులను కూడా కథనాలుగా పేపర్లలో చదివాము. చివరికి వైద్యం కరువై, వైద్యాధికారులు అందుబాటులో లేనప్పుడు ప్రజలందరూ మూఢ నమ్మకాల వైపు వెళ్లిన సందర్భాలు మనం పేపర్లల్లో చదివాము. మంత్రాలతో, భూతాలతో ఆదిలాబాదు జిల్లా అంటు రోగాలతో మల మల మాడిన సందర్భాన్ని ఈరోజు గుర్తు చేస్తున్నాను. అటువంటి ఆదిలాబాదు జిల్లాను, నిర్మల్, ఆదిలాబాదు, కొమురంభీం,

మంచిర్యాల నాలుగు విభాగాలుగా విభజించి ప్రతి జిల్లా కేంద్రంలో ఒక వైద్యాధికారిని నియమించడం ద్వారా ఆ వైద్యాధికారి పర్యవేక్షణ ఎంత గొప్పగా ఉన్నదంటే, ఆసిఫాబాదు కొమురంభీం జిల్లాలో ఆపరేషన్ చేసే డాక్టరు అందుబాటులో లేరని డి.ఎమ్. అండ్ హెచ్.ఓ గారికి మెసేజ్ వెళ్లిన అర గంటలో నేరుగా డి.ఎమ్. అండ్ హెచ్.ఓ గారే వెళ్లి ఆపరేషన్ చేసిన సంఘటన మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ విధంగా ప్రజలకు వైద్య సేవలు అందే విధంగా గొప్ప సంస్కరణలను చేపట్టాము.

అదే విధంగా విద్యాపరమైన సంస్కరణలు కూడా తీసుకొచ్చాము. వరంగల్ జిల్లాలో ఏటూరి నాగారం అనేది ఎక్కడ ఉండేదో ఎవరికీ తెలియదు. డి.యి.ఓ. గారు ఒక్కో పాఠశాలకు వెళ్లి తనిఖీ చేయాలంటే సంవత్సరం నుండి రెండు సంవత్సరాలు పట్టేది. ఒక్కొక్క పాఠశాలలో టీచర్ వస్తారో రారో తెలిసేది కాదు, పాఠశాలలో పిల్లలు ఉంటారో లేదో తెలిసేది కాదు. కానీ, ఇప్పుడు జిల్లాకు ఒక డి.ఇ.ఓ.ను నియమించడం వలన, 9గంటలకు ప్రార్థన సమయంలో టీచర్ లేకపోతే 9.30 గంటలకు డి.ఇ.ఓ. ఆ పాఠశాలకు వచ్చే విధంగా తెలంగాణ విద్య అందుబాటులోకి వచ్చిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. ఈరోజు వైద్య మరియు విద్యా పరమైన సంస్కరణల్లోను, భూ ప్రక్షాళణలోను, జిల్లాల పునర్విభజనతో చాలా మార్పులు వచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. విద్యుత్ పరంగా గతంలో జిల్లాకు ఒక ఏస్.ఇ. మాత్రమే ఉండేవాడు. ఎక్కడైనా ఏదైనా సమస్య వచ్చినప్పుడు, హెల్పర్ పెట్టుకుని అప్లికేషన్ జిల్లాకు వెళ్లి తిరిగి రావాలంటే అది మామూలు ముచ్చట కాకుండేది. ఎదురు చూసి, ఎదురు చూసి విరమించుకునే సందర్భాలు కూడా చూశాము. కానీ, ఈరోజు ప్రతి జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని, ప్రతి జిల్లా పరిధిలోను ఒక ఎస్.ఇ.ని నియమించుకుని విద్యుత్ సమస్యను గాని, ఏ సమస్యనైనా గాని అర గంటలో పరిష్కరించుకునే విధంగా సంస్కరణలను చేపట్టాము. ఈ సంస్కరణల అమలుకై ఒకట్రెండు రోజుల్లోనో, నిమిషాలల్లోనో తీసుకున్న నిర్ణయాలు కావు. తెలంగాణ ఉద్యమం చేపట్టిన సమయంలోనే, రేపు తెలంగాణ రాష్ట్రం వస్తే ఏ పనులు చేపట్టాలి, పాలనలో ఎటువంటి మార్పులు చేపట్టాలి, ఎటువంటి సంస్కరణలు తీసుకువస్తే ప్రజలను చైతన్యపరచ గలుగుతామని సంవత్సరాల పాటు ఆలోచించి చేపట్టినటువంటి ప్రజా సంస్కరణలు కాబట్టే ప్రజల్లోకి పాలన వచ్చింది. ప్రజల వద్దకు పాలను అంటే నాయకులు వెళ్లి ఫోటోలు తీసుకోవడం అని అనుకునే వాడిని. ప్రజల వద్దకు పాలన అంటే ప్రజల వద్దకు అధికారులు వచ్చే అవకాశాన్ని ఈ సంస్కరణల ద్వారా చాలా గొప్పగా చేసుకుంటున్నాము. ప్రభుత్వ యంత్రాంగం ప్రజల పక్షాన నిలబడాలంటే పాలన సంస్కరించబడ్డప్పుడే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని అంబేద్కర్ ఒక మాట అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ విధానాన్ని తు.చ. తప్పకుండా అమలు చేస్తూ, నూతన సంస్కరణలు చేపట్టినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మనం కలలు గన్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కావాలంటే ఈ నూతన ఆర్థిక సంస్కరణల ద్వారా పాలన సంస్కరణలు తప్పకుండా అమలు కావాల్సిన అవసరాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి గారు ఆ సంస్కరణలమైపు తెలంగాణ రాష్ట్రప్రభుత్వాన్ని తీసుకెళ్లి, అత్యంత నూతన పరిపాలనా విధానాన్ని తీసుకొచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జై తెలంగాణ.

శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్:- అధ్యక్షా, నూతన తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ మరియు జిల్లాల పెంపు విషయమై నిర్ణయం తీసుకుని ప్రభుత్వం ముందుకు పోతున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన స్వాగతించి, ఆ ప్రక్రియలో భాగస్వాములం కావడానికి ప్రయత్నం చేస్తాము. రాష్ట్రప్రభుత్వం ఇంత పెద్ద కసరత్తు చేస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క సారి మాత్రమే పాలసీ నిర్ణయాల చర్చలో పాల్గొన్నది. జరిగిన ఆల్ పార్టీ మీటింగ్‌లో అనేక అంశాలు లేవనెత్తడం, వివిధ వర్గాల ప్రజల నుండి వచ్చిన సంశయాలను నివృత్తి చేసి ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం చేపట్టిన తదుపరి సమావేశాల్లో లేవతెత్తిన అంశాలను ప్రభుత్వం ఎంత వరకు నివృత్తి చేసింది, ప్రజల్లో ఉన్న అనుమానాలను గాని, ఆందోళనలను గాని తొలగించడానికి ప్రభుత్వం ఎంత వరకు ప్రయత్నం చేసిందనే విషయాలను తెలియజెప్పి ముందుకు పోతుందేమోనని ఆశించాము. కానీ, ఒకే సమావేశంతో ముగిసిన ఈ చర్చలో మేము మళ్లీ కొన్ని సూచనలు, సలహాలు ఇవ్వడానికి అవకాశం లేకపోగా, మొదటి సమావేశంలో ఇచ్చిన సలహాలు, సూచనలు ఎంత వరకు పరిష్కరించారనే విషయాలు మా దృష్టికి రాకుండానే ప్రక్రియ పూర్తి అయ్యింది. ఏమైనప్పటికీ ఇప్పటికీ సంతోషిస్తున్నాము, స్వాగతిస్తున్నాము. అందులో అనుమానం లేదు. కానీ, ముఖ్యమంత్రి గారు ఇచ్చిన నోట్ ప్రకారం స్వతంత్ర భారత దేశంలో అనేక రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ జరిగింది.

మనం కూడా విస్తీర్ణం ప్రకారంగా గాని, భౌగోళికంగా గాని, ప్రజాస్వామికంగా గాని, పరిపాలనా సౌలభ్యం గురించి గాని, ప్రజలకు పరిపాలన వీలైనంత సులువుగా, దగ్గరగా, వీలైనంత త్వరగా చేరుకునే విధంగా ప్రయత్నం చేసిన మాట వాస్తవమైనప్పటికీ, అనేక రాష్ట్రాల్లో జరిగిన ప్రాతిపదిక ప్రకారం మన రాష్ట్రంలో కూడా చేయాలి. 2011 సంవత్సర జనాభా లెక్కల ప్రకారం ఇంత జనాభా ఉంది, ఇంత విస్తీర్ణం ఉంది, దానిని చత్తీస్‌గఢ్‌లో, హర్యానాలో ఈ విధంగా చేశారు, వివిధ రాష్ట్రాల్లో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ ఈ రకమైన పద్ధతిలో జరిగిందని మనమే చెప్తున్నాము. అదే విధంగా మన రాష్ట్రం కూడా శాసన

సభ్యులకు, రాజకీయ పార్టీలకు గైడ్‌లైన్స్ ఇచ్చింది. ఆ గైడ్‌లైన్స్ ప్రకారం చేస్తారని ఆశించాము. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన నోట్‌లోనే ఉన్నది ఏమంటే, వేరే రాష్ట్రాల్లో ఉన్నటువంటి ప్రాతిపదికను చెప్పారు. కానీ, ప్రభుత్వం అఫీషియల్ డొమైన్‌లో పెట్టి, రాజకీయ పార్టీలకు ఇచ్చినటువంటి దానిని ఉల్లంఘిస్తూ ముందుకు పోయిందనే మాట మీ ద్వారా ప్రభుత్వానికి స్పష్టంగా చెప్పదలచుకున్నాను.

12.40 మ. ఫ్రేమ్ చేసిన గైడ్‌లైన్స్ కూడా నా దగ్గర ఉన్నాయి. ఆ గైడ్‌లైన్స్ ప్రకారం ఒక నెంబర్ వస్తుందని అనుకున్నాము. ముఖ్యమంత్రి గారు 24 జిల్లాలని ప్రకటించారు. ఇచ్చిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌లో కూడా 24 జిల్లాలని పెట్టారు. గౌరవ ముఖ్యమంత్రి గారికి ఆరు నెంబరుపై ప్రేమా, వాస్తవం ప్రకారం 24 జిల్లాలని అనుకున్నాము. కానీ, ఏ గైడ్‌లైన్స్ వల్ల అది 24 నుంచి 31కి వచ్చిందో స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. గద్వాల, ఆలంపూర్ కలిసి నడిగడ్డ జిల్లా కావాలని మా సీనియర్ శాసనసభ్యురాలు అరుణమ్మ గారి నాయకత్వంలో చాలా పెద్ద ఎత్తున ఉద్యమం చేశాము. ఆ ప్రాంత చారిత్రకనేపథ్యాన్ని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారికి విన్నవించాము.

(ట్రెజరి బెంచీల నుంచి అంతరాయం)

సబ్జెక్టు గురించి డీసెంట్‌గా, ప్రొసీజరల్ వయలేషన్స్ కాకుండా మాటాడుతుంటే, ఇదేం పద్ధతి?

మిస్టర్ స్పీకర్:- సైలెన్స్ ప్లీజ్.

శ్రీ ఎన్.ఎ. సంపత్ కుమార్:- అధ్యక్షా, ఇక్కడ వద్ధతి ఈ విధంగా ఉందంటే బయట ప్రజలు నవ్వుకుంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. నేర్చుకోండి.

(ట్రెజరీ బెంచీల సభ్యులు నవ్వడం జరిగింది)

అధ్యక్షా, నేను వారిని నవ్వమనలేదు. వారిని చూసి బయట నవ్వుతున్నారని చెప్పాను. ఆరు నెంబరు ప్రకారం చాలా నిర్ణయాలు జరిగి విజయవంతం అయ్యాయి. ఆ నెంబరు కాస్తా 31 అంటే 3 +1, నాలుగుగా మారింది. ఇది ఎటు వైపు వెళ్తుందో అనే అనుమానం ఉంది.

ఒక నిర్ణయం, చారిత్రక మార్పు తీసుకునే క్రమంలో ఆ మార్పుని అంగీకరించడానికి, ఆ మార్పును తట్టుకోవడానికి, మార్పు వల్ల ఎలాంటి నష్టం కానీ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గల సాధ్యాసాధ్యాలపై చర్చ జరిగిందా? ఒక వేళ చర్చ జరిగి ఉంటే, సంవత్సరం కాలం పూర్తయిన సందర్భంగా కొత్త జిల్లాలకు మనం యానివర్సరి చేసుకున్నప్పటికీ ఇంకా బాలారిష్టాలు ఉన్నాయి. కొత్త జిల్లాలు చేసే సమయంలో సాధ్యాసాధ్యాలపై నిర్ణయం జరిగిందా? నిర్ణయం తీసుకున్న తరువాతైనా వడివడిగా సమస్యలు పరిష్కరించడానికి స్థానికంగా ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కానీ, సిబ్బంది కానీ ఉన్నారా? ముఖ్యమంత్రి గారిచ్చిన నోట్‌లో- "పై కసరత్తు వల్ల అనేక శాఖలు, సంస్థలు, ఏజెన్సీల్లోని వివిధ స్థాయిల్లో కొత్తగా అనేక మంది సిబ్బందిని ఏర్పాటు చేయవలసిన అవసరం ఏర్పడిందని స్పష్టంగా చెప్పారు". కొత్తగా జిల్లాలు చేయకముందు కూడా ఈ విధంగా సిబ్బంది అవసరం ఉంటుందని అందరికి తెలుసు. కానీ, సంవత్సరం గడిచినప్పటికీ, పరిపాలన సరైన దిశలో ముందుకు పోవడానికి సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మ్యాన్ పవర్ లేదనేది వాస్తవం. చురుకైన కలెక్టర్లు, పరిపాలనకు సంబంధించిన ఇతర సీనియర్ అధికారులు, తమ జిల్లాల్లోని మారు మూల ప్రాంతాలకు సంబంధించిన సమస్యలను తెలుసుకుంటున్నారని ముఖ్య మంత్రి గారు తెలియజేశారు.

ఇంతకు ముందు చూడని, అబ్జర్వ్ చేయని సమస్యలను కూడా తెలుసుకుని కలెక్టర్లు, ఎస్పీలు కీన్ అబ్జర్వేషన్‌తో ముందుకు పోతున్నారని ఇంతకు ముందు మాట్లాడిన సభ్యులు తెలియజేసిన విషయం వాస్తవం. "ముఖ్యమంత్రి గారు మాకు ఏ పని లేకుండా చేశారని ఒక అధికారి అన్నారని" ఇంతకు ముందు సభ్యుడు చెప్పిన విషయంతో నేనూ ఏకీభవిస్తున్నాను. అవును, ప్రస్తుతం జిల్లాలు చిన్నగా అయ్యాయి. ఇది ముమ్మాటికి వాస్తవం. మా దగ్గర 14 నియోజకవర్గాలు కలిసి మహబూబ్‌నగర్ జిల్లాగా ఉన్నాయి. మేము డిమాండ్ చేయగా దానిని విభజన చేశారు. విభజన అశాస్త్రీయంగా జరిగిందనేది వాస్తవం, దాన్ని మీరు అంగీకరించాల్సిన సమయం వచ్చింది. ఇంతకు ముందు సభ్యుడు చెప్పినట్లుగా అధికారులకు పని లేకుండా చేశారు. పని లేకపోతే వారు వేరొక పని పెట్టుకుంటారు. రెవెన్యూ, పోలీసు అధికారులు ఎక్కడెక్కడ ఏమి ఉన్నాయని భూతద్దం పెట్టుకుని చూసి దానిలో గులాబి కలర్ కనబడితే విడిచి పెట్టి, వేరే మా కలర్ కనబడితే వాళ్లపై ఏదో రకంగా చేస్తున్నారు. పని లేనప్పుడు అలాంటి ఆలోచనలు వస్తాయి. జోగులాంబ-గద్వాల జిల్లాలో అలాంటిది జరుగుతోంది కావున అలాంటిది జరగకూడదని మనవి చేస్తున్నాను.

ఆర్డర్ టు సర్వ్ ప్రకారం అన్ని శాఖల్లో ముఖ్యంగా పోలీసు శాఖలో ఉద్యోగులను వేరే ప్రాంతాలకు షిఫ్ట్ చేశారు. వారికి ఇక్కడ ఉంటామా, మళ్లీ అటే వెళ్తామా అనే సందేహంలో ఉన్నారు. ఇక్కడికి రావడం వల్ల వారికి హెచ్‌ఆర్‌ఏ తగ్గింది, అక్కడ ఉంటే హెచ్‌ఆర్‌ఏ పెరిగి ఉండేది. ఏరకంగా వెసులుబాటు వస్తుందని, దానిలో ఏమైనా ర్యాటిఫికేషన్ చేస్తారా అనే విషయంలో స్పష్టత లేదు. కావున, ఇప్పటికైనా ఆ స్పష్టత కూడా ఇవ్వాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు చెబుతున్నట్లుగా రూ.1335 కోట్లతో మొన్న పనులకు శంఖుస్థాపన చేశాము. కానీ, ఇప్పటికీ పనులు వేగంగా జరగడం లేదు. మా ప్రాంతంలో కలెక్టర్ గారు చిన్న రూమ్‌లో కూర్చున్నారు. వారికి

నలుగురు అధికారులు మాత్రమే ఉన్నారు. వారితోనే నలభై పనులు చేయించాల్సి వస్తోంది. దానికి ఉన్న పర్యవసానాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనతో ముందుకు పోవాలని తెలియజేస్తున్నాను.

శాస్త్రీయంగా ఉండాలనీ, ప్రజలకు ఇబ్బంది ఉండకూడదని కాంగ్రెస్ పక్షాన మరియు ఎమ్మెల్యేల వారిగా కూడా రిటెన్ డ్యాకుమెంటరీ ఎవిడెన్స్‌తో రిప్రజెంటేషన్ ఇచ్చాము. అశాస్త్రీయంగా ఎలా పడితే అలా కేకుని కట్ చేసినట్లుగా రాష్ట్రాన్ని కట్ చేసుకుని ఆ నెంబర్ గేమ్ కోసమో, రాజకీయ ప్రయోజనాల కోసమో ముందుకు పోయారనే అపవాదు అనుకోండి లేదా కంప్లైంట్ ప్రజల్లో ఉంది. కావున, దానిని లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది. చేసిన దానిని రెక్టిఫై చేసుకునే మెకానిజమ్ ఉన్నదా? ఆ మెకానిజమ్‌ని ఆపరేట్ చేసే సిస్టమ్ ఉన్నదా? ప్రజల, ప్రజాప్రతినిధుల అనుమానాలను నివృత్తి చేయగల్గుతామా? సంవత్సరం తరువాత వచ్చిన ఫీడ్ బ్యాక్ వల్ల ఎలాంటి సమస్యలు తలెత్తుతున్నాయి, వాటిని ఏరకంగా ఎదుర్కుంటామనే హోమీ కానీ, స్పష్టమైన లిఖిత పూర్వక సమాధానం నోట్‌లో వస్తుందని అనుకున్న ప్పటికీ రాలేదు.

బిల్డింగ్‌లు, కోట్లాది రూపాయలు ఇస్తున్నప్పటికీ మ్యాన్ పవర్‌ని ఎప్పుడు రిక్రూట్ చేస్తాము? పూర్తి స్థాయి అధికారుల పర్యవేక్షణ ఆ ప్రాంతంలో కొనసాగక పోవడం వల్ల ఇది శాస్త్రీయంగా జరగలేదని, రాజకీయ కోణంలో, రాజకీయ లబ్ధి కోసం జరిగిందేమో అనేది అనుమానం.

సభలో ఉన్న ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు సబ్జెక్టుకు రిలేటెడ్ అనుకుంటాను. The foremost criteria for reorganizing of districts ఏరియా అధ్యక్షా. అలాంటప్పుడు అంత పెద్ద విస్తీర్ణం ఉన్న హైదరాబాదును ఎందుకు టచ్‌చేయ లేదు. జనాభా, విస్తీర్ణం పరంగా చూసుకున్నా హైదరాబాద్‌ను డివైడ్ చేసినట్లైతే అనేకసమస్యలు పరిష్కారమయ్యేవి. కానీ, ప్రజా సమస్యల పరిష్కారం కాకుండా, ప్రజల ఆకాంక్ష, ఆలోచన కాకుండా, ప్రజలకు లాభం జరగాలని, ప్రజలకు వెసులుబాటు జరగాలని కాకుండా రాజకీయ లబ్ధి, రాజకీయ ఆలోచన కోసం, వారిని భుజాన వేసుకుని మోస్తున్న ఎమ్ఐఎమ్ కనుసైగల్లో ప్రక్రియా జరిగిందా అనే అనుమానం కలిగే అవకాశం ఉన్నది. మన ప్రభుత్వానికి అలాంటి అపవాదు రాకూడదు.

శాస్త్రీయంగా, డీసెంట్‌గా, కన్‌స్ట్రక్టీవ్‌గా, ఎథికల్‌గా జిల్లాల పునర్వవస్థీకరణ జరిగిందనుకోవాలంటే ఇలాంటి అపవాదు రాకుండా ఉండాల్సి ఉండే. ఇప్పటివరకు అలాంటి అపవాదు ఉంది. ఆ అపవాదు ప్రతి మనిషి మనసుని తొలుస్తోంది. ఈరోజు కొంగర దగ్గర కొత్తగా రంగారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్ కోసం జిల్లా ఆఫీసు కాంప్లెక్స్‌లను కడుతున్నారు. ఎక్కడి కొంగర, బంగారం లాంటి రంగారెడ్డి జిల్లా, ఇంత మంచి జిల్లా, ఇంత పెద్ద జిల్లా, రాష్ట్రానికి అన్ని రకాల వనరులను ఇస్తున్న జిల్లా యొక్క ఆఫీసులను కొంగరలో ఎందుకు కడుతున్నారంటే కొంత మంది రియల్ ఎస్టేటు వ్యాపారుల విలువ పెరగడానికి చేసే ప్రయత్నంలో భాగంగా అక్కడ కలెక్టర్ ఆఫీసు కాంప్లెక్సులు కడుతున్నారని అన్ని పత్రికల్లో, అన్ని అనాలిసిస్‌లతో వచ్చిన విధంగా మన ప్రభుత్వానికి కొన్ని మరకలు, అపవాదులు రాకుండా ఉండాల్సి ఉండే.

జిల్లాల ఏర్పాటు చరిత్రలో నిలిచిపోయే అంశం. ఈ 5 లక్షల నుంచి 35 లక్షలు లేదా స్క్వేర్ కిలోమీటర్లు ఎక్కడి వరకు ఉండాలనే విషయంలో సరిగ్గా లేకుండా వయలేషన్ జరిగిందనేది వాస్తవం. ఇంతకు ముందు సభ్యుడు చెప్పినట్లుగా జిల్లాల విభజన జరిగితే ప్రజలకు ఎంతో లాభం జరుగుతుందని పెద్ద ఎత్తున హైప్ క్రియేట్ అయింది. కానీ, ప్రజలు ఆశించిన విధంగా ఇంప్లిమెంటేషన్ జరగలేదని, ప్రజలకు లాభాలు చేరుకోలేదనేది వాస్తవమని మీ ద్వారా గుర్తుచేస్తున్నాను.

ఈరకంగా ముందుకు పోతున్న సందర్భంలో కొన్ని డివిజన్స్ చేశారు. డివిజన్స్ ఏర్పాటు చేసే విషయమై కొన్నింటిని మీరనుకున్న ప్రకారం, మరికొన్నింటికి ప్రజాప్రతినిధుల నుంచి రిక్వెస్ట్స్ రాగా, మీరు అక్కడ కూడా కొన్ని మార్పులు చేశారు. మనసుంటే మార్గం ఉంటుందన్నట్లుగా వాళ్ల ప్రజాప్రతినిధులు అడిగిన చోట చాక్లెట్లు, బిస్కెట్లు ఇచ్చినవిధంగా డివిజన్స్ ఇచ్చారు. డివిజన్స్ నిజంగా అవసరం ఉండి, ప్రజల వెసులుబాటుకు అనువుగా ఉన్న డివిజన్స్ కోసం ప్రజలు పెద్దఎత్తున ఉద్యమాలు చేశారు.

కల్వకుర్తి డివిజన్ కావాలని 25-30 రోజుల పాటు సభ్యులు వంశీచంద్‌రెడ్డి గారు, ప్రజలు, పెద్దఎత్తున దీక్ష చేసినప్పటికీ, ప్రజా సంఘాలు, రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఎన్నో సార్లు మొరపెట్టుకున్నప్పటికీ దానిని కన్సిడర్ చేయలేదు. కల్వకుర్తి వాతావరణం, పరిస్థితి కూడా తెలుసు. ఇది జెన్యూన్, ఇది మా జిల్లాకు సంబంధించినది. నేను అక్కడికి వెళ్లి సభ్యులు వంశీ చంద్ రెడ్డి గారికి సంఘీభావం తెలియజేసి అక్కడి ఏరియాను, మండలాలను పరిశీలిస్తే కల్వకుర్తి డివిజన్‌గా చేయడం జెన్యూన్‌గా ఉన్నది. కానీ అది చేయలేదు. 25 కొత్త డివిజన్స్‌ని చేశారు. వాటిలో కొన్నింటిని చూస్తే ఎందుకు చేశారని, కల్వకుర్తిని చూస్తే ఎందుకు చేయలేదని అనిపిస్తుంది.

12.50 మ. దీనితోపాటు శాఖలోని ఏ ఆఫీసులోనైనా సగానికి పైగా ఉద్యోగాలు ఖాళీగా వున్న విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. కుకవిద్యార్థులు, నిరుద్యోగులు ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయమని అడుగుతున్నారు. అడ్మినిస్ట్రేషన్ కన్‌స్ట్రక్టివ్‌గా, ఎఫెక్టివ్‌గా, ఎఫిషియంట్‌గా ముందుకు పోవడానికి మ్యాన్‌పవర్

అవసరం, కానీ మ్యాన్‌పవర్ లేదనేది ప్రస్ఫుటంగా కనపడుతున్నది. మన రాష్ట్రంలోని జిల్లాలను పునర్విభజన చేయకముందే the biggest hurdle for the reorganization of districts అంటే, ఈ మ్యాన్‌పవర్ లేకపోవడమని తెలియజేస్తున్నాను. ఇప్పటి వరకు ఎక్కడా కూడా ఖాళీలను భర్తీ చేయలేదు. కనుక అన్ని Head of the Departments లో అధికారులు లేనందున, ఇబ్బందులు వస్తున్న వాటిని తొలగించాల్సిన అవసరం వుంది. కనుక ఈ విషయాలను ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయాలను తెలియజేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

దీనితోపాటు టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్‌లో లోకల్, నాన్-లోకల్ సమస్యలు ప్రస్ఫుటంగా తేటతెల్లమయ్యాయి. లోకల్, నాన్-లోకల్ విషయాల్లో సమస్యలు వస్తాయని కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎన్నిసార్లో మొరపెట్టుకున్నాము. సమైక్యాంధ్ర రాష్ట్రం వున్నప్పుడు, అదేవిధంగా ఇప్పుడు అలంపూర్, కర్నూలు మరియు కోదాడ, ఖమ్మం ప్రాంతాల్లోని వారికి లోకల్, నాన్-లోకల్ సమస్యలు వున్నాయనే విషయాలను గౌరవ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారికి మొరపెట్టుకున్నప్పుడు, ఈ విషయంపై వారు స్పందించి చీఫ్ సెక్రటరీ గారికి ఈ విషయాలను తెలియజేశారు. రెండు రాష్ట్రాల సమస్య కనుక రెండు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలు, రెండు రాష్ట్రాల జి.ఏ.డిలు చర్చించుకోవాల్సిన అవసరం వుంది. కానీ మూడున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ, రెండు, మూడు సార్లైనా చర్చా సమావేశాలు జరగలేదు, ఫలితం రాలేదు. కానీ మూడు సంవత్సరాల అకడమిక్ ఇయర్‌లో, మూడున్నర సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేస్తున్న వారికి లోకల్, నాన్‌లోకల్ సమస్య రావడం వల్ల అనేక మంది విద్యార్థులు విద్యను, నిరుద్యోగులు ఉద్యోగాలు కోల్పోతున్నారు. అదేవిధంగా ప్రస్తుతం జరిగిన జిల్లాల పునర్వవస్థీకరణలో టి.ఆర్.టి విషయంలో ఒక జిల్లా వారు మరొక జిల్లాలో నాన్ లోకల్ అవుతున్నారు. గతంలో నాన్‌లోకలైన వారు ఇప్పుడు లోకల్ అవుతున్నారు. కనుక ఇటువంటి కన్ఫ్యూజన్ ఏర్పడుతున్నది. కనుక సుప్రీమ్ కోర్టు కూడా లోకల్, నాన్-లోకల్ విషయంలో తీర్పు ఇచ్చింది. కనుక దీనిని నిపృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంది.

ప్రస్తుతం నాల్గవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఏ ప్రాంతంలో చదివారో, దానిని బట్టి లోకల్, నాన్-లోకల్ నిర్ణయిస్తున్నారు. కనుక ఈ విషయంలో కడియం శ్రీహరి గారికి మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. చాలామంది విద్యార్థులు విద్య కోసం, నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఇబ్బందులు పడుతున్నారు. మీరు అంటున్న విధంగా 1974 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం వెళ్లాల్సిన అవసరం వుంది, కానీ ఈ విషయంలో వీలైనంత తొందరగా పర్యా చేసి, ఆ సమస్యను పరిష్కరించి వేలాదిమంది విద్యార్థుల, నిరుద్యోగుల ఆందోళనలను నిపృత్తి చేసి, వారి భావి జీవిత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరుతున్నాను.

కేంద్ర ప్రభుత్వం నుంచి కానీ, అంతర్జాతీయ సంస్థల నుంచి కానీ, నాబార్డ్ వంటి ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి కానీ మన రాష్ట్రంలో చేపట్టే కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందాలంటే, వారికుండే geographical jurisdiction ప్రకారం, గతంలో పది జిల్లాలుంటే దాని లెక్కలే వారి వద్ద వుంటాయి. కేంద్ర ప్రభుత్వం 31 జిల్లాలను ఆమోదించనంత వరకు, కేంద్ర ప్రభుత్వం నుంచి కానీ, అంతర్జాతీయ సంస్థల నుంచి కానీ, నాబార్డ్ వంటి ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి వచ్చే నిధులు పరిపూర్ణంగా రావు, కనుక వ్యవస్థ అస్తవ్యస్తంగా వుంటుంది, కనుక ఈ విషయంలో క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం వుంది. సంవత్సరం, మూడు నెలలు అవుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం గెజిట్‌లో 31జిల్లాలను ఎందుకు పెట్టలేదు. కేంద్రంలో వున్న బి.జె.పి ప్రభుత్వాన్ని, నరేంద్రమోడీ గారి ప్రతి విషయంలో అభినందిస్తూ, వారు ఏమి చెబితే ఆ విషయాలపై ముద్దతు తెలుపుతూ, ఆ ప్రభుత్వం చేపట్టిన జి.ఎస్.టి విషయంలో కానీ, డీమానిటైజేషన్ విషయంలో యావత్ భారతదేశం కోడైకూస్తున్నప్పటికీ ముద్దతు తెలిపాము. చారిత్రాత్మకమైన నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించడంలో విఫలమయ్యామనే అనుమానం కలుగుతున్న విషయాలను నిపృత్తి చేయాల్సిన అవసరం వుంది.

ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం పది జిల్లాల వారిగానే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇస్తున్నది. ఈ విధంగా కొనసాగితే, అంటే పది జిల్లాలైతే పది కోట్ల రూపాయలు మాత్రమే వస్తాయి, 31జిల్లాలైతే 31కోట్ల రూపాయలు వస్తాయి. కనుక కేంద్రంలో పది జిల్లాలు మాత్రమే వున్నాయని రిజిస్టరై వున్నంత వరకు తక్కువ నిధులు వచ్చే అవకాశాలు వున్నాయి. కేంద్ర ప్రభుత్వం 31 జిల్లాలను గుర్తిస్తే ఎక్కువ నిధులు వచ్చి, ఎక్కువ వెసులుబాటు వుండే అవకాశం వుంది. కనుక యూనియన్ గెజిట్‌లో పబ్లిష్ చేయడానికి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఏమిటని అడుగుతున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు నోట్ ఇచ్చారు, మంత్రి గారు నోట్‌ని ఇచ్చి వుంటే, వేరే విధంగా ఆలోచించుకునే వారమని తెలియజేస్తున్నాను. కనుక ఈ విషయాలపై కేంద్ర ప్రభుత్వం వద్దకు అఖిలపక్షం కానీ, సంబంధిత అధికారులు వెళ్లి, రాష్ట్రంలో 31 జిల్లాలైనవాటిని కన్సిడర్ చేయనందున ఆర్థికంగా, వివిధ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి వస్తున్న నిధులు సరిగా రావడం లేదు, కనుక ఈ విషయాలను కన్సిడర్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని మీద్వారా తెలియజేస్తున్నాను.

హైకోర్టు టి.ఆర్.టి పరీక్షని 31 జిల్లాల్లో కాకుండా, పది జిల్లాలకు మాత్రమే కన్సిడర్ చేయాలని తీర్పు ఇచ్చింది. ఈరోజు నిరుద్యోగ

యువతకు కానీ, విద్యార్థులకు కానీ, వారి తల్లిదండ్రులందరికీ జవాబుదారైనటువంటి ప్రజాప్రతినిధులైన మాకు కానీ, కోర్టు తీర్పు ఇచ్చిన విధంగా, కేంద్ర ప్రభుత్వం కూడా చేస్తే ఎలా అని అడుగుతున్నాను. ఎందుకంటే, చాలాసార్లు కోర్టు చాలా విషయాల్లో మొట్టికాయలు వేసిన సంఘటనలు చూస్తున్నాము. అదేవిధంగా పది జిల్లాలను మాత్రమే కన్సిడర్ చేస్తారని, we are not accepting 31 districts reorganization అని కేంద్ర ప్రభుత్వం అంటే ఏమిటి పరిస్థితని అడుగుతున్నాను. కనుక మొత్తం వ్యవస్థ అంతా మరల తిరోగమన దిశలో వెళ్లాల్సి వస్తోంది. కనుక ఆ రకమైన ఆందోళనను, అనుమానాలను నివృత్తి చేయడానికి స్పష్టమైన హామీతో ప్రభుత్వం ముందుకు రావాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాను. అదేవిధంగా ప్రస్తుతం విభజించిన జిల్లాల్లో వందశాతం కొన్ని జిల్లాల రిక్వెస్ట్‌లను కన్సిడర్ చేశారు, కాని కొన్నిచోట్ల లేని జిల్లాలను అశాస్త్రీయంగా రాజకీయ అవసరాల కోసం ఏర్పాటు చేశారు. అంటే, రాబోయే ఎన్నికల్లో ఒక ఎమ్.ఎల్.ఏను ఓడించాలన్న ఉద్దేశంతో, అంటే, ఉదాహరణకి సంపత్ గట్టిగా వున్నందున ఎన్నికల్లో ఓడించాలన్న ఉద్దేశంతో, జిల్లాలని కేకులాగా కోసి, రాజకీయంగా డిస్టర్బ్ చేసేటటువంటి, స్వార్థపూరిత రాజకీయ కుట్ర దాగివుందేమోనన్న భావన జిల్లాల పునర్విభజనలో అనుమానం అందరికీ వస్తున్నది. కనుక వీటిని నివృత్తి చేయడానికి, అదేవిధంగా శాస్త్రీయంగా మాకు అందించిన గైడ్‌లైన్స్ ప్రకారం వెళ్లి వుంటే, ఈరోజు ప్రభుత్వానికి ఈ విమర్శలు, మరకలు అంటేవి కావు. కాని ఒక చారిత్రాత్మక విప్లవాత్మక ప్రక్రియ కొనసాగేటప్పుడు, చాలా పారదర్శకంగా చేసి వుంటే, ప్రభుత్వానికి ఇంకా గొప్ప, మంచి పేరు వచ్చేది, ప్రజలకు మెలుబాటు వుండేది. కాని ఆ విధంగా కాకుండా పూర్తిగా రాజకీయ ఉద్దేశంతో.....

(మైక్ కట్ చేయబడింది)

1.00 మ.

జనాబ్ జఫ్ఫర్ హుసేన్ (Janab Jaffar Hussain): మాన్యశ్రీ చైర్మన్ సార్! ఈ రోజు Short Discussion ఉంది, ఇది చాలా ముఖ్యమైన విషయం. ఈ రోజు ఎన్ని కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారో, ఎన్ని కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేశారో, ఎన్ని కొత్త మండలాలు ఏర్పాటు చేశారో, ఎన్ని కొత్త రెవెన్యూ గ్రామాలు ఏర్పాటు చేశారో, ఎన్ని కొత్త పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశారో, ఎన్ని కొత్త పోలీస్ సబ్ డివిజన్లు ఏర్పాటు చేశారో, ఎన్ని కొత్త పోలీస్ సర్కిల్ ఆఫీసులు ఏర్పాటు చేశారో, ఎన్ని కొత్త పోలీస్ డివిజన్లు ఏర్పాటు చేశారో, ఎన్ని కొత్త పోలీస్ జోన్లు ఏర్పాటు చేశారో, ఎన్ని కొత్త పోలీస్ రేంజ్‌లు ఏర్పాటు చేశారో, ఎన్ని కొత్త పోలీస్ ఐజీ ఆఫీసులు ఏర్పాటు చేశారో, ఎన్ని కొత్త పోలీస్ డీఐజీ ఆఫీసులు ఏర్పాటు చేశారో, ఎన్ని కొత్త పోలీస్ ఎస్ప

మండలాలు, కొత్తరెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసిన విషయం చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. రాష్ట్రంలో 5,6 జోన్ల వ్యవస్థ కొనసాగుతున్నది.

ఉద్యోగుల బదిలీలో వచ్చే సమస్యలను గుర్తించకుండా, జిల్లాల వారీగా ఉండే టీచర్ల నియామకం, బదిలీల ప్రక్రియను పట్టించుకోకుండానే జిల్లాలను ఏర్పాటు చేశారు. దాని మీద ఈ రోజు అనేక రకాల సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. మనం కొత్త జిల్లాలను, కొత్త మండలాలను, కొత్త ఆర్డీఓ సెంటర్లను ఏర్పాటు చేసుకొని 14నెలలు అవుతున్నది. డి.ఇ.ఓ.లను మరియు ఇతర ఆఫీసర్లను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసుకోలేదు. దాని కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వారిని పూర్తి స్థాయిలో నియమించాల్సిందిగా కోరుతున్నాను. 5 జిల్లాలకు కలిపి ఒక పార్లమెంట్ సభ్యుడు ఉండడం వల్ల, 5 జిల్లా కలెక్టర్లతో, 5 జిల్లాపరిషత్ ఛైర్మన్లతో, 5 జిల్లాల కమీషనర్లతో, ఎస్.పిలతో ఆయన ఒక్కడే మాట్లాడాలి, 5 జిల్లాల రెవ్యూ మీటింగులకు కూడా ఒక్కరే వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నది. ఉదాహరణకు భువనగిరి పార్లమెంట్ సభ్యుడు, రంగారెడ్డి జిల్లా, సూర్యాపేట్ జిల్లా, జనగామా జిల్లా, నల్గొండ జిల్లా, సిద్ధిపేట జిల్లాలోని ఏ అంశానైనా ఆయన ఒక్కడే చూసుకోవాలి. ఇలాంటి విషయాలను మనం పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల, జిల్లాల ఏర్పాటులో ఇబ్బందులు వస్తున్నాయి.

పాలకుర్తి అసెంబ్లి ఎంఎల్ఏ మూడు జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. మునుగోడు లాంటి అనేక జిల్లాల్లో ఒక ఎంఎల్ఏ రెండు నియోజకవర్గాలను చూసుకోవాల్సి వస్తున్నది. ఒక పార్లమెంట్ సభ్యుడుకి ఒక జిల్లాను ఇచ్చినట్లయితే, ఎంఎల్ఏ సహకారంతో జిల్లాను చాలా బాగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. ఆ రకంగా ఎందుకు ఆలోచన చేయలేదని అడుగుతున్నాను. కొన్ని పొరపాట్లు జరిగాయి. రంగారెడ్డి జిల్లాలో మాడుగుల మండలం, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీసుకు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్నది. హైదరాబాద్‌కు 50 కిలోమీటర్లు దూరంలో ఉన్న చింతపల్లి మండలంలో ఉన్న కొన్ని గ్రామాలను నల్గొండ జిల్లాలో వేశారు. ఆ గ్రామాలు హైదరాబాద్‌కు చాలా దగ్గర అవుతాయి. నల్గొండ జిల్లాకు దగ్గర ఉన్న గ్రామాలను హైదరాబాద్‌లో కలిపారు. ఈ రకంగా బౌగోళికమైన విషయాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా జిల్లాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు పంచాయితీరాజ్ వ్యవస్థ మొత్తానికే పనికి రాకుండా పోయింది. జిల్లా పరిషత్ ఛైర్మన్లు ఉత్సవ విగ్రహాలు అయిపోయారు. ఇంకా వారికి ఒక సంవత్సరం సమయం ఉన్నది. ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలను అసలు పట్టించుకునే పరిస్థితి లేదు. ఈ రకంగా ఉన్న పరిస్థితిలో పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలో ఉన్నటువంటి వైద్యం, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యుత్, పరిశ్రమలాంటి అనేక విభాగాల వ్యవస్థను ఇంకా పూర్తి స్థాయిలో నియమించాలి. నారాయణపేట్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వరకాల ఆర్డీఓ సెంటర్ కావాలని అక్కడి ప్రజలు అడుగుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఇటీవల అక్కడకు వెళ్లినప్పుడు ఇవన్నీ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. నారాయణ్‌పేట్ జిల్లా కేంద్రం కావాలని స్థానిక ఎంఎల్ఏలతో సహా అందరూ అడిగినప్పటికి కూడా అది జరగలేదు. వరంగల్ రూరల్ జిల్లాను ఎక్కడ ఏర్పాటు చేస్తారో స్పష్టత లేదు. వరంగల్‌ను రెండు భాగాలుగా విభజించి అక్కడో జిల్లా ఇక్కడో జిల్లా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజల నుంచి ఒత్తిడి రావడంతో అది కూడా ఉపసంహరించుకొని వరంగల్ టౌన్‌ను ఒక జిల్లా క్రింద పెట్టారు.

1.10 మ. వరంగల్ రూరల్ జిల్లా హెడ్‌క్వార్టర్ ఎక్కడ ఉంటుందో ఇంతవరకూ నిర్ణయం తీసుకోలేని పరిస్థితిలో ఉన్నాము. వర్క్ టు రూల్ అని పెట్టారు. చాలా మంది పోలీసులు, హోంగార్డులు, సొంత ఊరును వదిలిపెట్టి వేరే జిల్లాలలో నివాసం ఉండే పరిస్థితి ఏర్పడింది. ఇంతకు ముందు రమయి బాలకిషన్ గారు చెప్పినట్లు, 14 నెలల నుండీ పోలీసులు, హోంగార్డులు చెట్ల కింద ఉంటున్నారు. కాబట్టి, వర్క్ టు రూల్ విషయంలో కొన్ని మార్పులు చేసి, ప్రభుత్వోద్యోగులకు సంబంధించి, జనరల్ ట్రాన్స్‌ఫర్స్‌కి అనుమతి ఇచ్చి, ఆప్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. ఉద్యోగస్తులను ట్రాన్స్‌ఫర్స్ చేయవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. నీతి ఆయోగ్ ఫైనల్ నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా తీసుకున్నట్లయితే, కేంద్రం నుండి అన్ని రకాల సహాయసహకారాలు మనకు అందుతాయి. ఈ రాష్ట్రం తీసుకున్న నిర్ణయాన్ని కేంద్రం తప్పక అంగీకరిస్తుంది. అందులో డౌట్ లేదు. చిన్న రాష్ట్రాలు చాలా ఉన్నాయి. చిన్న రాష్ట్రాలలో చిన్న జిల్లాలు కూడా ఉన్నాయి. మనకు కూడా ఏ రకమైన ఇబ్బందీ ఉండదు. ఏ రకమైన అనుమానాలు ఉండవలసిన అవసరం లేదు. చిన్న జిల్లాలు, చిన్న మండలాలు, చిన్న ఆర్డీఓ సెంటర్స్ ఏర్పాటు చేసుకున్నాము. పరిస్థితిని గాడిన పెట్టవలసిన అవసరం ఉంది. పది జిల్లాలలో సిబ్బంది కూడా చాలా తక్కువగా ఉంది కాబట్టి సిబ్బందిని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అనేక జిల్లాలలో ఇంఛార్జ్ ఆఫీసర్స్‌తో పనిని ముందుకు నడిపిస్తున్నారు. కాబట్టి ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా సిబ్బందిని నియమించాలి. రెవెన్యూకి సంబంధించి తహశీల్దార్లు, డెప్యూటి తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్స్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్స్, వీఆర్ఓలకు సంబంధించి మొత్తం 39,805 పోస్టులుండాలి. జిల్లా కేంద్రాలలో సుమారు ఆరు వేల పోస్టులు తక్కువగా ఉన్నాయి. కాబట్టి, జిల్లా కేంద్రాలకు కావలసిన సిబ్బందిని నియమించాలి. ఆ జిల్లా కేంద్రాలు సమర్థవంతంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటే ప్రజలకు మరింత మేలు జరుగుతుంది.

ఈ విషయంలో యుద్ధ ప్రాతిపదికన నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వ కార్యాలయాల కోసం భూసేకరణ, ఇతరత్రా కార్యకలాపాలు ఒకవైపు జరుగుతున్నాయి, కొన్ని ప్రదేశాలలో ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి ఫౌండేషన్ స్టోన్ వేయడం జరిగింది. ఇంకా చాలా జిల్లాలలో ఫౌండేషన్ స్టోన్ వెయ్యాలి. ఈ ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాల వ్యవహారం, స్థలసేకరణ వంటి విషయాలు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనువుగా ఉండకూడదు. రియల్ ఎస్టేట్ కోసమే భూముల స్థలాలు, ఎంపిక జరుగుతున్నాయనే వార్తలు వస్తున్నాయి. వాటికి తావు ఇవ్వకుండా, ప్రభుత్వం, జిల్లా ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లయితే ప్రజలు అప్రిషియేట్ చేస్తారు. ఆ విషయమై ఖచ్చితంగా మనం ఆలోచించాలి. ఎట్టి పరిస్థితులలో రియల్ ఎస్టేట్‌కు, ల్యాండ్ స్కాండిల్‌కు అవకాశం లేని విధంగా చర్యలు తీసుకోవాలి. పోలీస్ స్టేషన్లలో కూడా సిబ్బంది తక్కువగా ఉంది, మండల కార్యాలయాలలో కూడా సిబ్బంది తక్కువగా ఉంది. కాబట్టి కావలసినటువంటి సిబ్బంది కోసం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. కొత్త జిల్లా కేంద్రాలలో వసతులు లేక ప్రభుత్వ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ, ఉద్యోగాలు చేస్తున్నారు. ఉద్యోగులకు సంబంధించిన వసతుల విషయంలో చొరవ తీసుకోవాలి. క్షేత్రస్థాయి సిబ్బందికిసంబంధించి కూడా కొరత లేకుండా చూడాలి. అదే విధంగా మండలాలను ఏర్పాటు చేశాము. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వికేంద్రీకరణ జరగవలసిన అవసరం ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడానికి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. రెవెన్యూ సిస్టమ్‌కి సంబంధించి, ప్రజల దగ్గరకు పాలన అన్న నినాదంతో, కొత్త జిల్లాలు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలు ఏర్పాటు చేసుకున్నప్పుడు హెల్త్‌కి సంబంధించిన విషయంలో, రానున్న రోజుల్లో, ఎక్కువ సెంటర్స్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. పరిపాలన సంస్కరణలకు సంబంధించి వైద్యం విషయంలో ప్రధానంగా నిర్ణయం తీసుకోవాలి. కొత్త జిల్లాల విషయంలో, కొత్త ఆర్‌డీఓ సెంటర్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం మనల్ని తప్పక అభినందిస్తుంది. కేంద్రప్రభుత్వం అన్ని రకాల సహాయసహకారాలు తెలంగాణ రాష్ట్రానికి అందజేస్తోంది. కొత్త జిల్లాలు, కొత్త మండలాలు, కొత్త ఆర్‌డీఓ సెంటర్ల ద్వారా మన పరిపాలనను గ్రామ ప్రాంతాలకు తీసుకెళ్లే విధంగా ప్రయత్నం చేద్దాము. అందుకు బీజేపి తమ సహాయసహకారాలను అందిస్తుందని తెలియజేస్తూ చెబుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటవీరయ్య:- అధ్యక్షా, ఈ షార్ట్ డిస్కషన్‌లో మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పరిపాలన వికేంద్రీకరణకు సంబంధించి, 1987లో ఎన్.టి.రామారావు గారు మండలవ్యవస్థతో శ్రీకారం చుట్టడం జరిగింది. ఆ రోజు కోఆపరేటివ్ వ్యవస్థలో కూడా 3-4 విభాగాలుంటే, వాటిని ఒకేగొడుగు కిందకితీసుకురావడం జరిగింది. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మంచి వ్యవస్థను నెలకొల్పే విధంగా ఎన్.టి.రామారావు గారు ప్రయత్నం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం కూడా జిల్లాల ఏర్పాటుచేసి, పాలనను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు తీసుకుంటున్న చర్యలను మేము వ్యతిరేకించడం లేదు. కాకపోతే ఒక జిల్లాలో నలభై లక్షల మంది జనాభా ఉంటే, మరొక జిల్లాలో అయిదు లక్షల జనాభా ఉంటున్నారు. ఇంకొన్ని కొత్త జిల్లాలు ఏర్పాటు కావలసిన అవసరం ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో నారాయణ్‌పేట్‌ను కొత్త జిల్లా చెయ్యాలని, ములుగులో ఆదివాసి జిల్లా కావాలని, మా దగ్గర అయిదు లక్షల జనాభా ఉన్నప్పుడు, కొత్త జిల్లా ఎందుకు చేయలేదని మా సత్తుపల్లిలో అన్ని పార్టీలు ఆందోళన చేయడం జరిగింది. ఇటువంటి విషయంలో, ప్రభుత్వం, జనాభాకి సంబంధించి వ్యత్యాసాలను సరిచేయడానికి ఏమైనా అవకాశం ఉందా అని అడుగుతున్నాను. డీలిమిటేషన్ అయినట్లయితే కొంత సౌలభ్యం ఉండేది. ఒక నియోజకవర్గం ఒక జిల్లాలోనే ఉండడానికి అవకాశం ఉండేది. కాని ఈ రోజు డీలిమిటేషన్ ఆలస్యం అవ్వడం వల్ల పార్లమెంట్, నియోజకవర్గాల పరిధిలలో రెండు, మూడు జిల్లాలున్నాయి. ఇల్లెందు నియోజకవర్గం ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో ఉంటుంది. డీలిమిటేషన్ ఆలస్యం అవ్వడం వల్ల ఇబ్బంది వచ్చింది. దీనిని ఏ రకంగా సరిచేస్తారో చెప్పాలి. భవిష్యత్‌లో ప్రభుత్వం ఈ విషయంలో తగు జాగ్రత్తతో వ్యవహరించాలని కోరుతున్నాను. ఐటీడీఏలు కూడా మైదాన ప్రాంతాలలో, గిరిజన ప్రాంతాలలో ఉన్నాయి. షెడ్యూల్డ్ ఏరియాలోని గిరిజనుల కోసం ఏర్పాటు చేసిన ఈ ఐటీడీఏలు కూడా జిల్లాల విభజనతో ఇబ్బందికరంగా మారుతున్నాయి. ఐటీడీఏలను ఏ విధంగా సరిచేస్తారో ప్రభుత్వం చెప్పాలి. మండలాలకు సంబంధించి, నాలుగైదు గ్రామాలకు ఒక మండలం ఉంది. కొన్ని చోట్ల 23-24 గ్రామపంచాయతీలున్నా మండలాల విభజన జరగకుండా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం 5-6 గ్రామాలకు ఒక మండలాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడింది. కల్లూరులో 28 గ్రామ పంచాయతీలున్నాయి. ఆ విధంగా విభజించని మండలాలు కొన్ని ఉన్నాయి. ఈ వ్యత్యాసాన్ని ఏ విధంగా సరిచేస్తారో ప్రభుత్వం చెప్పాలి. జోనల్ వ్యవస్థకు సంబంధించి, పాత జిల్లాల ప్రకారంగా, వ్యవస్థను నడపాలని ప్రయత్నం జరుగుతోంది. జోనల్ వ్యవస్థను ఏ రకంగా మనం తీసుకుంటున్నామనే విషయమై ప్రభుత్వం దృష్టిసారించాలి. కొత్త జిల్లాలు ఏర్పాటు అయిన తరువాత ఏఆర్ కానిస్టేబుల్స్, హోమ్‌గార్డులు వర్క్ టు ఆర్డర్ పేరుతో 14 నెలల నుండి ఇతర ప్రదేశాలలో పనిచేస్తున్నారు. కుటుంబం ఒక చోట,

వీరు ఒక చోట ఉంటున్నారు. వారిని సొంత జిల్లాలకు తీసుకొచ్చే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలి. అన్ని జిల్లాలలకు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఇచ్చే విధంగా, అదే విధంగా సరిపడు సిబ్బందిని నియమించుకునే విధంగా చూడాలి. నూతన బిల్డింగ్స్ కట్టుకుంటున్నాము. గ్రీవెన్స్ డే అని మనం పెడుతున్నాము. సెక్రటేరియేట్ స్థాయి నుండి మండల స్థాయి వరకూ కూడా ప్రజల యొక్క విజ్ఞాపనలు స్వీకరించే విధంగా ప్రత్యేకమైన సెల్‌ను ఏర్పాటు చెయ్యాలి.

1.20 మ. ఇచ్చిన విజ్ఞాపనలను వ్యక్తిగతంగానైతే ఏమీ చేయలేం కానీ సాంఘిక అవసరాల కోసం ఇచ్చిన వాటిమీద ఏ రకంగా ఈ గ్రీవెన్స్ సెల్స్ నూతన వ్యవస్థలో ఎలా పనిచేస్తున్నాయనే దానిమీద కూడా దృష్టి పెట్టాల్సిన అవసరమున్నది. ఎందుకంటే గ్రీవెన్స్ సెల్స్ సక్రమంగా పనిచేయకపోవడం వలన బాధితులు సెక్రటేరియట్ స్థాయిలో గానీ, కలెక్టరేట్ స్థాయిలో గానీ ఇబ్బందులు పడుతున్నారు. సెక్రటేరియట్‌లో కూడా గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటుచేసే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. కొత్త కలెక్టరేట్ భవనాల నిర్మాణానికి సంబంధించి మా ఖమ్మం నడిబొడ్డులోనే 12, 13 ఎకరాల స్థలంలో జిల్లా పరిషత్ క్వార్టర్స్, ఆర్ అండ్ బి మరియు కలెక్టరేట్ ఉన్నది. కానీ ఇప్పుడు ఖమ్మానికి ఆరుకిలోమీటర్ల దూరంలో కొత్త కలెక్టరేట్ నిర్మాణానికి స్థలాన్ని చూస్తున్నారు. అలాగే మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా వదమూడు ఎకరాలలో కలెక్టర్ కార్యాలయం మరియు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల నిర్మాణం గురించి నిన్న అఖిలపక్షం దరఖాస్తు ఇచ్చారు. ప్రభుత్వం కూడా ఇటువంటి విషయాలలో అవసరమైతే ఇంకొకసారి పరిశీలించి అనువుగా లేకపోతే మనం పంపాలి తప్ప అవకాశం ఉన్న చోట కూడా ఎందుకని నగరానికి దూరంగా కొత్త నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు? నూతన కలెక్టరేట్లు నిర్మించే సందర్భంలో తప్పనిసరిగా మారుతున్న కాలానికి అనుగుణంగా భవనాలు నిర్మించాల్సిందే గానీ నగర నడిబొడ్డున అవసరమైనంత స్థలం ఉండి ఉమ్మడి జిల్లాలకు ఉన్న వాటిని ఇప్పుడు విభజించిన తరువాత ఊరుబయటకు పంపాల్సిన అవసరం లేదు. ఊరుబయట ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించే ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. కాబట్టి కలెక్టరేట్ భవన నిర్మాణ విషయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఎక్కడెక్కడైతే సిబ్బంది లేకుండా ఇబ్బందికరంగా ఉన్నదో క్రమక్రమంగా ఈ సిబ్బంది నియామకాన్ని చేయాలి.

IAS,IPS అధికారుల నియామకాలను కూడా చేపట్టాలి. జిల్లాల విభజనలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి. కొత్త జిల్లాల ఏర్పాటు గురించి చేస్తున్న ఆందోళన గురించి ప్రభుత్వం ఏ రకంగా ముందుకు పోతున్నదో తెలియజేయాలని కోరుతూ, జనాభా వ్యత్యాసాన్ని సరిచేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూస్తూ పాత జిల్లా కలెక్టరేట్లు అందుబాటులో ఉన్నాయి కాబట్టి ఊరు బయట కొత్త కలెక్టరేట్లు కట్టనవసరం లేదు. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ముందు జాగ్రత్తగా వ్యవహరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య:- అధ్యక్షా, ఈరోజు పరిపాలనకు సంబంధించిన అంశం మీద మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాల ఏర్పాటు చేస్తున్నప్పుడు సిపిఎం పార్టీ స్వాగతించింది. ఎందుకంటే పరిపాలన ప్రజలకు చేరువగా ఉండాలనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. కానీ కొన్ని జిల్లాలను చూస్తుంటే ప్రత్యేకంగా హైదరాబాదు, మేడ్చల్ వంటి జిల్లాలలో 35 లక్షల మంది జనాభా ఉన్నారు. ఈ రెండు జిల్లాలు చాలా పెద్దవి. సిరిసిల్ల, జనగామ వంటి జిల్లాలలో 5 లక్షల జనాభా మాత్రమే ఉన్నారు. పరిపాలన సౌలభ్యం ఉండాలంటే మండలాలు, జిల్లా హెడ్ క్వార్టర్లు వంటివి అశాస్త్రీయంగా ఉన్నందున ఒకసారి పరిశీలించాల్సిన అవసరమున్నది. ఉదాహరణకు శాఖలవారీగా చూస్తే డీఆర్‌డీఏ, డ్వామా రెండూ పరిపాలనపరంగా వేరు, వేరు. రెండూ కలిపి ఒకటిగా పెట్టడం వలన ఒక జిల్లా స్థాయిలో ఏ శాఖకు ఆ శాఖ పరిపాలన అంటే మానిటరింగ్ గానీ డివిజన్ లెవల్ గానీ మండల్ లెవల్ గానీ చూసేందుకు వీలుంటుంది గానీ డ్వామా, డీఆర్‌డీఏలకు కలిపి ఒకే పి.డిగా పనిచేస్తున్న పరిస్థితి ఉన్నది. కాబట్టి అటువంటివి సరిచేయాల్సిన అవసరమున్నది.

కేరళ, త్రిపుర వంటి రాష్ట్రాలలో 73, 74 రాజ్యాంగం ప్రకారం పరిపాలనా సౌలభ్యం కోసం ఆ రాష్ట్రాలలో మా కమ్యూనిస్టు పార్టీ కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియ చేసింది. మన రాష్ట్రంలో కూడా చిన్న జిల్లాలు ఏర్పడ్డాయి. తరువాత పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న జిల్లాల అవసరమున్నదని నేను అభిప్రాయపడుతున్నాను. ముఖ్యంగా భద్రాచలం ఐటిడిఏలో పి.ఓగారు లేరు. ఎందుకంటే బడ్జెట్ సందర్భాలలో చర్చ జరిగిన సందర్భంలో ముఖ్యమంత్రిగారే IAS అధికారిని నియమిస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకు నియమించనందున చాలా ఇబ్బందికరంగా ఉన్నది. అట్లాగే ఏ.ఆర్ లేరు, వల్లిసిటీ ఆఫీసర్ లేరు. సోమవారం వచ్చిందంటే గిరిజనులు పి.ఓ గారి దగ్గరికెళ్లి దరఖాస్తు చేసుకుంటే సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకం లేదు. ఇదివరకు ఉన్న పి.ఓ. గారిని భద్రాద్రి, కొత్తగూడెం కలెక్టర్‌గా నియమించారు. వారు మంచి ఆఫీసర్. ఉమ్మడి జిల్లాలో ఉన్న గిరిజనులంతా భద్రాచలమే రావాలి అన్నప్పుడు అక్కడ IAS ఆఫీసర్ ఉంటే ప్రజల సమస్యలను పరిష్కరించడంతోబాటు మంచి పరిపాలన అందించడానికి వీలుంటుంది. అలాగే ఉట్నూరులో కూడా మంచి

పి.ఓ గారు ఉండేవారు. వారిని కూడా కలెక్టర్‌గా పదోన్నతి కల్పించినందుకు సంతోషమే గానీ అక్కడ కూడా ఒక IAS ఆఫీసర్‌ను నియమిస్తే పరిపాలనకు ఇబ్బంది లేకుండా ఉంటుంది.

పోలీసు శాఖకు సంబంధించి ఖమ్మం జిల్లాలో ఉన్న A.R కానిస్టేబుల్స్ అటు మహబూబాబాద్ గార్ల బయ్యారంలో ఉండాలి. భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మంలో ఉండాలి. అధికారులు కూడా ఏ డిపార్ట్‌మెంటుకు ఆ డిపార్ట్‌మెంటు ఉండే విధంగా చూడాల్సిన అవసరమున్నది. అలాగే జిల్లాల డిమాండ్ కూడా వచ్చింది. మా భద్రాద్రి ఏజెన్సీ చాలా ప్రముఖమైన పుణ్యక్షేత్రం. కాబట్టి భద్రాచలంను జిల్లా చేయాలని ఆందోళనలు కూడా చేశారు. కానీ ప్రభుత్వం కొత్త జిల్లాలను 31కే కుదించింది కాబట్టి కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికుంటే భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నది. ఏ డిపార్టుమెంటు ఆ డిపార్టుమెంటు కింద ఉండే విధంగా తక్షణం పరిపాలనా సౌలభ్యం చేయాల్సిన అవసరమున్నది. పోలీసులకు సంబంధించి కానిస్టేబుళ్లు గానీ, హోంగార్డులకు గానీ ఏ ప్రాంతానికి ఆ ప్రాంతం చేయాలి. ఫారెస్టు గానీ, రెవెన్యూ గానీ వాటికుండే ఆఫీసులు చాలావరకు ఖాళీగా ఉన్నాయి. నా నియోజకవర్గమైన వాజేడు వెంకటాపురం ఆనాడు వద్దన్నా పరిపాలనా సౌలభ్యం కోసం భూపాలపల్లి జిల్లాలో కలిపారు. అక్కడ సబ్ కలెక్టర్‌గారేమో ములుగు ప్రాంతానికి అధికారి. భద్రాచలం రెవెన్యూ డివిజన్ మరియు పినపాకకు రెండింటికీ కలిపి ఒకటే ఆర్డీఓ ఉన్నారు. మొత్తం రెండు నియోజకవర్గాలకు కలిపి ఒకటే ఆర్డీఓ ఉన్నారు. ప్రతి నియోజక వర్గానికి ఒక ఆర్డీఓ, ఒక సబ్ కలెక్టర్ ఉంటే పరిపాలన సులువుగా ఉంటుంది. ఒక ఎమ్మెల్యే రెండు, మూడు జిల్లాలలో రెవ్యూ సమావేశాలకు గానీ ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు గానీ హాజరు కావాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. కాబట్టి జిల్లాను ఒకే యూనిట్‌గా ఒకే నియోజకవర్గానికి అన్ని రకాల పరిపాలన ఉండేటట్లు చూడాలి.

అట్లాగే మా భద్రాద్రికి పాల్వంచకి మధ్య కొత్త కలెక్టరేట్ భవనం ఉండాలని మా జిల్లా ఎమ్మెల్యేలందరం కలిసి ముఖ్యమంత్రి గారిని కోరాము. అది తక్షణం చేస్తే బాగుంటుంది. ప్రజలకు అధికారులకు కేంద్రంగా ఉండే భవనాలు అందుబాటులో ఉండాలి. అక్కడ ప్రభుత్వ భూమి కూడా ఉన్నది. అట్లాగే ఖమ్మం, సూర్యాపేట వంటి జిల్లాలలో కూడా పాత భవనాలు ఉన్నచోటనే కొత్త భవనాలు నిర్మించడానికి ప్రభుత్వం పునఃపరిశీలించి ఎక్కడికక్కడ పరిపాలన సౌలభ్యంగా ఉండే విధంగా చూడటంతోబాటు పరిపాలన ప్రజలకు చేరువగా ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

1.30 మ. **శ్రీ కె. చంద్రశేఖర్ రావుః–** అధ్యక్షా, పరిపాలనా సంస్కరణలకు సంబంధించిన అంశంపై గౌరవ సభ్యులు రసమయి బాలకిషన్ గారు, సంపత్ కుమార్ గారు, జాఫర్ హుస్సేన్ గారు, కిషన్ రెడ్డి గారు, వెంకట వీరయ్య గారు, సున్నం రాజయ్య గారు చర్చలో పాల్గొని కొన్ని సూచనలు చేశారు. కొన్ని తెలిసీ తెలియక చెప్పారు. వీటన్నింటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. భారతదేశంలో పశ్చిమ బెంగాల్ మరియు అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్‌లు మినహాయించి మిగతా అన్ని రాష్ట్రాలు జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేసుకున్నాయి. వాళ్లకు చాలా లాభాలు జరిగాయి. నష్టపోయిన వాటిల్లో వెస్ట్ బెంగాల్ మరియు పాత ఆంధ్ర ప్రదేశ్‌లు రాష్ట్రాలే ఉన్నాయి. అవశేష ఆంధ్రప్రదేశ్ ఇప్పటికీ అలానే ఉంది. మనం మాత్రం కొత్త జిల్లాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాము. చాలా అన్‌వీల్డ్‌గా ఉండే రాష్ట్రాలు. రసమయి బాలకిషన్ గారిది సిద్ధిపేట మా ప్రాంతానికి చెందినవారే. చిన్నప్పుడు మేము డొమిసైల్ సర్టిఫికేట్ తెచ్చుకోవడానికి సంగారెడ్డికి వెళ్తే అదొక పెద్ద బాధ, అదొక పెద్ద కథ, అనేకమైన బాధలు ఉండేవి. ఇంత మంచి కార్లు, ఇంత మంచి రహదారులు ఉండేవి కావు. ఆర్టీసి బస్సుల్లో పోతే ఐదారు గంటలు పట్టేది. ఆ సమయంలో కూర్చొన్న వాళ్లు మూడునాలుగు సార్లు బస్సును దిగి నెట్టాల్సి ఉండేది. విద్యార్థి దశలో నేను స్వయంగా ఈ బాధలు అనుభవించాను.

ఆరోజుల్లో సరాసరి 36 లక్షల జనాభ, 11 వేల చదరపు కిలోమీటర్ల వైశాల్యం గల జిల్లాలు ఉండేవి. కానీ, దేశంలో సరాసరి 19 లక్షల జనాభ, 4,392 చదరపు కిలోమీటర్ల వైశాల్యం ఉంది. నేషనల్ యావరేజ్ కన్నా చాలా ఎక్కువగా అనగా 36 లక్షల జనాభ, 11 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో మన జిల్లాలు ఉండేవి. మహబూబ్‌నగర్ జిల్లా అయితే మరీ ఎక్కువగా ఉండేది. పునర్ వ్యవస్థీకరణ చేసుకున్న తరువాత తెలంగాణలో 11.29 లక్షల జనాభ 3,615 చ.కిలోమీటర్ల వైశాల్యంతో మనం జిల్లా కేంద్రాలను చేసుకున్నాము. 200 నుంచి 250 కిలోమీటర్ల దూరం గల జిల్లా కేంద్రాలు మనల్ని చాలా బాధలు పెట్టాయి. ఇప్పుడు ఆ బాధలన్ని లేకుండా చేసుకోగల్గాము. సభ్యులు జిల్లాల ఏర్పాటు గురించి మాట్లాడారు. ఆ విషయాల గురించి నేను ముందు చెబుతాను. ఇండియా మొత్తాని పోల్చి చూస్తే అక్కడ ఉండే కంపోజిషన్ ఆధారంగా జనాభ వ్యత్యాసాలు ఉంటాయి. ఇవి గతంలో ఉండేని, ఇప్పుడు కూడా ఉన్నాయి. అది కొత్తేమి కాదు. అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని రంగాల అభివృద్ధి, అన్ని వర్గాల అభివృద్ధి, వెరసి తెలంగాణ సత్వర అభివృద్ధి. ఆ అభివృద్ధి నుంచే బంగారు తెలంగాణ రాష్ట్ర దిశగా బాట వేయాలనేది ప్రభుత్వ ఉద్దేశం. అధికారులు ఎక్కువగా ఉంటే వికేంద్రీకరణ జరిగి మానిటరింగ్ చాలా క్లోజ్‌గా జరుగుతుంది. పనులు కూడా చక్కగా జరుగుతాయి. పాయింటెడ్‌గా

పనిచేయవచ్చు, టార్గెట్ ఓరియంటెడ్‌గా పనిచేయవద్దని ఈ విధంగా చేశాము.

రెండు లక్షల లోపు కుటుంబాలు గల జిల్లాలు 14 ఉన్నాయి. అవి ఆదిలాబాదు, నిర్మల్, ఆసీఫాబాదు, సిరిసిల్ల, వరంగల్ రూరల్, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్, మెదక్, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్, యాద్రాది, వికారాబాద్‌లు.

మూడు లక్షల లోపు కుటుంబాలు గల జిల్లాలు 10 ఉన్నాయి. అవి మంచిర్యాల, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, కామారెడ్డి, వరంగల్ అర్బన్, కొత్తగూడెం, సిద్ధిపేట, మహబూబ్‌నగర్, సూర్యాపేటలు.

నాలుగు లక్షల కుటుంబాల లోపు గల జిల్లాలు 4 ఉన్నాయి. అవి నిజామాబాద్, ఖమ్మం, సంగారెడ్డి, నల్లగొండలు.

మూడు జిల్లాలు మినహాయిస్తే మిగతా 28 జిల్లాలు 4 లక్షల లోపు కుటుంబాలు ఉన్నాయి. ఆ మూడు జిల్లాల ప్రత్యేకత మీకు కూడా తెలియంది కాదు. మైగ్రేషన్ వల్ల అతి ఎక్కువ పాపులేషన్ ఉన్న పాత హైదరాబాదు జిల్లా, పాత రంగారెడ్డి జిల్లా ఇవి చాలా పెద్ద జిల్లాలు. అక్కడ ఉండే శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, అక్కడ ఉండే వివిధ రాజకీయ పార్టీలందరితో మాట్లాడిన తరువాత రెవెన్యూ మరియు పోలీసు అడ్మినిస్ట్రేషన్స్ మరియు ఇతరత్ర అడ్మినిస్ట్రేషన్స్ అన్నింటిని పరిగణనలోకి తీసుకొని వీటిని పాత రంగారెడ్డి, పాత హైదరాబాదును మూడు జిల్లాలుగా చేసుకోవడం జరిగింది.

వీటి స్వభావరీత్యా 5 లక్షల కుటుంబాలు గల జిల్లాలు 3 ఉన్నాయి. అవి మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాదు. వీటి కంపోజిషన్ గౌరవ సభ్యులకు కూడా తెలుసు. గౌరవ సభ్యులు అర్థం చేసుకుంటారని అనుకుంటాను. భవిష్యత్తులో ఇవి ఇంకా పెరుగుతాయి. రిఫార్మ్స్ కంటిన్యూ అవుతుంటాయి వీటికి ఎండ్ ఉండదు. కావున, అవసరమైన ఆ రోజు మళ్లీ కూడా వీటిని రిఫార్మ్ చేసుకొని కొత్త జిల్లాలుగా చేసుకునే అవకాశం కూడా ఉంటుంది.

మిత్రులు సంపత్ కుమార్ గారు యంగ్ మెంబర్. I advise him and also wish him that he should have a very long political career. At the same time I give my sincerely and elderly advice to him. It is not a criticism. నాకు తెలిసిన మేరకు ఆ పార్టీ సిఎల్‌పి కార్యాలయం కూడా బాగా పని చేయాలి. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఏలిన పార్టీ. 120 సంవత్సరాల అనుభవం కల పార్టీ. వారి సభ్యులను కూడా ప్రిపేర్ చేసి మాట్లాడించాలి. ఇంత పేలవంగా మాట్లాడుతారని ఊహించలేదు. చాలా బాధ కల్గుతోంది. ఆవిధంగా మాట్లాడకూడదు. అది మంచిది కూడా కాదు. జిల్లాలు చేసి, కేంద్ర గెజిట్‌లో ప్రకటించకపోవడం వల్ల నష్టం జరుగుతుందని వారు మాట్లాడారు. ఇది పూర్తి బాధ్యతరాహిత్యమైన, అసంబద్ధమైన, అసంగతమైన స్టేట్‌మెంట్. జిల్లాలు చేసే పరిధి కేవలం రాష్ట్రాల హక్కు, రాష్ట్రానిదే. కేంద్రానికి దీనిలో ఏరకమైన సంబంధం లేదు. Central Government has nothing to do with this. There is no need for the Government of India to notify the Districts. Government of India only recognizes. The Government of India had already recognized our Districts newly formed రావాల్సింది రావడం లేదు, మనకు నష్టం జరుగుతుందని మాట్లాడారు. ఇంత పెద్ద జాతీయ పార్టీ సభ్యుడు ఏవిధంగా మాట్లాడారో తెలియదు. Creation of Districts is totally a State subject. దానికి సంబంధించి రెండు నోటిఫికేషన్స్ ఆల్‌రెడీ వచ్చాయి.

ఈ రెండు నోటిఫికేషన్స్ కూడా నా దగ్గర ఉన్నాయి. The National Informatics Center (NIC) which belongs to Government of India and Reserve Bank of India (RBI) are to issue Notifications and both of them have already issued Notifications. 31 జిల్లాలు ఉంటే 31 జిల్లాలను నోటిఫై చేసి ఆ 31 జిల్లాలకు లీడ్ బ్యాంకు అధికారులను ఏర్పాటు చేసుకోవడానికికూడా బ్యాంకులకు ఆర్‌బిఐ వారు ఆదేశాలు ఇచ్చారు. ఎన్‌ఐసి కూడా చేసింది. మిగతా చాలా విషయాల్లో కేంద్ర ప్రభుత్వ శాఖలకు పంపించడం మన బాధ్యత. ఇక్కడ జిల్లాలు ఏర్పాటై, గెజిట్ పబ్లిష్ అయిన వెంటనే గెజిట్‌ను, నోటిఫికేషన్‌ను మన రాష్ట్ర చీఫ్ సెక్రటరి గారు, కేంద్ర ప్రభుత్వంలో ఉండే ప్రధాన మంత్రి కార్యాలయానికి, అన్ని మంత్రుల సంబంధించిన సెక్రటరీలకు, వివిధ డిపార్టుమెంట్‌లకి పంపించడం జరిగింది. వాళ్లు కూడా దీనిని నోటిఫై చేశారు. అనేక విషయాల్లో మనకు 31 జిల్లాల వారీగానే సాంక్షన్‌లు కూడా ఇస్తున్నారు. అందులో మనకు ఇబ్బందేమి లేదు.

కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఒకవెబ్ సైట్‌లో ఏ రాష్ట్రంలో ఎన్ని జిల్లాలు ఉన్నాయనే వివరాలు ఉంటాయి. తెలంగాణ రాష్ట్రంలో 31 జిల్లాలు ఉన్నాయని వారు దానిలో ఆల్‌రెడి చెబుతున్నారు. కాబట్టి దానిలో ఎటువంటి ఇబ్బంది లేదు. అటువంటి అపోహ కూడా అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఇందులో చాలా వరకు వచ్చాయి. 5వేల పైచిలుకు కొత్త ఎస్టాబిష్‌మెంట్స్ వచ్చాయి. గతంలో 10 జిల్లాలు, కొత్తవి 21 జిల్లాలు మొత్తం కలిపి 31 జిల్లాలు అయ్యాయి. గతంలో 43 రెవెన్యూ డివిజన్‌లు ఉండగా కొత్తవి 25 చేరి మొత్తం 68 అయ్యాయి. గతంలో 459 మండలాలు ఉండగా వాటికికొత్తగా 125 జోడించుకొని 584 మండలాలుగా చేసుకున్నాము.

1.40 ము. రాష్ట్రంలోని పోలీసు విభాగానికి సంబంధించి 4 పాత కమీషనరేట్లు ఉండగా, ఇప్పుడు కొత్తగా మరో 5 కమీషనరేట్లను ఏర్పాటు చేసుకుని, మొత్తం 9 పోలీసు కమీషనరేట్లు చేసుకున్నాము. పాత సబ్ డివిజన్‌లు 139 ఉండేవి, కొత్తగా 23

సబ్ డివిజన్‌లను ఏర్పాటు చేసుకున్నాము, మొత్తం కలిపి 162 అయ్యాయి. రాష్ట్రంలో అన్ని రకాల పోలీసు స్టేషన్లు పాతవి 712, కొత్తవి 102 మొత్తం కలిపి 814 ఉన్నాయి. మిగిలిన విభాగాల వివరాలను గౌరవ సభ్యుల పరిశీలనార్థం, వారి ఉపయోగం కోసం ఇవ్వడం జరిగింది. చాలా మంది సభ్యులు మాట్లాడుతూ, జనరల్‌గా ఒక మాట చెప్పారు. మిత్రులు కిషన్ రెడ్డి గారు శాసన సభ్యుల నియోజక వర్గాలు, పార్లమెంటు నియోజక వర్గాల గురించి స్ట్రెస్ చేసి చెప్పారు. ఒక పార్లమెంటు సభ్యుడు 5 జిల్లాలకు పోవాలా అని ప్రత్యేకంగా భువనగిరి గురించి చెప్పారు. This is nothing new. ఇది చాలా రాష్ట్రాల్లో ఉంది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా భద్రాచలం, వైజాగ్, విజయనగరం, ఈస్ట్, వెస్ట్, ఖమ్మం ఈ విధంగా 5 జిల్లాలు ఉండేవి. 5జిల్లాల్లో భద్రాచలం ఎమ్.పి. గారు ఉండేవారు. ప్రస్తుత భువనగిరి ఎమ్.పి. గారు పునర్‌వ్యవస్థీకరణ కన్నా ముందు కూడా వరంగల్, నల్గొండ, రంగారెడ్డి ఈ విధంగా 3 జిల్లాలో ఉండేవారు, ఇప్పుడు 5జిల్లాలకు వచ్చారు. This is nothing new and it will not cause any inconvenience to anybody. Because jurisdiction of the Parliament Member అనేది మన చేతుల్లో పని కాదు. కేంద్ర ప్రభుత్వం వారు చేసే పని కాబట్టి, we have nothing to do with that. అందువల్ల పార్లమెంటు మెంబర్ పరిధి నిర్ణీతమై ఉంటుంది. ఆ ప్రకారం వారు పని చేసుకోవచ్చు. ఎక్కువ అధికారం ఉంటే వారికే లాభం చేకూరుతుంది గాని, నష్టం ఏమీ జరగదు.

డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌లో 24 జిల్లాలని చెప్పి చివరిగా 31 జిల్లాలను ప్రటించారని సంపత్ గారు అన్నారు. వంద శాతం కరెక్ట్. That is why, that is called as Draft Notification. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ అంటే ప్రజల అభ్యంతరాలు, విజ్ఞాపనలు గాని, మంచి గాని, చెడ్డ గాని ఇచ్చిన తరువాత, వాటిని పరిశీలించిన తరువాత ప్రభుత్వం ఆఖరి నిర్ణయం తీసుకుంటుంది. మీరు చెప్పిన 24 వాస్తవమే, 31 వాస్తవమే. అది అఫీషియల్ ప్రాసెస్ తప్ప nothing special about it. దాని గురించి ఎటువంటి ఇబ్బందులు లేవు. హైదరాబాదును అలాగే ఉంచారని అన్నారు. అన్ని వర్గాల శాసన సభ్యులను కోరేదేమంటే హైదరాబాదు అంతర్జాతీయ నగరం కాబట్టి, హైదరాబాదు నగర గరిమ అదే విధంగా ఉండాలి. దీనిని ఎట్టి పరిస్థితుల్లోను విడగొట్టకండని అన్ని పార్టీలు రిక్వెస్ట్ చేసినందున, వారి సమ్మతి మేరకే, హైదరాబాదు యొక్క గరిమ పోకూడదని, చారిత్రక ప్రాధాన్యత తగ్గకూడదని, హైదరాబాదు ప్రజల consensus తీసుకుని, ఆ విధమైన ఏర్పాటు ఆరోజు చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వారికేమో ప్రాతినిధ్యం లేదు. దానికి నేనేమి చేయలేను. ప్రాతినిధ్యం ఉంటే వాళ్లేమి చెప్పుదురో? విస్తీర్ణం 217 చదరపు కిలో మీటర్లు మాత్రమే ఉంది.

ఒకే నియోజక వర్గం వివిధ మండలాల్లో ఉందనే పాయింట్ లేవనెత్తారు. నేను ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజక వర్గం కూడా రెండు జిల్లాల్లో ఉంది. ఎవరూ దీనికి మినహాయింపు కాదు. ప్రజల అవసరాలు, పరిపాలనా సౌలభ్యం, జనాభా సమతుల్యత అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, అక్కడ ఉండే డిమాండ్లు, ప్రజల కోరికలు మన్నించి చేశారే. తప్ప ఎవరికీ వేరే ఉద్దేశాలు లేవు. దీనికి ఎవరూ అతీతం కాదు, దీనికి ఎవరూ మినహాయింపు కాదు. ప్రజలను కేంద్ర బిందువుగా చేసుకుని మాత్రమే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

హెచ్.ఆర్.ఎ.లో స్పష్టత లేదని సంపత్ గారు, కిషన్ రెడ్డి గారు చెప్పిన విషయం వంద శాతం వాస్తవం. అవి ఇంకా సెటిల్ కావాల్సి ఉంది. 5వేల పైచిలుకు కొత్త ఎస్టాబ్లిష్‌మెంట్స్ వచ్చాయి. కాబట్టి, ఇప్పుడిప్పుడే అవన్నీ సెటిల్ అవుతున్నాయి, అతి తక్కువ సమయంలోనే everything will be settled. కొంత మేరకు ఇప్పుడు ఇన్‌ఛార్జ్‌లతో నడుపుతూ ఉన్నారు. ఐ.ఎ.ఎస్., ఐ.ఎఫ్.ఎస్. వంటి క్యాడర్ డివిజన్ కోసం కేంద్రానికి లేఖ వ్రాశాము. కేంద్రం ఎప్పుడైతే నిర్ణయిస్తుందో అప్పుడు ఆల్ ఇండియా ఆఫీసర్లు వస్తారు. ఆంధ్ర ప్రదేశ్‌లో విభజ జరిగి మన ఆఫీసర్లకు ప్రమోషన్లు రాలేదని అనుకున్నాము. కొత్త ఎస్టాబ్లిష్‌మెంట్ వలన ఇప్పుడు చాలా మంది ఉద్యోగులకు ప్రమోషన్లు వస్తున్నాయి. వాళ్లంతా చాలా సంతోషంగా ఉన్నారు. బాటమ్ లైన్ రిక్రూట్‌మెంట్‌కి కూడా నోటిఫికేషన్లు ఇస్తున్నారు. రాబోయే కొద్ది నెలల్లో అన్ని సంపూర్ణమైన, పరిపూర్ణమైన కార్యాలయాలుగా పూర్తి స్థాయి క్రియాశీల కార్యాలయాలుగా రూపుదిద్దుకుంటాయి. ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానం అవసరం లేదని మనవి చేస్తున్నాను.

జోన్ల విషయంలో గతంలో చర్చ చేశాము. తెలంగాణకు అనుకూలంగా జోన్లను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. గతంలో ఉన్న జోన్లు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ కాంటెక్స్ట్‌లో అనేకమైన వివాదాలు చెలరేగి, ముల్కి రూల్స్ ఉండాలని మనం పోరాటం చేసి, ముల్కి రూల్స్ ఉండకూడదని ఆంధ్ర వాళ్లు మాట్లాడి చాలా రోజులు seemingly endless battle. చివరిగా Mulki Rules shall continue for Telangana అని సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇస్తే, దాని మీద జై ఆంధ్ర ఉద్యమం ఏర్పాటు చేసి, చాలా గందరగోళం చేశారు. ఏది ఏమైనప్పటికీ సుప్రీం కోర్టు తీర్పు వల్ల తెలంగాణ ప్రజలకు శాశ్వతంగా ఒకపీడ విరగడ అయ్యిందని ఇదే శాసన సభలో స్వర్గీయ పి.వి.నర్సింహా రావు గారు బయట పత్రికా విలేఖరులతోను, శాసన సభలోను అన్నారు. ఆ విధంగా అంటారా అని పెద్ద గందరగోళం చేసి జై ఆంధ్ర ఆజిటేషన్ పెట్టి, వారి పదవిని తీసేసి, చివరికి చాలా

కుక్షంగా, క్రూరంగా సుప్రీం కోర్టు ఫుల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కూడా ఆనాటి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా కాల రాసి దానిని గందరగోళం చేశారు. తద్వారా తెలంగాణ ముల్కి రూల్స్ కోల్పోయింది. ఆ దరిమిల అనేక చర్చోపచర్చలు జరిగి, 96 ఫార్ములాలు తెచ్చి ప్రజెంట్ రూల్స్ తెచ్చారు. అందులో కూడా అన్ని అవకతవకలు జరిగాయి. దానికి మనం అనేక సవరణలు చేసుకుంటున్నాము. ఇదే శాసన సభలో నేను కూడా అక్కడ కూర్చుని మాట్లాడాను. అప్పుడు రకరకాల కథలు జరిగాయి. రాష్ట్రపతి ఉత్తర్వుల్లో సింగరేణి, ఎ.పి.ఏ.సి.బి., రాష్ట్ర సచివాలయం లేదు అని మాట్లాడారు. ఇదే శాసన సభలో నేనే అన్నాను. I am on record. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదని, తెలంగాణ ప్రజలకు సెక్రటేరియట్‌లో ఉద్యోగం లేకపోతే, మా రాష్ట్రంలో సచివాలయం లేకపోతే మేము ఎందుకు ఉండాలి అని నేనే మాట్లాడాను. ఆ విధంగా ఇష్టం వచ్చినట్లు వాళ్లు అనేక రకాల పద్ధతులు పెట్టారు. వాటన్నింటినీ సమగ్రంగా అధ్యయనం చేయడానికి గౌరవ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారి అధ్యక్షతన క్యాబినెట్ సబ్ కమిటి ఏర్పాటు చేశాము. ఉద్యోగ సంఘాలను, స్టేక్ హోల్డర్స్‌ను పిలిచి మాట్లాడిన తరువాత చర్చలు ఒక కొలిక్కి వచ్చాయి. చీఫ్ సెక్రటరీ గారు, అన్ని సంబంధిత కార్యదర్శులు తీవ్రమైన కసరత్తు చేశారు. సర్వ జనామోదంతో పనులు చేసే దిశగా పోతున్నారు. మనం ఎట్లాగు శాసన సభ సమావేశాలను కొనసాగించే ఆలోచనలో ఉన్నాము. కాబట్టి, ఈ విషయాన్ని ఒక పూట చర్చలో పెడితే, శాసన సభలో చర్చ చేద్దాము. ఎవరికీ ఇబ్బంది లేకుండా ఈ విషయాన్ని కూడా అజెండాలో చేర్చండి. 4 గంటల సమయం ఇస్తే, సభ్యులందరి అభిప్రాయాలను ప్రభుత్వం పాటిస్తుంది. ప్రజల ఉపయోగం కోసం చేసేది కాబట్టి, ఈ విషయంలో మాకేమి భేషజాలు లేవు.

జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు, మండలాధ్యక్షులు ఉత్సవ విగ్రహాలుగా మారారని కిషన్ రెడ్డి గారు ఒక మాట మాట్లాడారు. వారిది జాతీయ పార్టీ కాబట్టి, వారే చూసుకుని మాట్లాడాలి. వాళ్లను మార్చిందే కేంద్ర ప్రభుత్వం, మేము మార్చలేదు. వారికి రావాల్సిన 14వ కమిషన్ గ్రాంట్లను నేరుగా గ్రామ పంచాయతీలకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వలన వాళ్లు ఉత్సవ విగ్రహాలుగా మారారు తప్ప, అందులో మా దోషం లేదు. We are not at fault. 'నరేగా' ప్రోగ్రాము గురించి నేను కూడా వ్రాశాను. గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు అనుసంధానించి, వ్యవసాయానికి అనుసంధానిస్తే బాగుంటుందని చెప్పాము. ఈ విషయాన్ని రాష్ట్రంలోని యావత్ రైతాంగం కోరుతోంది. ప్రధాన మంత్రి గారికి నేను ఒక అరడజను, వ్యవసాయ శాఖ మంత్రి ప్రోచారం శ్రీనివాస్ రెడ్డి గారు ఒక డజన్ లేఖలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గారికి వ్రాశారు. టి.ఆర్.ఎస్. పార్లమెంట్‌లో పార్లమెంట్ సభ్యులు నొక్కి వక్కాణించి చెప్పారు. ప్రతి నేషనల్ ఫోరమ్‌లో కూడా చెప్తున్నాము. మరల ప్రయత్నం చేద్దాము. 'నరేగా' కు సంబంధం లేకుండా ఢిల్లీలోనే కూలీలకు డబ్బులు ఇవ్వడం, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లను గ్రామ పంచాయితీలకు ఇవ్వడం వలన ఇబ్బందులు వస్తున్నాయి.

కేంద్ర నోటిఫికేషన్ కావాలని కొంత మంది అపోహలు సృష్టిస్తున్నారు. There is no need for Notification in the Gazette of Government of India అని కేంద్ర హోంశాఖే చాలా స్పష్టంగా చెప్పింది. ఈ విషయంలో మనం స్పష్టంగా ఉన్నాము. పరిపాలనా సంస్కరణలు ఏ ఒక్క రోజుతోనో, ఏ ఒక్క అడుగుతోనో పూర్తి కావు. Reform is a continues process. అవసరాలు ఉన్నంత మేరకు, జనాభా పెరిగినంత మేరకు, ప్రజల యొక్క అవసరాలను బట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, రిఫార్మ్ ప్రాసెస్ కంటిన్యూ అవుతాయి. ఇప్పటికి అత్యంత సాహసోపేతంగా మేము ఈ నిర్ణయం తీసుకున్నాము.

1.50 మ. ఈ దేశ చరిత్రలో ఏ రాష్ట్రం ఇంత పెద్ద సంస్కరణ ఒకసారి చేయలేదు. మన రాష్ట్రం కొత్త రాష్ట్రం, యంగ్ రాష్ట్రమైనా, అధికారులు తక్కువ మంది వున్నా దాదాపు సంవత్సర కాలంపాటు అనేకమైన కన్ఫ్యూజన్స్ వున్నప్పటికీకూడా మాకు దొరికిన నలభై నెలల సమయంలో ఇంత పెద్ద సంస్కరణ చేసి ప్రజలకు పరిపాలనను, చాలా సమీపానికి తీసుకువెళ్లాము. దీనిని సభ్యులందరికీ సంతోష పూర్వకంగా మనవి చేస్తున్నాను. గ్రామ పంచాయతీల విస్తరణ సుమారు 200 నుంచి 1750 గిరిజన ప్రాంతాలంటే, లంబాడి తండాలు కావచ్చు, గూడేలు కావచ్చు, చెంచు పెంటలు కావచ్చు, కోయగూడేలు కావచ్చు సుమారు ఐదు వేల కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసే దిశగా, వాటితోపాటు 15 నుంచి 20 కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తున్నది. నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని performing Panchayat Raj చట్టాన్ని ఖచ్చితంగా ఇదే శాసనసభ సమావేశాల్లో తీసుకువచ్చే ప్రయత్నం కూడా పూర్తి స్థాయిలో జరుగుతున్నది. శాసన సభలో తమ ఆధ్వర్యంలోనే వాటి బిల్లును పాస్ చేసి ముందుకు పోతాము. కొద్దిమంది మిత్రులు ఖాళీలను వెంట వెంటనే భర్తీ చేయమని చక్కటి సలహాలు ఇచ్చారు. దానిని వందశాతం పాటిస్తాము, ఇప్పటికే ఆ విషయాలపై చర్యలు తీసుకున్నారు. Unsettled issues ఏవైనా వుంటే, settle చేయమని చెప్పారు. తప్పకుండా గౌరవ సభ్యుల సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, ఆ ప్రకారంగా ముందుకు వెళతాము. ఈ రోజు చాలా సంతోషంగా వుంది. రసమయి బాలకిషన్ గారు చెప్పినట్లు, ఈజీ మానిటరింగ్ పెరిగింది. ఇది నా సొంత కవిత్వం

కాదు. 2024 నాటికి మన రాష్ట్ర బడ్జెట్ సుమారు రూ.5 లక్షల కోట్లు వుండేటటువంటి ఆస్కారం వుంది. ఎకానమిక్ గ్రోత్‌లో ఇండియాలో మొదటిస్థానంలో వున్నాము. ఈ రోజు జి.ఎస్.టి వచ్చినా, డీమానిటైజేషన్ వచ్చినా మనం ఇండియాలో నెంబర్‌వన్ పొజిషన్‌లో వున్నాము. ఈ విషయాన్ని ఇండియాటుడే వారు కూడా ధృవీకరించి నిన్ననో, మొన్ననో ఢిల్లీలో అవార్డు ఇవ్వడం జరిగింది. మన ఎకానమిక్ స్ట్రెంత్ కూడా బాగుంది. ఉదయం ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ గురించి చర్చ వచ్చినప్పుడు కూడా సభ్యులకి మనవి చేశాను. తమరు కూడా అంగీకరించి చర్చకు అవకాశం ఇస్తానని చెప్పారు. అంత పెద్ద ఆర్థిక ప్రగతి వున్న రాష్ట్రంలో ఖచ్చితంగా పేదలు వుండడానికి వీలులేదు. పేదలను కుటుంబాల వారీగా టార్గెట్ చేసి పైకి తెచ్చుకునే రాబోయే రోజుల్లో పుష్కళంగా అవకాశం మనకు వుంది. ఇవన్నీ వాస్తవాలు, పెయిన్‌ఫుల్ కూడా అని తెలియజేస్తున్నాను. నోరు లేని దళిత రైతు బెజ్జూరు మండలం నుంచి ఆదిలాబాద్ పోవాలంటే 250 కి.మీలు ప్రయాణించాలి. పాత మెదక్ జిల్లాలోని నంగునూరు మండలం నుంచి సంగారెడ్డికి పోవాలంటే 2000కి.మీలు ప్రయాణించాలి. వాళ్లు పోలేరు, జరగదు. పైరవీకారుల్ని ఆశ్రయించాలి. ఆర్థిక పనరులు పుష్కళంగా వున్నాయి. పరిపాలన కూడా ప్రజలకు చాలా సమీపంగా పోతే, నిరుపేదలైన వారికి అన్ని రకాలుగా అద్భుతంగా చేయవచ్చనే ఉద్దేశంతో మనం ముందుకు పోతున్నాము.

భూ రికార్డుల ప్రక్షాళన చాలా విజయవంతంగా, దాదాపు 50శాతం పూర్తి కావచ్చింది. 31వ తేదీనాటికి అద్భుతంగా పూర్తవుతుంది. 31 జిల్లాలను ఏర్పాటు చేసిన వాటిలో వున్న యువ జిల్లా కలెక్టర్లు, కొత్త అధికారులు, కొత్త జాయింట్ కలెక్టర్లు, కొత్త ఆర్.డి.ఓలు, కొత్త రెవెన్యూ సిబ్బంది వారు చాలా ఉత్సాహంగా పని చేస్తున్నందున ఇంత cumbersome procedure అయినా కూడా కొత్త జిల్లాల పుణ్యమా అని 50శాతం భూరికార్డులు ప్రక్షాళన చేయగలిగాము. ఈ విషయం నెలన్నరలో పూర్తి కాబోతోంది. రైతులకు కొత్త పాస్‌బుక్‌లను కూడా ఇవ్వబోతున్నాము. ఎవరి భూమిని ఎవరో లాక్కోవడం కానీ, అసైన్డ్‌భూములు కబ్జా చేయడం కానీ, ఎటువంటి అరాకిరి లేకుండా ప్రజలకు మంచి సదుపాయాలు కలుగుతాయంటే, ఈ పరిపాలన సంస్కరణలే దానికి బాట వేస్తాయని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు మంచి సూచనలు సూచిస్తే, తీసుకోడానికి సంసిద్ధంగా వున్నాము. కిషన్ రెడ్డి గారు నారాయణపేట కొత్త జిల్లా చేయాలని అడిగారు. సున్నం రాజయ్య గారు భద్రాచలం జిల్లా కావాలని డిమాండ్ చేసామన్నారు. కోరికలు చాలా వున్నాయి. కానీ, ఉన్నంతలో జనాభా పరిమితులు, మంచి, చెడు పరిగణనలోకి తీసుకుని ఇప్పటికి కొన్నిటిని జిల్లాలుగా చేసుకున్నాము. ఇది ముగింపు కాదు. అన్ని విషయాల్లో ప్రభుత్వం ఓపెన్ మైండ్‌తో వుంటుంది. ఎక్కడైనా అవసరము ఏర్పడితే అర, ఒకటి మండలాలు చేసుకుంటాము. భూ రికార్డుల ప్రక్షాళనలో చిత్ర, విచిత్రమైన అంశాలు బయట పడుతున్నాయి. కొన్ని గ్రామాలకు రెవెన్యూ మ్యాపే లేదు. ఒక రెవెన్యూ గ్రామం 12వేలు ఎకరాలు శివారు వుంటే, ఇంకో రెవెన్యూ గ్రామం 500-600ఎకరాలు మాత్రమే వుంది. దీనిని రేషనలైజ్ చేయమనే మాట ప్రజల నుంచి, గ్రౌండ్ లెవల్ నుంచి వస్తున్నది. ఒకసారి భూ రికార్డుల ప్రక్షాళన పూర్తైతే, కొత్త రెవెన్యూ గ్రామాలు ఎన్ని వుండాలనే విషయంలో ఒక నిర్ణయానికి రావడానికి అవకాశం వుంటుంది. కిషన్ రెడ్డి గారు పరకాల రెవెన్యూ డివిజన్ గురించి ప్రస్తావించారు. దీని గురించి మొన్న నేను అక్కడ ప్రకటించడం జరిగింది, దానిని తప్పకుండా త్వరలోనే ఏర్పాటు చేస్తాము. గౌరవ సభ్యులకు తమ ద్వారా నా సూచన ఏమంటే, వున్న చట్టం ప్రకారం ఏ కొత్త వ్యవస్థను తీసుకుని రావాలన్నా, డెఫినెట్‌గా దానిని రెవెన్యూ గ్రామంగా మార్చాలన్నా, కొత్త జిల్లాను, కొత్త మండలాన్ని ఏర్పాటు చేయాలన్నా ఒకటే ప్రొసీజర్ వుంది. కొత్త జిల్లాను ఏర్పాటు చేసి, నోటిఫై చేయడం, ప్రజల నుంచి ఏవైనా అబ్జెక్షన్స్ వుంటే స్వీకరించడం, మరల డ్రాఫ్ట్‌ను నోటిఫై చేయడం, మరల అబ్జెక్షన్స్ స్వీకరించడం, ఇవన్నీ అయిన తరువాత ఫైనల్‌గా డెసిషన్ తీసుకోవడం వంటి cumbersome procedure ఉంది. కనుక ఏమి ప్రకటించాలన్నా, అంత తొందరగా రోజుల్లో వారాల్లో జరగదు, ఒకటి నుంచి మూడు నెలల సమయం తీసుకుంటుది. ఈ విధంగా కొత్త రెవెన్యూ గ్రామాలు, కొత్త గ్రామ పంచాయతీలు, కొత్త మండలాలు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త జిల్లాలు పూర్తిగా రాబోయే సంవత్సర కాలంలో పర్‌ఫెక్ట్‌గా సెటిల్ settle అవుతాయి. 2019లో జనరల్ ఎన్నికలు వచ్చేలోపు, వారందరూ పర్‌ఫెక్ట్‌గా అయి, ఎన్నికలు ఏ జిల్లాకు ఆ జిల్లా నిర్వహించే సామర్థ్యం రావాలని మేము చేయడం జరిగింది.

ఈనాటికి జార్ఖండ్‌లో కొత్త కలెక్టరేట్ లేదు, ఛత్తీస్‌గఢ్‌లో కొత్త కలెక్టరేటు లేదు, కొత్త డి.పి.ఓ ఆఫీసు కట్టలేదు. కానీ, ఏకమొత్తంలో ఒకటేసారి నిర్మించడానికి గాను దాదాపు రూ.1300 కోట్ల పైచిలుకు నిధులు ఖర్చు చేస్తూ, కొత్త కమీషనరేట్లు కానీ, కొత్త డి.పి.ఓలు కానీ, కొత్త కలెక్టరేట్లు కానీ, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్లను నిర్మాణం చేసే దిశలో ఆల్‌రెడీ చాలా వరకు టెండర్లు పిలవబడ్డాయి, బహుశా ఎనిమిది నుంచి పది నెలల కాలంలో కలెక్టరేట్లు, డిస్ట్రిక్ట్ పోలీ స్ ఆఫీస్‌లు, పోలీస్ కమీషనరేట్ల భవనాలన్నీ నిర్మాణం చూసుకునే దిశకు మనం వస్తున్నాము. దేశంలో ఎక్కడా లేని విధంగా, దేశానికే గర్వకారణంగా వుండే విధంగా హైదరాబాదులో పోలీస్ కంట్రోల్ కమాండ్‌ను నిర్మించబోతున్నాము. దాదాపు పది నుంచి పన్నెండు అంతస్థులకు స్లాబ్‌లు వేశారు. ఇంకో నాలుగైదు మాసాల్లో అది కూడా పూర్తై, ఎనిమిది నుంచి పది నెలల్లో ప్రజలకు పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి వస్తుందని తెలియజేస్తున్నాను.

ఈ విషయాలను ఎందుకు ప్రస్థావిస్తున్నానంటే, పరిపాలన సంస్కరణలో భాగంగా తీసుకున్నదే కమాండ్ కంట్రోల్ పేరుకి పోలీస్ డిపార్ట్‌మెంట్ వారి ఆధ్వర్యంలో వున్నప్పటికీ, ఎటువంటి natural calamities వచ్చినా Fusion of Technology ఇండియాలో ఎక్కడా లేని విధంగా, అన్ని రకాల టెక్నాలజీలని కలిపి సిటిపోలీస్ కమీషనర్‌గా వున్న డి.జి.పి మహేందర్ రెడ్డి గారు, నిబద్ధతతో ప్లాన్ అంతా చేశారు, వారి ఆధ్వర్యంలో ప్రస్తుతం ఇది కొనసాగుతున్నది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కానీ, ఏ శాఖకు సంబంధించిన మంత్రి కానీ, చీఫ్ సెక్రటరీ కానీ, డి.జి.పి కానీ కావచ్చు అక్కడకు వెళ్లి కూర్చుంటే మొత్తం హైదరాబాద్ విజువల్ చూస్తూ మానిటర్ చేసే అద్భుతమైన టెక్నాలజీ దాని ద్వారా రాబోతున్నది. మంచి సుపరిపాలన ప్రజలకు అందాలని, శాంతిభద్రతల విషయంలో కానీ, నేచురల్ కెలామిటీస్ వచ్చినప్పుడు ప్రజలను ఆదుకునే విషయంలో చక్కటి నిర్వహణ వుండాలని, ఆ కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. భగవంతుడి దయ వల్ల ఎనిమిది, పది మాసాల్లో అది ప్రజలకు అందుబాటులోకి రాబోతున్నది. ఈ రకంగా పరిపాలన సంస్కరణలు ఇంత పెద్ద ఎత్తున చేపట్టడమే కాకుండా, ఇవి ల్యాండై సేఫ్‌గా పనిచేస్తున్నాయి. కొన్ని చిన్న చిన్న విషయాల్లో ఇబ్బందులు, అక్కడక్కడ అర, కొర వున్న మాట వాస్తవం. ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేసి, వాటిని ఫుల్‌ఫిల్ చేయబోతున్నాము. ఆ ప్రాసెస్ జరుగుతున్నది. అంత వరకు ఇన్‌ఛార్జ్‌లతో వ్యవహారాలు జరుగుతున్నది. ఆ రకంగా ముందుకు పోతాము. ఇంకా ఏమైనా వుంటే, గౌరవసభ్యులు సూచనలు చేస్తే, వాటిని కూడా ఓపెన్ మైండ్‌తో ప్రభుత్వం పరిశీలన చేస్తుందని తమ ద్వారా మనవి చేస్తూ, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

2.00 మ. **శ్రీ ఎన్.ఎ. సంపత్ కుమార్:-** గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా విపులంగా చెప్పారు. మాకు కూడా ఎటువంటి అనుమానం లేదు. నేను విద్యార్థి రాజకీయాల్లో ఉన్నప్పుడు మల్లు రవిగారు పార్లమెంట్ సభ్యులుగా ఉండేవారు. వారిని కలవాలంటే, పరిగి నియోజకవర్గమైన నాగర్‌కర్నూల్‌కు వెళ్లాల్సి ఉండేది. గతంలో డీలిమిటేషన్ జరిగినప్పుడు మా జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాలను అలాగే ఉంచి, పరిగి నియోజకవర్గాన్ని తీసివేశారు. పునర్‌వ్యవస్థీకరణ అంటే, ఇంతకు ముందు ఉండే అనాంతరాలను తొలగించే విధంగా ఉండాలి. దానికి ఒక ఉదాహరణ చెబుతాను. మా నియోజకవర్గంలోని రెండు మండల హెడ్ క్వార్టర్లలో ఉన్న గ్రామాల విభజన జరిగింది. ఒక గ్రామానికి సంబంధించిన వ్యక్తి మండల హెడ్ క్వార్టర్‌కు పోవాలంటే, ఇంకో గ్రామ మండల హెడ్ క్వార్టర్‌ను దాటి పోవాలి. ముఖ్యమంత్రిగారు కొన్ని విషయాలను చాలా ఓపెన్ మెండ్‌గా చెప్పారు. వారి దృష్టికి కొన్ని విషయాలను తీసుకొస్తున్నాను. కల్వకుర్తి నియోజకవర్గం మూడు డివిజన్లల్లో ఉన్నది. ఆ నియోజకవర్గంలో ఏదైనా సమస్య గురించి మాట్లాడాలంటే, ముగ్గురు ఆర్‌డిఓలతో సమావేశమై మాట్లాడాలి.

గైడ్‌లైన్స్ ప్రకారం మీరిచ్చిన డ్రాప్ట్ నోటిఫికేషన్‌లో మార్పులు, చేర్పులు చేస్తున్నామంటే, మేము కూడా ప్రిపేర్ అయ్యేవాళ్లము. గద్వాల్ జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు రోడ్డు మీదకు వచ్చి ధర్నాలు చేసే అవసరం లేకుండెను కదా. సెంట్రల్ గవర్నమెంట్ గెజిట్ నోటిఫికేషన్ చేయాలని ముఖ్యమంత్రిగారు చాలా క్లియర్‌గా చెప్పారు. నాకున్నటువంటి పరిమిత పరిజ్ఞానంతో ఈ విషయాలను మీ దృష్టికి తెస్తున్నాను. సెంట్రల్ గవర్నమెంట్ ఏమి చేయాల్సిన అవసరం లేదు. అది మన పరిధిలో ఉంటుంది. హోంమినిస్ట్రీ నోటిఫై చేయాలి మనం ప్రయత్నం చేస్తున్నామని మళ్లీ మీరే అంటున్నారు. If it is correct the Central Government is in no way concerned with delimitation of districts. No need to go for notification by the Home Department. టిఆర్‌టిని హైకోర్టు కొట్టివేయడానికి గల కారణం ఏమిటి? ఒకవేళ మీరు ఇదే విషయాన్ని హైకోర్టులో 31జిల్లాలు వద్దు పది జిల్లాలకే కన్‌ఫైన్ కమ్మని చెప్పి ఉండవచ్చు కదా. నా అనుమానాన్ని నివృత్తి చేయండి. మీ ద్వారా శాసనసభ ముందు ఉంచుతున్నాను. దానికి సంబంధించి మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చాలా విషయాలను క్లారిఫై చేశారు. ఒకవేళ అదే నిజం అయి ఉంటే ఎందుకు హైకోర్టు కొట్టివేసింది? ఈ అనుమానం నాది కాదు, అప్లై చేసుకున్న లక్షలాది నిరుద్యోగులది కాబట్టి అది క్లారిఫై చేయాల్సిందిగా కోరుతున్నాను. గ్రామపంచాయితీలను మున్సిపాలిటీలుగా చేస్తామంటున్నారు. ఇంతకు ముందు జిల్లాల పునర్‌వ్యవస్థీకరణలో, రెవెన్యూ డివిజన్ పునర్‌వ్యవస్థీకరణలో, మండల డివిజన్ పునర్‌వ్యవస్థీకరణలో, ఏదైతే మనకు అనుభవం వచ్చిందో, ఏవైతే సలహాలు, సూచనలు వస్తున్నాయో, కనీసం వాటిని దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయితీలు మున్సిపాలిటీల విషయంలో ఎటువంటి అవాంతరాలు, అనుమానాలు కలుగకుండా క్లారిటీగా, పారదర్శకంగా చేయాల్సిందిగా మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, నేను అన్ని విషయాలను స్పష్టంగా చెప్పాను. సంపత్ గారికి ఎందుకు అర్థం కాలేదో నాకు తెలియదు. వారికి అర్థమై కూడా, దెబ్బ తిన్నారని corrective measures చేస్తున్నారు. ఇది ఒక విచిత్రమైన కథ. రకరకాల పరిస్థితిని మనం చూస్తుంటాము. సభ్యులు యొక్క బెనిఫిట్ కోసం ఈ విషయాన్ని చెబుతున్నాను. గతంలో కొద్ది కాలం పాటు నేను కేంద్రంలో మంత్రిగా ఉన్నాను. అప్పుడు శ్రీమతి సోనియా గాంధీ గారు యు.పి.ఏ. అధ్యక్షులుగా ఉండి మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ తేవాలని ప్రయత్నం చేశారు. ఆ విషయమై చర్చ

జరుగుతున్న సందర్భంలో నేను కొన్ని మంచి పాయింట్లు చెబితే వాళ్లకు నచ్చి ఆ బాధ్యతను నాకు అప్పజెప్పారు. నేను లోక్‌సభ సెక్రటరీ జనరల్ గారితో ఇతరులతో మాట్లాడి ప్రపంచ వ్యాప్తంగా ఉండే పార్లమెంట్లు, ఆ దేశాల యొక్క జనాభా నిష్పత్తి ఎంత ఉందనే మొత్తం సమాచారాన్ని వర్కౌట్‌చేసి ఇచ్చాను. అది పూర్తి అయ్యే సమయంలో కొన్ని పార్టీలు గండి కొట్టాయి. కాబట్టి ఆ పనిని పూర్తి చేయలేకపోయాము, అది వేరే విషయం.

మొన్న కూడా నేను ఒక విషయాన్ని శాసనసభ్యులకు చెప్పాను. Knowledgeable point of view I am putting forward. వాస్తవానికి 70 సంవత్సరాల పరిపక్వత తర్వాత కేంద్రాన్ని పాలించే ప్రభుత్వాలు, ఏ పార్టీలైనా సరే, ఆ పార్టీ వాళ్లంతా మెచ్యూర్ అయి, చాలా విషయాలను రాష్ట్రాల పరిధిలోకి వదిలేయాలి. ఎందుకో వాళ్లు అలాగే పెట్టుకొని కూర్చుంటున్నారు. Co-operative federalism అని చెబుతున్నారు. ఫెడల్ వ్యవస్థ అని చెబుతారు. ఆచరణకు వచ్చే సరికి వదలడం లేదు. 33కోట్ల జనాభా ఉన్నప్పుటి నుంచి లోక్‌సభ సభ్యుల సంఖ్య అలాగే ఉన్నది. ఈ రోజు 130 కోట్ల జనాభా ఉన్నారు. జనాభా ఎన్ని రెట్లు పెరిగిందో చూడండి. అక్కడ సీట్లు పెరగాల్సిన అవసరం ఉన్నది. పార్లమెంట్ పరిధి విస్తరిస్తూనే ఉన్నది. అంతు లేనంతగా విస్తరిస్తున్నది. ఇరవై లక్షలు, ముప్పై లక్షల జనాభాకు ఒక పార్లమెంట్ సభ్యుడు ఉంటే ప్రజలను ఏ విధంగా ఆ సభ్యుడు అందుకుంటాడు, ఏ కని పోతాడు, ఏ ఊరి జనాన్ని కలుస్తాడు, కాబట్టి సంఖ్య పెరగాల్సిన అవసరం ఉంది. గతంలో ప్రయత్నం చేసినా అది జరగలేదు. ఎందుకు జరగడం లేదో అది మనకు తెలియదు. అది కేంద్రం పరిధి, మన పరిధి కాదు. వాళ్లు చేయలేదని మనం అలాగే పెట్టుకొని కూర్చుంటే చాలా దెబ్బతినిపోతాము. ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో భిన్నమైన రెవెన్యూ డివిజన్లు, భిన్నమైన జిల్లాలు ఉంటాయి.

ఈ సంస్కరణలు ఇండియాలోని 16 రాష్ట్రాల్లో ఉన్నాయి. ఒక్క మన రాష్ట్రంలో లేవు. నేను మన చీఫ్ సెక్రటరీ గారు, చీఫ్ అడ్వైజర్, అప్పటి చీఫ్ సెక్రటరీ రాజీవ్ శర్మగారు ఇండియాలోని 16 చీఫ్ సెక్రటరీలందరితో మాట్లాడాము. వారు ఇచ్చిన సమాచారం ప్రకారం, యు.పి. కావచ్చు, హర్యాన కావచ్చు, హర్యానలో అయితే ప్రతి 25 కిలోమీటర్‌కు ఒక జిల్లా మారిపోతుంది. 25 కిలోమీటర్లు దాటితే ఒక బోర్డు పోయి మరొక బోర్డు వస్తుంటుంది. అక్కడ మూడు జిల్లాలకు కలిపి ఒక నియోజకవర్గం ఉంటుంది. మనం రెండు జిల్లాలకే పరిమితం చేశాము. శాసనసభ నియోజకవర్గాల డీలిమిటేషన్, పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ అనేది మన చేతుల్లో లేదు. అది పూర్తిగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల సంఘం చేతిలో ఉంటుంది. ప్రధానంగా చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్నది. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే ఆ పని అవుతుంది. కేంద్రం ఎందుకు ఈ విషయం గురించి ఆలోచించడం లేదో, అక్కడ చాలా డిమాండ్ కూడా ఉంది.

నేను శాసనసభ ద్వారా ప్రస్తుతమున్న కేంద్ర ప్రభుత్వానికి అపీల్ చేస్తున్నాను. వెంటనే ప్రొగ్రెసివ్ గవర్నమెంట్‌గా పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టండి. శాసనసభ పునర్విభజన నియోజకవర్గాలు చేపట్టండి. మనకు చేయమని యాక్ట్ ఉంది. అవి కూడా చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తున్నది. మనం తీర్మానం చేసి పంపించాము. అక్కడ పార్లమెంట్‌లో మేము కొట్లాడుతున్నాము. వింటర్ సెషన్‌లో మళ్లీ కూడా కొట్లాడబోతున్నాము. వారు చేయకుండా ఉన్నారని చెప్పి మనం ఊరుకోలేము. ఈ రోజు జనాభా పెరుగుతున్నది. అవసరాలు పెరుగుతున్నాయి. రీచౌట్ పెరిగిపోతుంది కాబట్టి మనం జనాలకు రీచ్ కావాలి. Administrative units have to change. గతంలో ఆంధ్రప్రదేశ్ వాళ్లు ఎందుకో చేయలేదు. మనం చేసుకుందాము. చేసుకున్న దరిమిలా తప్పకుండా వంద శాతం ప్రజలు సంతోషంగా ఉంటారు. నాకున్న రిపోర్టుల ప్రకారం 98శాతం ప్రజలు చాలా బాగుందని చెప్పి satisfied గా ఉన్నారు. అందులో ఎటువంటి అనుమానం అక్కర్లేదు. సంపత్‌గారు మరో మాట చెప్పారు. Draft notification will be draft notification. But, there will be changes by the time final notification is issued. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ తర్వాత సభ్యులు, ప్రజలు ఏదైనా చెప్పదలచుకుంటే Draft notification is not the closure. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ అంటేనే ప్రతిపాదిత ముసాయిదా తీర్మానం. అది ముసాయిదా నోటిఫికేషన్. దాని మీద ఏమైనా సలహాలు, సూచనలు, అభ్యంతరాలు ఉంటే నిరభ్యంతరంగా ప్రజలకు తెలియజేయవచ్చు. చట్ట ప్రకారం దాని పైననే ప్రభుత్వం పరిశీలన చేసి, తన విచక్షణాధికారంతో ఫైనల్ నోటిఫికేషన్ ఇస్తుంది. ఇది ఉన్నటువంటి ప్రోసీజర్. ఆ ప్రోసీజర్ ప్రకారమే ఇవి చేశాము. చాలా వరకు సంతృప్తి వచ్చింది. ఒకటి, రెండు ప్రాంతాలల్లో మాత్రం, ప్రాంతం జిల్లా కావల్సి ఉండేను, రెవెన్యూ డివిజన్ కావల్సి ఉండెను అనే భావనలు ఉన్నాయి తప్ప By and large, the people are satisfied.

తండాలను పంచాయితీలుగా చేసే విషయం కానీ, గ్రామ పంచాయితీల విషయం కానీ వందకు వంద శాతం It is a procedure. ఒక ప్రోసీజర్ మనకు ఉంది. మరొక మాట కూడా గౌరవ సభ్యుల దృష్టిలో ఉంటే మంచిదని చెబుతున్నాను. మనం అర్బన్ డెవలప్‌మెంట్ నోటిఫికేషన్ పెట్టాము. ఉదాహరణకు హైదరాబాద్ ప్రక్కకు నిజాంపేట్ గ్రామ పంచాయితి ఉంది, నేను

పేరు తీసుకొని చెబుతున్నాను. అక్కడ ఆరు అంతస్తుల భవనాలు, ఏడు అంతస్తులు భవనాలు కట్టుకోవడానికి సర్పంచులే పర్మిషన్లు ఇచ్చారు. ఇటు వైపు ఆరు అంతస్థులు, అటు వైపు ఆరు అంతస్తులు కట్టారు, 18 ఫీట్ రోడ్ ఉంటుంది. ఒకవేళ అక్కడ ఒక్కఫైర్ యాక్సిడెంట్ జరిగితే ఫైర్ ఇంజన్ అందులోకి పోదు. ఆ ప్రజల గతి ఏమి కావాలి. ఏమి జరగాలి. దాన్ని నివారించాలనే అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీలను మనం వేస్తున్నాము. చట్టంలో ఉన్న లొసుగుల వల్ల నోటిఫికేషన్ల వల్ల నోటిఫికేషన్లలో ఉన్న లొసుగుల వల్ల చాలా విచిత్రంగా పరిస్థితులు జరుగుతున్నాయి. నేను అందుకే కొత్త పంచాయితీ రాజ్ చట్టం అనే మాటనే మాట్లాడుతున్నాను. ప్రభుత్వమే పూర్తి అధికారం పెట్టుకొని ఎప్పుడైతే ప్రభుత్వం దీన్ని నోటిఫై చేయాలనీ ఫీల్ అవుతుందో చేయవచ్చని మాట ఉంటే ప్రాబ్లమ్ ఉండదు. యాక్ట్‌లో అలా లేదు. దానికి Cumbersome procedure పెట్టారు. సిద్ధిపేటలో కొన్ని సంస్కరణలు ఏవో చేయాలని అక్కడున్న మంత్రిగారు దానికి సంబంధించి ఆరు నెలలు పర్యూ చేస్తే తప్ప రెండు గ్రామాలను మున్సిపాలిటీలో కలుపలేకపోయారు.

2.10 మ. ఈ దుస్థితి ఉండకూడదు. ఈ అనాగరిక, అరాచక, ఇష్టం వచ్చినట్లు ఏదిపడితే అది చేసే వ్యవస్థను తప్పించాలి. నూతన పంచాయతిరాజ్, నూతన మున్సిపల్ చట్టాలను మనం ఈ సభలో తీసుకొద్దాము. అందరూ థ్రెడ్‌బేర్ డిస్కషన్ చేసి, దానికి చక్కటి రూపకల్పన చేసి, ఆ చట్టాల పరిధిలోనే కొత్త యుఎల్‌బీఎస్, మున్సిపాలిటీస్, కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసుకుందాము. We are liberal రిస్ట్రిక్ట్ చెయ్యాలి, అది చెయ్యాలి అని మేము అనడం లేదు. రఫ్ ప్రతిపాదనలను పంచాయతిరాజ్ సెక్రటరీ గారు శాసనసభ్యులందరికి రాశారు. 1300 వందల నుండి 1400 జనాభా ఉన్న గ్రామాలు, గ్రామ పంచాయతీలుగా తయారుకావాలి. మనం ఇప్పుడు 500 జనాభా అని పెట్టుకున్నాము. ఇంకా ప్రత్యేక పరిస్థితిలో, అంటే, వాగు అవతల ఉన్నా, కొండ మధ్యలో ఉన్నా, ఇతర భౌగోళిక పరిస్థితులున్నా, ఇంకొక రవ్వ జనాభా తగ్గినా, వాటిని కూడా కన్సిడర్ చేద్దామని అనుకుంటున్నాము. గిరిజన ప్రాంతాలను కూడా కన్సిడర్ చేద్దామనుకుంటున్నాము. మనం కొత్త చట్టం తెచ్చిన తరువాత మీ సూచనలను పరిగణనలోకి తీసుకొని, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు ఏర్పాటు చేస్తాము తప్ప Haphazard గా చెయ్యము. కొత్త చట్టం డ్రాఫ్ట్ రూపుదిద్దుకుంటోంది. కొంతమంది అధికారులను సౌత్‌ఆఫ్రికాలో, ఒకటి రెండు దేశాలలో లోకల్‌బాడీస్ ఏ విధంగా ఉన్నాయో, వెళ్లి చూసిరమ్మని చెప్పాము. అందులో ఇద్దరు ఎన్‌జీఓలు కూడా ఉన్నారు. వాళ్లు చూసి వచ్చిన తరవాత చేద్దాము. సెషన్‌కి సంబంధించి సైనడై అయినా, ప్రోరోగ్ చెయ్యవద్దని అనుకున్నాము. వివిధ విషయాలపై చర్చ చేద్దామని అనుకున్నాము. ఈ సెషన్‌లోనే Before closure of this Session we will enact the Panchayathi Raj Act, LBs (Local Bodies) Act, Municipalities Act and other issues డిస్కస్ చేద్దామనుకున్నాము. ఆ ప్రకారం చేస్తాము. గ్రామ పంచాయితీల విషయంలో ఇప్పటికే పంచాయత్‌రాజ్ సెక్రటరీ గారు గౌరవ శాసనసభ్యులకి లెటర్స్ రాశారు. దయచేసి, మళ్లీ ఒకసారి గౌరవ శాసనసభ్యులకి మళ్లీ ఒకసారి అపీల్ చేస్తున్నాను. అందరూ కూడా తమ తమ నియోజకవర్గాలలో చేయదగిన గ్రామ పంచాయితీలేవో, చేయదగిన గిరిజన ప్రాంతాలేవో తమరు ఐడెంటిఫై చేసి పంపించండి. వాటిని పరిశీలిద్దాము. ఏదైనా అవసరం ఉంటే, సభ్యులని పిలిచి ప్రత్యక్షంగా పంచాయిత్‌రాజ్ మినిస్టర్ గారు మాట్లాడతారు, పంచాయిత్‌రాజ్ సెక్రటరీ గారు మాట్లాడతారు, సంబంధిత జిల్లా మంత్రులు కూడా మాట్లాడతారు. అందరి కన్సెన్స్‌తో కొత్త పంచాయతీలు, కొత్తలోకల్ బాడీస్‌లు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి:- జిల్లాపరిషత్‌లు, ఉత్సవ విగ్రహాలని నేను ఇంకో దృక్పథంలో అన్నాను. ఒక జిల్లాపరిషత్ ఛైర్మన్, నాలుగు జిల్లాలలో కలెక్టర్స్‌తో మీటింగ్ పెట్టాలన్నప్పుడు కొంతఅవుతుందని అంటున్నారు. వారేమో (ముఖ్యమంత్రి గారు) బీజేపి సభ్యులన్నారని అన్నారు. నేను వేరే కోణంలో అన్నాను. నలుగురు జిల్లా కలెక్టర్లు ఒక జిల్లా పరిషత్ ఛైర్మన్ క్రింద పనిచేయాలంటే ఇబ్బంది అవుతుందని అన్నాను. పంచాయత్‌రాజ్ వ్యవస్థకు, MNREGA నిధులు, 14th Finance Commission నిధులు, తప్ప మనం ఏమి ఇచ్చాము. మూడున్నర సంవత్సరాలలో ఎంత ఇచ్చామో తెలుసుకుంటే వాస్తవం అర్థం అవుతుంది. మనది కూడా కొంత పొరపాటు ఉంది. కేంద్రప్రభుత్వం కూడా కొంత పొరపాటు ఉంది. మన ప్రభుత్వం కూడా గ్రామపంచాయతీలకు పంచాయతీ వ్యవస్థలకు నిధులు కేటాయించాలని మనవిచేస్తున్నాను. వర్క్ టు ఆర్డర్ పేరుతో ఉద్యోగస్తులకు సంబంధించిన ట్రాన్స్‌ఫర్స్ గురించి ప్రభుత్వం ఏదైనా ఆలోచిస్తుందా? జనరల్ ట్రాన్స్‌ఫర్స్ విషయంలో, కొత్తజిల్లాల పరిధిలో ఏమైనా ప్లాన్ చేస్తున్నారా అని ముఖ్యమంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, వారే చెప్పారు. కేంద్రానిది కొంత తప్పు ఉందని చెప్పి వారే అంగీకరించారు, సంతోషం. మా తప్పు లేదండి. మేము తప్పు చెయ్యలేదు, చెయ్యము కూడా, చేయవలసిన అవసరం లేదు. ఇంతకు ముందే నేను చెప్పాను. చట్టాలలో ఉన్న లొసుగులు ఆధారంగా కోర్టులు జోక్యం చేసుకుంటున్నాయి. మన వాళ్లే కోర్టులకు వెళ్తున్నారు. జిల్లా పరిషత్ ఎన్నికలలో ఒకసారి గెలిస్తే, ఆ టర్మ్ కంప్లీట్ అయ్యే దాకా మనం ఎవరినీ

డిస్టబ్ చెయ్యలేము. అప్పుడు చర్చ జరిగింది. గెలిచిన వాళ్ల టర్మ్ సంగతి ఏమిటి అని కోర్టు స్టే ఇస్తుంది. కాబట్టి ప్రస్తుతానికి పది జిల్లా పరిషత్‌లు కొనసాగుతున్నాయి. రేపు తెలంగాణలో బ్రహ్మాండంగా, హైదరాబాద్ మినహాయిస్తే, 30 జిల్లా పరిషత్‌లు కొలువుతీరుతాయి. దాంట్లో ఎటువంటి అనుమానం లేదు. ఇంత గందరగోళం అప్పటికి ఉండదు. ఓన్లీ పంచాయత్‌రాజ్ ఎలక్షన్ జరిగితే ఆటోమెటిక్‌గా 30 జిల్లా పరిషత్‌లు వస్తాయి కాబట్టి, బ్రహ్మాండంగా ఉంటుంది. మీరు చెప్పిన సూచన మంచిది. తప్పకుండా రాష్ట్రప్రభుత్వం కూడా పంచాయితీరాజ్ వ్యవస్థకు నిధులివ్వాలి, ఇవ్వవలసిన ధర్మం ఉంది. వంద శాతం కొత్త పంచాయత్‌రాజ్ చట్టంలోనే మనం పొందుపరుస్తాము. ఇప్పుడు వేసిన కమిటీ అన్ని పరిశీలిస్తోంది. కేరళలో మిగతా రాష్ట్రాల్లో ఏ విధంగా ఉంది, ఎక్కడ బాగా జరుగుతుందో చూస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో ఉన్నటువంటి అధికారాలను వాళ్లకు బదలాయించాల్సిన అవసరం ఉంది. అధికారులందామా, విధులు అందామా, వాటికి ఏదో పేరు పెట్టి చేసే అవసరం ఉంది. ఆ విషయమై కూడా సక్రమంగా ఎగ్జామిన్ చేస్తున్నారు. ఇప్పుడున్న దాని గురించి మనం ఏమి చెయ్యలేము. వాళ్ల టర్మ్ ఉంది. అది కంప్లీట్ అవ్వాలి. కొత్త పంచాయతీరాజ్, కొత్త మున్సిపాలిటీల చట్టాల రూపకల్పనకు సంబంధించి నేను గౌరవ సభ్యులను మరీ మరీ ప్రాధేయపడుతున్నాను. దయచేసి, మీ అనుభవాలను, మీ కార్యాలయాలలో ఉన్న లిటరేచర్స్ వంటివాటిపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఉత్తమమైన సలహాలివ్వండి. అందరం కలసి రూపకల్పన చేద్దాము. సభలో అరపూట కాకపోతే, రెండు పూటలు చర్చ చేద్దాము లేదంటే రెండు రోజులు చర్చ చేద్దాము. ఒకటి మాత్రం ఫ్యాక్ట్ అధ్యక్షా. ప్రధానమంత్రి గారికే నీతిఆయోగ్ మీటింగ్‌లో నేను స్పష్టంగా చెప్పడం జరిగింది. కుండ బద్దలుకొట్టినట్టు చెప్పాను. నన్ను, పి.ఎమ్. గారు, మిగిలిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా అప్రిషియేట్ చేశారు. కొంతమంది మొహమాటపడతారు కాని నేను పడలేదు. ప్రధానమంత్రి, ఇక్కడ అనేక రాష్ట్రాల ముఖ్య మంత్రులున్నారు, మొత్తం కలసి నలభై లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌ను అంటే, అన్ని రాష్ట్రాలు, కేంద్రం కలిపి 38 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ మనం ప్రవేశపెట్టి, ఖర్చుపెడుతున్నాము. ఎప్పటివరకైతే స్థానికసంస్థలు అక్కడికక్కడ పనిచేయవో, అప్పుడుఈ దేశం వికాశం చెందదు. రాష్ట్రాలు వికాశం చెందవు, ప్రధానమంత్రిగా మీరు చేయగలిగింది శూన్యం, మేము చేయగలిగింది కూడా శూన్యం అని చెప్పాను. హైదరాబాద్ నుండి ఒక ముఖ్యమంత్రి ఏమి చెయ్యలేడు అధ్యక్షా. We have to make the system to work, ఆ సిస్టమ్ పనిచేస్తే ఎక్కడికక్కడ ప్రగతి వస్తుంది. We have to make the system to work అన్నప్పుడు వాళ్లకు అధికారం ఇవ్వాలి. కొంత డ్యూటి ఇవ్వాలి, కొంత డబ్బు ఇవ్వాలి, కొత ప్రేరణ ఇవ్వాలి. అందుకోసం మన రాష్ట్రంలో ప్రస్తుతం తేదలచుకున్న పంచాయత్‌రాజ్, మున్సిపల్ చట్టాల ద్వారా అద్భుతంగా వాళ్లకు అవకాశాలు, విధులు, అధికారాలు, వాళ్ల పరిధుల్లో నిర్ణయిస్తూ తయారు చేద్దాము. We are with open mind. టైం ఉంది కాబట్టి గడువులోపల ఎన్నికలు నిర్వహించడానికి మేము కట్టుబడి ఉన్నాము. కాబట్టి ఉత్తమమైన సలహాలివ్వండి. Government is ready to take your suggestions.

MR. SPEAKER:- The Short Discussion is over. Announcement.

ప్రకటన – 1

జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు సమాధానాలు సభలో ఉంచడం గురించి

Re-placing Answers to the Questions on the Table of the House and Statistics.

I am to announce to the House that as per the proviso to Rule 41 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly answers to 48 Starred Questions and 10 Unstarred Questions which were not included in the lists till 17.11.2017 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House. **

ప్రకటన –2

నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు నిబంధన 74,344 క్రింద నోటీసులు స్వీకరించబడి జవాబులు రాని వాటి గురించి

I am also to announce to the House that in respect of the Starred, Un-starred, Short Notice Questions, matters under Rules 74 and 344 which were admitted and communicated to the Departments for which answers have not been received the Ministers concerned are directed to furnish replies directly to the Members concerned.

** Printed as Vol. No.VII, Book No.4-A

ఎనిమిదవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

STATISTICS

1.	No. of days for which the Assembly Sat	: 16 Days
2.	No. of Hours for which the Assembly worked	: Hrs. 69. 25 Mts.
3.	No. of Starred Questions answered orally	: 100
4.	No. of Answers to Un-starred Questions included in the Lists and circulated to the Members (Printed Lists)	: 40
5.	No. of supplementaries answered	: 250
6.	No. of answers to starred Questions placed on the Table of the House of 17.11.2017	: 48
7.	No. of answers to Un-Starred Questions placed on the Table of the House of 17.11.2017	: 10
8.	No. of Speeches made by the Members	: 103
9.	No. of Statements made by the Chief Minister/Ministers	: 03
10.	No. of Short Discussions Discussed	: 10
11.	No. of Bills Introduced	: 11
12.	No. of Bills Passed	: 11
13.	No. of Committee reports presented	: 01

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 17.11.2017

1.	Telangana Rashtra Samithi	: 82
2.	Indian National Congress	: 19
3.	All India Majlist Ittehad-Ul-Muslimeen	: 07
4.	Bharatiya Janata Party	: 05
5.	Telugu Desam Party	: 03
6.	Communist Party of India	: 01
7.	Communist Party of India (Marxists)	: 01
8.	Independents	: 01
9.	Nominated	: 01
	TOTAL	**120**

MR. SPEAKER:- Now, with the consent of the House the House is adjourned *sine die.*

(The House then adjourned *sine die* at 2.20 PM)

* * *

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”